Vol. VII
No. 3

30th July, 1959
(Thursday)

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers.

★

CONTENTS

	PAGES
Calling attention to matters of urgent Public importance	
Re Distress among Tobacco Growers.	146—151
Adjournment Motion Re	
Lathi Charge on Hyderabad Municipal Drainage Workers (not admitted)	151—157
Failure of the C B Mission authorities to pay arrears of salary to a Teacher (not admitted)	158—159
Papers laid on the Table of the House	
Andhra Pradesh (Abolition of Cash Grants) Rules 1959	
Amendment to Rule 33 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957	159—160
Motion on Address by the Governor	160—220

Note - * at the commencement of the speech denotes confirmation not received in time from the Member

PRINTED BY SHIVAJI PRESS, SECUNDERABAD,
FOR THE DIRECTOR, GOVT. PRINTING PRESS, HYDERABAD.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[PART II—Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Third day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 30th July, 1959.

The House met at Half Past Eight of the Clock.

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(See Part I.)

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

Re: Distress among Tobacco Growers.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి):-On a point of Order, Sir, ఇందాక విద్యాశాఖ మంత్రిగారు ప్రశ్నలకు సమాధానము చెప్పిన సందర్భములో ముఖ్యమంత్రిగారు జోక్యము కలుగచేసుకుని, శ్రీబసవ మానయ్యగారు officers వద్దకు వెళ్ళి represent చేసినప్పుడు వారు దానికి సంబంధించిన కాగితములు రాలేదని చెప్పారని, అన్నారు. అదేమి తప్పులేదు. అనేక సందర్భాలలో M. L. As ఆఫీసర్ల వద్దకు వెళ్ళి ఫలాన సందర్భమును గురించి కాగితములు వచ్చినవా లేదా అని అడిగితే, అవి వచ్చినది, రానిది, ఆ పని జరిగింది, జరగనిది జవాబు చెప్పవలసి యున్నది. ఆ విధముగ చేయడము తప్పుగా ఆరోపించి ముఖ్యమంత్రిలాంటివారు Open House లో అలివిమాలిన కోపముతో విద్యాశాఖ మంత్రిగారిని విచారించమని చెబుతానని అన్నారు. కాని అది ఒక నేరముగా ముఖ్యమంత్రిగారివంటివారు మాట్లాడడము అనేది గౌ॥ సభ్యులయొక్క హక్కులకు చాలా భంగము కలుగ

జేస్తున్నది. మేము M. L. A. లము, ప్రజాప్రతినిధులముగ ప్రజల కష్టనిష్ఠూరములను గురించి చెప్పటానికి ఇక్కడ వున్నాము. వారి విషయములలో ఆఫీసర్ల వద్దకువెళ్ళి represent చేయడము అవసరము. అది జరిగితే. ఆ ఆఫీసర్లు ఆ విషయమునకు సంబంధించిన కాగితముల విషయమై చెప్పవలసిన సంగతులు చెప్పటానికి వీలుకాని పరిస్థితులు ఏర్పడుతున్నవి. కనుక ముఖ్యమంత్రిగారు ఆ విధముగ చెప్పినది ఆర్డరులో లేదు. సభ్యుల హక్కులకు భంగము కలిగిస్తూ ముఖ్యమంత్రిలాంటివారు threatening attitude తో ఈ House లో మాట్లాడడము అనేది పార్లమెంటరీ సాంప్రదాయమునకు విరుద్ధముగ ఉన్నది. కనుక దీనిని మీ దృష్టికి తెస్తున్నాము. ఈ విషయములో రూలింగు ఇవ్వాలని మిమ్ములను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇందులో point of order ఏమీ లేదు అక్కర లేదు కూడా. గౌ. సభ్యులు ఆఫీసర్ల ఎదుటకుపోయి కనుక్కుంటూ ఉంటారని అన్నారు. ఆఫీసర్లు ప్రత్యేకంగా వారితోనే చెబుతున్నారని అన్నారు. ఏది అయినప్పటికినీ, సభ్యులు చెప్పింది కొంతవరకు ఆలోచించి సదుపాయము చేయమని చెబుతున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి) : అధ్యక్షా ! అదికాదండి విషయము. ఈ విషయములో ఆ అధికారి తనకున్న అధికారమును బట్టి ఆయనే చేసి ఉండవలసినది. ఆ అధికారికి ఆ కాగితము రాలేదని చెప్పారని Education Minister గారు చెబుతున్నారు. ఆ అధికారి తనకు ఉన్న అధికారములోనిది కూడ చేయలేదు అని అన్నారు. చేయకుండా ఉంటే, అలాంటి ఆఫీసర్లను దండించకపోతే, ఇక ఎందుకు ఈ ప్రభుత్వము? ఇప్పుడు మెంబర్లు చెబుతున్నారని కాదు తన అధికారములోనిది అయినా చేయకపోతే ఎట్లా? గౌ. సభ్యులు ఇచ్చిన information మీదనైనా ప్రభుత్వం enquiry చేయవద్దా? ఆ ఉద్యోగస్తుడు ఇన్ని వందల రూపాయలలోపల ఇవ్వటానికి అధికారము ఉన్నది మంత్రిగారుకూడ ఆయన ఇవ్వటానికి అధికారము ఉన్నదని చెబుతున్నారు. అదికూడ చేయలేదంటే ఇక ఆ విషయమును గురించి మేము enquiry అయినా చేయవద్దా?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అధ్యక్షా, On a point of order Sir, ప్రశ్నలకు సమాధానములు మంత్రులు ఇచ్చేటప్పుడు ఒక చిక్కు కనబడుతున్నది. ఏదైనా ప్రశ్నలకు మంత్రులు సమాధానములు చెబుతారనుకోండి వారు చెప్పింది సభ్యులకు అర్థము కాకనో, లేకపోతే, అదిగాక ఇంకా ఎక్కువగ information ఇవ్వమని కోరడమో జరుగుతూ ఉంటుంది. అలాంటి further information మంత్రుల ద్వారా వస్తేనే అది authoritative అని అనుకుంటాము. మీరు చెప్పడము అంటే, చెప్పవచ్చు. మీకు right ఉన్నది. మీరు explain

చేసి చెప్పవచ్చు. కాని ఆ సమాధానం మంత్రిగారి వద్దనుంచే రావాలని వస్తే అది authoritative గా ఉంటుందన్న అభిప్రాయముతో మేము అడుగుతాము. అందువల్ల అలాంటివి ఏవైనా ఉన్నప్పుడు వారిచేతనే చెప్పించడము మంచిదని మీ దృష్టికి తెస్తున్నాము. అంతేకాని ఇందులో వేరే ఉద్దేశ్యము ఏమీ లేదు. మీరు ఇచ్చే సమాధానమే వారు చెప్పవచ్చు. You can advise the Cabinet, you can advise the Members, and everybody. కాబట్టి ఆ ఇచ్చే సమాధానాలనే మంత్రులచేత చెప్పించమని అంటున్నాను—

మిస్టర్ స్పీకర్ : అదే చేస్తున్నాను మీరు ప్రశ్నలు వేసేటప్పుడు అడిగినదే మరల అడగడము సంభవిస్తూంటే, ఇక దానిమీద discussion cut short చేయటానికి చెబుతూ ఉంటాను. I have to cut short the discussion by saying that such question has already been answered in this way and that way, అటువంటి విషయాలలో తప్ప, తక్కిన విషయాలలో, నేను interfere కావడము లేదు. ఏదేదో మరల మరల అడుగుతూ, repeat చేస్తూపోతే అది ఒక lecture క్రిందకు వస్తున్నది. అలాంటివి జరిగినప్పుడు నేను cut short చేయటానికి interfere అవుతున్నాను. కాని అడిగిన వాటికి మంత్రులే సమాధానాలు చెప్పాలి. నేను ఏమి సమాధానము చెప్పగలను? అసలు నాకు ఆ సంగతులు ఏమీ తెలియవు కూడా.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) : అధ్యక్షా, ఇందులోని Point of Order ఏమిటో తెలియలేదు. అధ్యక్షులవారైన మీరు తప్పుచేశారనా, సభ్యులు చెప్పింది?

మిస్టర్ స్పీకర్ : వెంకటేశ్వర్లుగారు ఆ మాట అనలేదు. అననప్పుడు చిక్కు ఏమీ లేదు. He is too good. He will not say so. (శ్రీ) రామస్వామి రెడ్డి గారు Rule 74 క్రింద ఒక motion ఇచ్చారు. అది ఏమిటంటే:—

"Under rule 74 of the Assembly Rules, I may be permitted to call the attention of the Hon. Minister for Agriculture to serious distress prevailing among the Tobacco Growers in Guntur District on account of the huge accumulation of country tobacco, and to request the Minister to make a statement about the steps taken by the Government to find a market for the accumulated tobacco and thereby afford relief to the large number of tobacco growers."

శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెదకూరపాడు) : అధ్యక్షా, ఈనాడు గుంటూరు జిల్లాలో పుగాకువంట ప్రధానమైన వాణిజ్యవంట. ప్రతి సంవత్సరము 65 మిలియను పౌనుల పుగాకు ఆ జిల్లాలో ఉత్పత్తి అగుచున్నది ఈ సంవత్సరము I. L. T D., కంపెనీవారు ఇరవై మిలియను పౌనుల పుగాకు మాత్రమే కొన గలిగి యున్నారు. మిగిలిన 45 మిలియను పౌనుల పుగాకు రైతులవద్ద అమ్మకము లేకుండ నిలబడిపోయినది రైతు వ్యవస్థలో గుంటూరు జిల్లా ఈ కారణము చేత ఆర్థికస్థంభన ఏర్పడింది. రైతులవద్ద డబ్బు లేక గిజగిజలాడుతున్నారు. పుగాకు చూద్దామా ఇళ్ళలోను, గోడౌన్సులోను, ఎక్కడ పడితే అక్కడ నింపి అమ్మకమునకు ఎదురుచూస్తున్నారు. కాని అమ్మకములేక నిలిచిపోయినది. ఆర్థిక హీనతవల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయతరుణము వచ్చింది విత్తనముల కొరకుగాని, కలుపు, ఎరువులు, వగైరాలకుగాని డబ్బులేకుండా రైతులు చాలా హీనస్థితిలో ఉన్నారు. దీనివల్ల వ్యవసాయ కార్యకలాపాలు ఆగిపోయే పరిస్థితి ఏర్పడినది. ఇలాంటి పరిస్థితులున్నప్పుడు రైతులు ఎంత యిబ్బంది పడు తున్నారో ప్రభుత్వం గుర్తించాలి. రైతులను ఈ దుస్థితినుంచి తొలగించటానికి కేంద్రప్రభుత్వముతో సంప్రదించి నిలబడిపోయిన పుగాకుకు మార్కెటు సౌకర్యాలు కలుగజేస్తారని ఆశిస్తున్నాను. ఇలాంటి పరిస్థితులు దేశములో ఉన్నప్పుడు ప్రభుత్వము ఏమిచర్య తీసుకున్నదో మంత్రిగారు చెబుతారని ఆశిస్తున్నాను.

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ పి తిమ్మారెడ్డి) : అధ్యక్షా, గౌ॥ సభ్యులు తెలియ జేసిన విషయములన్నీ కూడ వాస్తవమే. గుంటూరుజిల్లాలో ఈ సంవత్సరము 45 మిలియను పౌనుల పుగాకు అమ్మకము కాకుండా నిలబడిఉన్నమాట నిజమే. సభ్యుడు మనవి చేసినట్లుగా పుగాకును ఇళ్ళల్లో stock చేయడం వల్ల మనుష్యులు తిరగడానికి కూడ వీలుండదు. పైగా వర్షాకాలము వచ్చింది ఈ సమయములో పుగాకు తడవడము, దానివల్ల వచ్చే దుర్గంధపువాసన ఇంత అంత అని చెప్పటానికి వీలులేదు. పైగా ప్రజల ఆరోగ్యమునకు భంగకరముగా ఉంటుంది. ఆరోగ్యము చెడుతుందేమో నన్నభయముగా ఉన్నది పండించి తయారుచేసిన పుగాకు అమ్మ కము కానందువల్ల రైతులకు దినఖర్చులు కూడ జరగడము కష్టముగనున్నది. అప్పులవాళ్ళు ఒక వైపున పీడిస్తున్నారు. ఇంకను రెండు మూడు మాసములలో పన్నులు కట్టవలసిన తరుణము వస్తున్నది. రైతులు నిజముగ పన్నులకుగాని, మరి దేనికైనా గూడ డబ్బులేక యిబ్బందులు పడుతున్నారన్న విషయము వాస్తవమే. ఒప్పుకుంటాను— ఫైనాన్సు మినిస్టరుగారు గుంటూరుజిల్లాకు వెళ్ళినపుడు, తరువాత నేను ఆ ప్రాంతములకు వెళ్ళినపుడు రైతులు చాలామంది వారి కష్టముల గురించి చెప్పుకొన్నారు. పొగాకు పండించే రైతుల యిబ్బందులగురించి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వముతో సంప్రదించినది. కేంద్ర రెవెన్యూ మంత్రి హైదరాబాదులో

మే నెల 8వ తేదీనాడు యిందుగురించి ఒక సమావేశము యేర్పాటుచేసినారు. రాష్ట్రమంత్రులు, రాష్ట్రఉద్యోగస్తులు, కేంద్రఉద్యోగస్తులు, వ్యాపారస్తులు యీ సమావేశములో అన్ని విషయములు చర్చించినారు శ్రీముఖ్యమంత్రిగారు, శ్రీబ్రహ్మానంద రెడ్డిగారు, నేను,అందరముకూడా ఆ సమావేశములో పాల్గొన్నాము పొగాకు పైరుచేసే రైతులయిబ్బందులను నివారించుటకు తగినశ్రద్ధ తీసుకొనవలెనని చెప్పడం జరిగింది. ఈ సమావేశ చర్చల ఫలితంగా పొగాకు కొనుటకు వ్యాపారస్తులు సిద్ధముగాలేరని తేలినది. పొగాకును జపాన్ మొదలైన ఇతర దేశములకు ఎగుమతి చేయటానికి వీలుంటుందేమో పరిశీలించవలెనని కొందరు వ్యాపారస్తులు చెప్పడం జరిగింది స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు, కేంద్రప్రభుత్వ ఉద్యోగస్తులు ఇందుకు ప్రయత్నంచేస్తున్నారు శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు, నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు దీనిని గురించి కేంద్రప్రభుత్వం వారితో చర్చించడంజరిగింది. ఏమైనప్పటికీ ముందుకు పోలేకపోయినామని చెప్పడానికి చింతిస్తున్నాను. శ్రీ గోపాలరెడ్డిగారు, శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు కొంతమంది ఉద్యోగులు కలుసుకొని దీనిని గురించి శాశ్వతమైన యేర్పాట్లు చేయవలెనని వారు భావించారు రాబోయే కాలములో కూడా యిలాంటి కష్టాలు రాకుండుటకుగాను సిగరెట్ ఫ్యాక్టరీలు మనమే యేర్పాటు చేయడమా లేక యిప్పుడున్న సిగరెట్టు ఫ్యాక్టరీలను మనము తీసుకొని నడపడమా అను విషయములను గురించి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం యోచన చేస్తున్నాయి. దీనిని గురించి నేను శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ఢిల్లీకిపోయి కేంద్రప్రభుత్వం వారితో చర్చించి ఎడ్జెస్ట్ చేయడానికి వీలుంటుందేమో ఆలోచిస్తాము. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు యిటీవలనే శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రిగారికి వ్రాసినారు ఢిల్లీనుండి శ్రీ కిర్మానీ అనే ఒక జాయింటు శక్రిటరీవస్తే వారితో కూడా చెప్పడంజరిగింది. ఇపుడు రైతులవద్ద నిలువఉన్న పొగాకును కేంద్రప్రభుత్వమే కొని తరువాత దానిని యెక్కడైనా అమ్ముకొనే అవకాశం ఉంటే చూడమని కూడా కేంద్ర ప్రభుత్వం వారితో చెప్పడం జరిగింది. పొగాకును వేర్ హవుసింగ్ కార్పొరేషన్ వారు నిలువచేసే, సరుకుల జాబితాలో చేర్చుటకు వచ్చే సమావేశంలోనే పార్లమెంటులో కూడ బిల్లు రావచ్చు. తక్కిన కమోడిటీస్‌తోబాటు పొగాకును కూడా వారి జాబితాలో చేర్చి రైతులకు అడ్వాన్సు యివ్వడానికి యేర్పాట్లు ఉంటే చూడమని అన్నాము. దీనిని గురించి ఢిల్లీ ప్రభుత్వం ఎస్యూరెన్సు యిచ్చినది. ఒంగోలులో రైతులు శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారిని కలుసుకొనినపుడు రాష్ట్ర ప్రభుత్వం పొగాకుకు సంబంధించి ఏప చర్యలు తీసుకొన్నదో చెప్పి వచ్చారు. పొగాకు వ్యాపారానికి సంబంధించి తీవ్రమైన, ముఖ్యమైన, బాధాకరమైన సమస్యగా ఎంచుకొని ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నదని నేను మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీఎల్లమందారెడ్డిగారు, శ్రీపిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లుగారు,

శ్రీ కె. ఎల్. నరసింహారావుగారు యిచ్చిన యడ్జర్నమెంటు మోషన్‌లో యిలా యున్నది.

ADJOURNMENT MOTIONS

Lathi Charge on Hyderabad Municipal Drainage Workers.

"I hereby give notice to move motion to adjourn the House to discuss a matter of urgent public importance, viz.,

'The serious situation created by the high-handed action of the Police, who indulged in severe lathi charge upon Hyderabad Municipal drainage workers on 24th July, 1959, who were invited by the Municipal Commissioner to meet him to discuss their problem."

Are the Government ready for reply?

Sri N. Sanjeeva Reddy: I am ready, Sir. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు దీనిని గురించి క్లుప్తముగా చెప్పవచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మెరిట్స్ ఆఫ్ ది కేస్ లోనికి పోకుండా జరిగిన సంఘటనలు సభవారి దృష్టికి తేదలచుకున్నాను. ఈ నగరములో ఉండే డ్రయినేజ్ వర్కర్స్ మునిసిపల్ కమీషనరుగారి దగ్గరకు తమ కష్టాలు చెప్పు కోవడానికిపోతే, పోలీసులను పిలిపించి లాఠీ చార్జి చేయించడం జరిగింది. ఒక అడ్జర్న మెంటు మోషన్‌ను ఎడ్మిట్ చేయవలెనంటే మనకు కొన్ని నిబంధనలున్నాయి. వాటి దృష్ట్యా చేసే యీ విరామ తీర్మానమును ఎడ్మిట్ చేయవలసిన అవసరం వున్నది. This is an urgent matter of public importance. దాదాపు మూడు నాలుగు వందల మంది డ్రయినేజ్ వర్కర్స్ యీ పట్టణములో ఉండి మన నందరి ఆరోగ్యాన్ని కాపాడడానికి పనిచేస్తున్నారని అందరకూ తెలుసు. వారిపై అకారణముగా లాఠీ చార్జి చేయడం జరిగింది. పరిపాలనను స్థంభింప చేయ డానికి కేరళ రాష్ట్రంలో వలె ఆఫీసులముందు పికెటింగ్ చేయడము, బస్సులను తగులబెట్టడమూ, పోస్టాఫీస్‌ను తగులబెట్టడమూ, వంటి నీచమైన పనులు నిస్స చేస్తే లాఠీ చార్జీ చేయవచ్చు. కాని ఏదీ లేకుండా పోయినప్పుడు, అమాయకులయిన కార్మికుల మీద లాఠీ చార్జి జరపడం శ్లాఘ్యమైన పనికాదు.

శ్రీ ఎన్. పి. చంగల్రాయనాయుడు (వేపంజరి) : మన రాష్ట్రానికి సంబంధించిన విషయాలను గురించి నీచంగా మాట్లాడవచ్చునా?

Sri Pillalamarri Venkateswarlu: He must withdraw it. It is nonsense.

Mr. Speaker : Don't refer to Kerala.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : No, Sir, I can refer to it. అసహ్యంగా మాట్లాడుతుంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ : నీచంగా అని తమరు అంటే వారుకూడా నీచంగా అని వాడేరు. కాజువల్ గా మాట్లాడే యీ మాటలకు పెద్ద అభ్యంతరం పెట్టవలసిన అక్కర లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : లేబర్ ఆఫీసర్ గారు చెబితేనే అప్పాయింటుమెంటు ఫిక్స్ చేసుకొని కమీషనర్ దగ్గరకు పోతే పోలీసులను పిలిపించి, లాఠీచార్జి చేయించడం. జరిగింది అత్యావసర పరిస్థితులలో స్కూల్స్ తగలపెట్టడం, బస్సులను తగులపెట్టడం, మంత్రులను పోనీయకుండా కార్లమీద పెట్రోలుపోసి తగులపెట్టడం, ఇటువంటి నీచమైన, అర్థంలేని కార్యక్రమాలు చేస్తున్నపుడు లాఠీచార్జిలు చేస్తే జస్టిఫికేషన్ వుంటే వుండవచ్చు కాని అటువంటిదేదీలేకుండా శాంతియుతంగా వెళ్ళి తమ యిబ్బందులు తీర్చమని కోరిన కార్మికులపై లాఠీచార్జి చేయించడం సబబా? ప్రతిది శ్రీ సంజీవరెడ్డిగారు చేయించారని మేము అనము. కాని, యిటువంటి వాటికి బాధ్యత శ్రీ సంజీవరెడ్డిగారి ప్రభుత్వానిదే. అందువల్ల ప్రభుత్వంవారి దృష్టికి యీ సంఘటనను తీసుకొని వస్తున్నాము. విరామ తీర్మానము ద్వారా కాకుండా మరొక విధముగానైనా దీనిని చర్చకు తీసుకొనివచ్చే అవకాశంలేదు. ఆ కార్మికులు కోర్టులకు పోయే అవకాశం కూడా లేదు. పేద ప్రజలకు కార్మికులకు సహాకారము చేయుట తమ కర్తవ్యముగా కమ్యూనిష్టు పార్టీ భావించుచున్నది. అందుచేతనే మేము యీతీర్మానము సభ యెదుటకు తీసుకొనివచ్చాము. శాంతిభద్రతల పేరుతో పేద ప్రజానీకాన్ని అణచివేయడమే కర్తవ్యముగా పెట్టుకొన్న యీప్రభుత్వాన్ని విమర్శించుటకే యీ సభవారి దృష్టికి యీ తీర్మానమును తెచ్చినాము. ముఖ్య పట్టణములోనే యీ విధంగా జరుగుతూవుంటే యితర ప్రాంతములలోని పేద ప్రజలకు రక్షణ వున్నదా అన్న విషయము మనము చర్చించాలి. ఈవిరామ తీర్మానమునకు ప్రభుత్వమువారు అంగీకరించి, వారి వ్యూపాయింటు కూడా చెప్పడం న్యాయము. దీనిని గురించి చర్చ చేయమని మేము సవాలు చేస్తున్నాము. రెండు

గంటలో, మూడు గంటలో దీనిని చర్చిద్దాము. అంతమాత్రంచేత యీప్రభుత్వాన్ని కూలదోయగలమని మేము భావించుటలేదు శాంతి భద్రతల పేరిట కార్మికులను అణచివేయుటకు ఏ విధంగా ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదో యావత్తు ప్రజానీకానికి తెలుపవలసియున్నది. తమ యిబ్బందులను విన్నవించుకొనుటకు వెళ్ళిన కార్మికులను గొడ్లను కొట్టినట్టుగా బాదడం యీ ప్రభుత్వ విధానమయినట్లున్నది. కాబట్టి యీ విరామ తీర్మానమును ఎడ్మిట్ చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి : అధ్యక్షా, లేబరు ఆఫీసరుగారి ఆమోదంతో కమీషనర్ గారిని కలుసుకొనుటకు వెళ్లడం జరిగింది. అంతకుముందు స్ట్రైక్ జరుగుతున్నది. దానిని గురించి రిప్రజంటేషన్ సమర్పించుటకు కార్మికులు కమీషనర్ గారిని కలుసుకో దలిచారు. ఇటువంటి సందర్భంలో పోలీసులు లాటీచార్జి చేశారు. కాబట్టి యీ విరామ తీర్మానమును ఎడ్మిట్ చేయగోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : కార్మికులు తమ యిబ్బందులను కమీషనరుగారికి తెలుపుకొనుటకు వెళ్ళినారని అంటున్నారు. తరువాత లాటీచార్జి జరిగినదన్నారు. అయితే దీనిలోని సత్యమేమో తెలుసుకోవలసియున్నది. ముఖ్యమంత్రిగారు అన్ని విషయముల గురించి చెబుతారు.

శ్రీ కె. లక్ష్మన్ బాపూజీ (చినకొండూర్) : ఇపుడు కొన్ని అన్ పార్లమెంటరీ వర్డ్సు ఉపయోగింప బడ్డాయి. వాటిని ప్రొసీడింగ్సులో నుంచి ఎక్స్పంజి చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : అంత అవసరం లేదనుకుంటాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్ష మహాశయా, సత్యాగ్రహాములు జరుపుటను గురించి మాట్లాడుతూ ఆ మాటలు అన్నారు. అవి రికార్డ్సులో ఉండడమే మంచిదేమో. ముందుకు ఎప్పటికైనా ఉపయోగపడవచ్చు. ఈచర్చవల్ల రెండు మూడు పాయింట్స్ మనకు గయిడెన్సుగా వుండడానికి పనికి వస్తాయి. బస్సులు కాల్చడం, పికెటింగ్ చేయడం అనేవి నీచమని వారన్నారు. ఇది ఒక మంచి పాయింట్. పోలీసులు లాఠీచార్జి చేయవచ్చు, కాల్చవచ్చు అన్నారు. ఏ పరిస్థితులలో ఆ విధముగా చేయవచ్చో తరువాత చూచుకొందాము. మనరాష్ట్రంలో అటువంటి సంఘటనలు అదృష్టవశాత్తు జరుగవని అనుకుందాము. దీని విషయంలో మాత్రం 21 తేది నుంచి వాళ్ళు **strike** ప్రారంభించారు. 200 మంది కానివ్వండి, 250 మంది కానివ్వండి, వాళ్లు ఎంతమందైతే నేమి, **strike** ప్రారంభించారు. **Processions** తో పోతున్నారు. ఏదేదో చేస్తున్నారు. వారి **demands** ఏవో

కావాలని చేసుకొంటున్నారు. I am not going to the merits వారు చెప్పినట్లుగా, నేను కూడా merits లోకి పోవడం లేదు. 21st, 22nd, 23rd, 24th strike చేసి procession తో పోయి, 25th న ఆ 250 మంది procession తో ఆ మునిసిపల్ కమీషనరు దగ్గరకు, వారిని ఆఫీసులో చూడడానికి పోయినారు. ఎక్కడైనా ఆ కమీషనరుతోగాని, ఆ Mayor తోగాని మాట్లాడాలని 250 మంది procession తో పోయి మాట్లాడతారా? ఎవరో ఒకరిద్దరు ఆయన ఆఫీసులోకి పోయి represent చేసుకోవడం న్యాయం గాని ఒకే సారి 250 మంది పోయి మాట్లాడడానికి వీలవుతుందా? The whole crowd wanted to force themselves into the Commissioner's room. అప్పుడు పోలీసులు కలుగజేసుకొని మీరు ఇంత మంది పోవడానికి వీలులేదు, పోకూడదని వారిని prevent చేశారు. ఆ విధంగా వారిని పోనివ్వకుండా block చేసినదానికి లాఠీచార్జి చేశారని, ఏదేదో అంటున్నారు. ఇంకా వారు కేరళ విషయం ఎత్తారు. కాని నేను అది ఎత్తదలచుకోలేదు ఇంకా అక్కడ వాళ్ల cartoons కూడా వేస్తూ ఉంటారు పత్రికలలో ఒకడు ఏదో కర్ర పట్టుకొని ఉన్నట్లు, వాడు నేను కొట్టలేదండీ, అదిగో క్రింద తగులుతున్నారు అని చెప్పినట్లుగా బొమ్మలు గీసి వేసుకొంటూ ఉంటారు. వాటితో మనకెందుకు బాధ, ఎవరు కర్రి పట్టుకొన్నారో, ఎవరు తగులుతున్నారో అవన్ని మనం ఆలోచించవలసిన అవసరంలేదు. అక్కడి విషయాలు శ్రీ వెంకటేశ్వర్లుగారు తెచ్చినాసరే, నేను తేదలచుకోలేదు. కేరళ level లో ఏమి జరుగుతున్నాయో, ఢిల్లీ లెవల్ లో ఏమి జరుగుతున్నాయో, ఏమైనా జరగనివ్వండి. అదంతా మనకెందుకు? ఇక్కడ మన రాష్ట్రంలో మన ప్రజలు గురించి బాధపడదాం. చేయగలిగింది చేస్తాము. కనుక, ఆ విధంగా ఆ గుంపు అంతా లోపలికి తోసుకొని వస్తుంటే, వారిని prevent చేయడం తప్పా? అయితే పోలీసులు ఇంకెందుకు ఉండాలి? ఇప్పుడు ఎవరైనా వెయ్యి మంది అసెంబ్లీలోకి వచ్చి స్పీకరుగారికి memorandum present చేయాలంటారనుకోండి. అంతమంది వచ్చి స్పీకరుగారి గదిలోకి వచ్చి మాట్లాడే దానికి వీలుంటుందా? స్పీకరుగారి గది ఎంత ఉంది? ఎంత మంది పడతారు? Is it physically possible? ఆ గదిలో పడితే పది, పంద్రెండు మంది పడతారేమో! వెయ్యి మంది వచ్చి మన స్పీకరుగారి గదిలో enter కావాలంటే, సాధ్యమా? మేము బలవంతంగా procession తో enter కావాలి అంటే దానిని పోలీసులు prevent చేయకపోతే, మరెందుకు ఈ పోలీసులు? They must prevent the group unauthorisedly entering into the Commissioner's room. అంతే పని చేశారండి వారు అక్కడ. ఆ విధంగా వారు ఆ గ్రూప్ అంతా లోపలికి enter కాకుండా

prevent చేశారు. అందుకు లాఠీచార్జి చేశారని, ఇంకేదో చేశారని, ఏదో అయి పోయిందని అనుకోవటం చాలా పొరబాటు. అలాంటి దేమిలేదు ఇప్పుడు strike తీసివేశారు. ఎవరి పనులలోకి వాళ్ళు పోయి అందరు ప్రశాంతంగా ఉన్నారు. అటువంటప్పుడు మనం ఇంకను ఇక్కడ ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా మళ్లీ ఆ strikeను రెచ్చగొట్టడం తప్పితే వాళ్ళకు సహాయంచేయడంగాని ఇంకొకటి గాని కాదు. ఏదో ఇంక strike కావాలి, లాటీచార్జీలు కావాలి అనేకోరిక ఉంటే తప్ప, దీనిని గురించి చర్చించడం అనవసరం. ఇపుడు strike లేదు, ఏమీలేదు. వాళ్లు బాగా పనిచేస్తున్నారు. ఏమీ తగాదాలు లేవు. కాబట్టి వారిని మళ్ళీ రెచ్చగొట్ట వద్దని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ముఖ్యమంత్రిగారు merits లోనికి పోయినారండి అనవసరంగా

మిస్టర్ స్పీకర్ ; ఇప్పుడు వాళ్ళంతా strike మానివేసి ఎవరి పనులకు వాళ్లు పోయారు కదా. కనుక ఇప్పుడు ఉన్న పరిస్థితులలో, దీనిమీద చర్చ అవసరమా అనేదే ఆలోచించవలసి ఉన్నది

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఇప్పుడు strike జరుగుతున్నట్లయితే, ఒక వేళ వాళ్ల ఉద్రేకాలు ఎక్కువ అవుతాయేమోననే అభిప్రాయం దాంట్లో ఉన్నదను కోండి. కాని ఇప్పుడు వాళ్ళు సుఖంగా ఉన్నారని, strike మానేశారని ముఖ్య మంత్రిగారు చెప్పారు, కనుక ఇప్పుడు ఉన్నటువంటి సమస్య ఏమిటంటే, ఆ రోజున లాఠీఛార్జీ జరిగిందని మేము చెప్పుతున్నాము. వారేమో దాన్ని question చేస్తున్నారు. It is a question of fact. కనుక ఆవిషయం చర్చించవచ్చు వాళ్లకు ఉన్న material వాళ్లు పెట్టవచ్చు. మేము చెప్పినదంతా వాళ్లు చాలా advantageous గా తీసుకొంటున్నారు అని ఇప్పుడే వారు అన్నారు. కేరళలో జరిగే టటువంటివన్నీ మేము refer చేయనక్కర లేదు అని వారు మాట్లాడారు. కాని ఇప్పుడున్న సమస్య, ఈ adjournment motion. ఇప్పుడు discuss చేసేటటువంటి issue అవునా, కాదా అనేదే. దీని మీద ముఖ్యమంత్రిగారు యేమిచెప్పుతారు?

మిస్టర్ స్పీకర్ : చెప్పారు కదా, లాఠీఛార్జి లేదని. ఆయన ఎవరో ఇద్దరిని రమ్మంటే, జనమంతా తోసుకొని పోతూఉంటే, పోలీసులు prevent చేశారని అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అది question of fact. ఎవరైనా, 250 మంది గానివ్వండి, 12,000 వరకు గానివ్వండి. ముఖ్యమంత్రిగారి దగ్గరకు

పోయినట్లయితే, ఎవరో 2, 3 గ్గురు మాట్లాడతారు గాని, ఒకేసారి వాళ్లంతా పోయి మాట్లాడాలనుకొనే దద్దమ్మలు ఆంధ్ర దేశంలో లేరు అని చెప్పవచ్చు. అక్కడ జరిగింది కూడా వాళ్లంతాపోయినా, ఎవరో ముగ్గురు మాట్లాడాలనే అనుకొన్నారు. ఈ విధంగా వారి దగ్గరకు పోయి చెప్పుకొమ్మని Labour officer వారికి చెప్పారు, వారు రమ్మని కోరారు. ఇవన్నీ జరిగిన తరువాత, అంతావచ్చేశారు. చెప్పుకోడానికి 250 మంది పోయినప్పటికి కూడ, అంతమంది గదిలోకి పోవాలని కానేకాదు. వాళ్ళకు వచ్చినటువంటి report కూడ వాళ్ళు చూడలేదేమో అనుకొంటాను. అందువల్ల, నేను చెప్పినది కూడ విని అసలు question of fact decide చేయవలసియున్నది ఎందువల్ల adjournment motion కావాలి అంటున్నాము? లాఠిఛార్జీ జరిగిందని మేము అంటున్నాము, జరగలేదని వారు అంటున్నారు. It is a question of fact again. లాఠిఛార్జీ అనవసరంగాజరిగినపుడు,ఈ adjournment motion. గురించి చర్చచేయడమా,వద్దా అనేటటువంటిదే ఈ రోజున సభ ముందుఉన్నటువంటి సమస్య. వారుచెప్పింది మీరు తీసుకోవచ్చు, మేము చెప్పిందికూడా మీరుతీసుకోవచ్చు, దాని merits మీద మీరు judgment ఇవ్వవలసిన అవసరం లేదు. అసలు technical point. మనము House లో adjournment motion move చేయడానికి whether this is a proper and correct issue అనేదే. That has to be decided by you, Sir. It is not whether what I have said is correct or what the Chief Minister said is correct. What you have to decide is the technical question whether this is to be considered, whether there is any relevance in defering this, whether this is a proper matter for adjournment motion, అది మీరు decide చేయవలసి యున్నది. అందువల్ల మరీ ఆ విషయాన్ని క్లుప్తముగా చెప్పుతున్నాను. అక్కడ అనవసరంగా repression ఉపయోగించడం జరిగింది. వాళ్ళకు ఇంకొక విధంగా చెప్పడానికి అవకాశం లేనప్పుడు, వాళ్ళు చెప్పుకోదలచినపుడు repression ఉపయోగించడం జరిగింది. అందువల్ల దీనిని House లో discuss చేయవలసిన అవసరమున్నదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు question అల్లా ఏమిటంటే, కొంతమంది చెప్పుకోడానికి పోయారు. పోతే, వాళ్లు చెప్పింది విని వాళ్లకు న్యాయం చేయక పోగా, పోలీసువాళ్ళ చేత లాఠీ ఛార్జీ చేయించారు. వారు దుర్మార్గులు, అది చాలా తప్పు అని మీరు అన్నారు. నిజంగా ఆ విధంగా జరిగివుంటే అది

చాలా తప్పే, కాని అటువంటిదేమీ జరగలేదనివారు అంటున్నారు జనులంతా తోసుకొని పోతూంటే, పోలీసులను పిలిచారు పోలీసులు వాళ్లను అవతలకు నెట్టారు. అంతకంటే ఏమిచేయ లేదన్నారు. It is an usual course of administration. These are the facts. This is our report అని అంటున్నది. గవర్నమెంటు. కనుక ఇప్పుడు నేను ఏమి చేయాలంటారు? Adjournment motion ఇస్తే మాత్రం ఏమి జరుగుతుంది? Have you any evidence to prove to the contrary? Here is the statement from the Minister in charge of law and order. He says there was no lathi charge. Since the people were forcing themselves into the room, he called the police Police prevented them Even supposing there is lathi charge, there is nothing wrong. ఆ మోస్తరు circumstances అని వారంటున్నారు లేదు. లేదు లారిచార్జిచేశారని మీరంటున్నారు. మీ (మంత్రిగారి) వద్ద ఆ reports అన్నీ ఉన్నాయా?

గౌ. మంత్రులు : ఉన్నాయండీ

మిస్టర్ స్పీకర్ . మరి ఈ adjournment motion ఇచ్చిన వారి వద్ద ఏమైనా ఉన్నాయా దానిని prove చేయడానికి?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఉన్నాయండి. సాక్షులను, పెద్దమనుష్యులను తీసుకొని వస్తాము.

మిస్టర్ స్పీకర్ : అదికాదు. documents ఏమైన ఉన్నాయా?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అక్కడ వాళ్లు ఇచ్చిన రిపోర్టులు, ఇంకా ఆ ప్రజానీకం, ఆ workers అందరు ఉన్నారు సాక్ష్యం చెప్పడానికి.

మిస్టర్ స్పీకర్ : అందువల్ల, would it serve any useful purpose? అన్యాయంగా జబర్దస్తీగా వారు లారీచార్జిచేసి ఉంటే అది తప్పే. ఆ principle అందరూ ఒప్పుకొంటున్నారు. కాని వాళ్ళు అంత లోపలికి push చేసుకొనిపోయి గడబడచేసి, పని సాగనివ్వకపోతే, అప్పుడు వాళ్లను వెళ్లగొట్టడంలో తప్పులేదు. అది మీరు కూడా ఒప్పుకోవలసిందే. లేకపోతే administration cannot get on. కాబట్టి question of fact మీద వచ్చినప్పుడు, would it serve any useful purpose అనేదే ప్రశ్న. ఊరికే time అవుతుంది. Therefore I am disallowing the adjournment motion.

Failure of the C. B. Mission Authorities to pay arrears of salary to a Teacher

మిస్టర్ స్పీకర్ . ఇంకొకటి ఉన్నది. జీతం యివ్వలేదని ఒక మిషను స్కూలు ఉద్యోగస్థుడు hunger-strike చేస్తుంటే పోలీసులు తీసుకువెళ్లి forcible feeding యిస్తున్నారట. Hunger-strikes, సత్యాగ్రహాలకు సంబంధించి నేను allow చేయనని యిదివరకే చెప్పాను గనుక దీనిని dismiss చేస్తున్నాను. We have nothing to do with the individual hunger-strikes.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు . Hunger-strike గురించి అడ్జర్నమెంటు మోషన్ అయితే dismiss చేయవచ్చును. కాని జీతం గురించిన issue ఉన్నది.

మిస్టర్ స్పీకర్ : అతను ప్రైవేటు మిషను ఉద్యోగస్థుడు. జీతము రావలసి యుంటే సివిల్ కోర్టుకు పోవాలి.

శ్రీ యన్. సంజీవరెడ్డి : అవును. అతనికి జీతము రావలసియుంటే regular procedure ఉన్నది. అతను మిషను టీచరు-కోర్టులో దావాచేసి వడ్డీతో సహా రాబట్టుకొనవచ్చును. దానికి fast చేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ . ఇందులో గవర్నమెంటు interfere కాకూడదు. జీతం బాకీ ఉంటే అతను సివిల్ కోర్టుకు పోవాలి. బాకీలేదని వారు అంటారు, ఉన్నదని ఈయన అంటాడు. దీనిలో గవర్నమెంటు కల్పించుకుంటే అడ్జరన్ మెంటు మోషన్ అప్పుడు వస్తుంది. (నవ్వు)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అది ఎయిడెడ్ స్కూలు.

మిస్టర్ స్పీకర్ : అది గవర్నమెంటు విచారించదు. It is a matter of individual right.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : అధ్యక్షా, మిషన్ స్కూల్సును ప్రభుత్వం వారు తీసుకొని నిర్వహించుటకు నిశ్చయించారు. ఆ కార్యక్రమం ఉన్నది. Aided Schools లో పని చేసేవారికి జీతాలు యివ్వకపోతే ఎట్లా? అతని కుటుంబం వస్తులుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఎంతమంది కుటుంబాలు వస్తుండటం లేదు దేశంలో? ఎవరేమి చేస్తారు? అది అసెంబ్లీలో రాదగినది కాదు. అది Aided School. అతనికీ ఆ మేనేజిమెంటుకు ఉన్న relations ఏమిటో మనకు తెలియవు.

వారు జీతం బాకీలేదంటే, అది గవర్నమెంటు విచారిస్తే కూడ అడ్జర్న్‌మెంట్ మోషన్ వచ్చే విషయం. అతని private cause కోసం వారిని కరిగించడానికి hunger strike చేస్తే అది అసెంబ్లీలో చర్చించుటకు వీలులేదు. అది ప్రభుత్వానికి సంబంధించినదయి యుండి, గవర్నమెంటు హృదయాన్ని కరిగించటానికి ఉద్దేశించి చేస్తే అర్థము ఉన్నది. అందువల్ల నేను allow చేయుట లేదు. It has nothing to do with the Legislative Assembly. I disallow the adjournment motion.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: ఈ మిషనరీల వ్యవహారం ఎంతవరకు వెళ్తున్నదో ప్రభుత్వ దృష్టికి వస్తుందికదా ?

మిస్టర్ స్పీకర్: ప్రపంచంలో అనేక విషయాలుంటాయి. హంగర్ స్ట్రైక్సు జరుగుతాయి. ఇంట్లో పోట్లాడి పెళ్ళాం మీద మొగుడు hunger strike చేస్తాడనుకోండి— (ఇకముందు పెళ్ళాలు హంగర్ స్ట్రైకు చేయరు, మొగుళ్ళే చేయాలి) (నవ్వు) అటువంటివి తీసుకో కూడదు.

Rule 74 క్రింద floods విషయంలో discussion కొరకు నోటీసులు వచ్చాయి. I think I am going to allow a discussion. రంగా రెడ్డిగారు వచ్చిన తరువాత చూద్దాము.

శ్రీ యన్. సంజీవరెడ్డి : అవును. శ్రీ రంగా రెడ్డిగారు వచ్చిన తరువాత తీసుకొందాము. I expect him to come back tomorrow. వారు facts & figures తో వస్తారు. అక్కడి relief విషయం తెలుస్తుంది. Then it will be useful for us to discuss, perhaps after 3rd or sometime hence We have no objection.

మిస్టర్ స్పీకర్ : అయితే నాలుగు రోజుల తరువాత తీసుకొందాము. మెంబర్సు చెప్పుకొంటారు. రంగా రెడ్డిగారు వచ్చిన తరువాత తీసుకొందాము. We shall allow two hours discussion after some time, say, after three or four days.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE :

Andhra Pradesh (Abolition of Cash Grants) Rules, 1959.

Sri J. V. Narasing Rao (Deputising for Sri K. V. Ranga Reddy) : Sir, I beg to lay on the Table under Section 5 (2) of the Andhra Pradesh (Abolition of Cash Grants) Act, 1959 a copy of the Andhra Pradesh (Abo-

lition of Cash Grants) Rules, 1959 published in the Extra-ordinary Gazette No. 6 dated 25th June, 1959.

Mr. Speaker: Papers laid on the Table.

Amendment to Rule 33 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957.

The Finance Minister (Sri K. Brahmananda Reddy): Sir, I beg to lay on the Table under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the Amendment to Rule 33 of the Andhra Pradesh General Sales Tax Rules, 1957 published at page 385 of the Rules supplement to Part-I of the Andhra Pradesh Gazette, dated 25th June, 1959.

Mr. Speaker: Papers laid on the Table.

MOTION ON ADDRESS BY THE GOVERNOR

Mr. Speaker: Now, we shall continue the discussion on the Motion on Address by the Governor. Dr. Chenna Reddy, Leader of the Socialist Democratic Party, will please speak.

డా. యమ్. చెన్నారెడ్డి (వికారాబాద్) : అధ్యక్షా! గవర్నరుగారి అడ్రెసు సమగ్రంగా పరిశీలనా పూర్వకంగా చదివితే ఇది Administration Review గా, Report గా, లేక మూడవ పంచవర్ష ప్రణాళిక Pre-view గా కనబడుతోందని చెప్పడానికి విచారిస్తున్నాను. మూడవ ప్రణాళిక ఏ విధంగా ఉంటుంది అని ఎన్నెన్నో ఊహాగానాలు జరిగాయి. ఈ మూడవ ప్రణాళికకు రాష్ట్రప్రభుత్వం వివరాలు సేకరించి ఏ విధంగా రూపొందించడానికి ప్రయత్నాలు చేస్తున్నదనే ప్రశ్న యీ నాడు ఉద్భవించవలసి యుంటుంది. ఇంతకు పూర్వము కొన్ని సందర్భాలలో మూడవ ప్రణాళికను సిద్ధముచేసేటప్పుడు అసెంబ్లీ కమిటీలు గాని, ఇంకా యితర రాజకీయ పార్టీల అభిప్రాయాలుగాని తీసుకొని తయారు చేసేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. మదరాసు రాష్ట్రములో, మరి కొన్ని రాష్ట్రములలో ఆ విధముగా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగినదని మనవి చేస్తున్నాను. ఆ విధముగా ఈ రాష్ట్రప్రభుత్వము కూడ తగిన చర్యలు తీసుకొనవలసి యున్నది. అన్ని రూపొందించిన తరువాత, నిర్ణయాలు అయినవి కాబట్టి మనము ఏమీ చేయలేము. అభిప్రాయాలు తెలుసుకొన్నాము అని చెప్పుట సరైన

ధోరణి కాజాలదు. ఆ విధంగాచేస్తే అన్ని అభిప్రాయాలు ఇమడ్చడానికి వీలు లేకుండా పోతుంది. ఈ పంచవర్ష ప్రణాళికలో ఏ విధంగా జరిగిందో వివరంగా గవర్నరుగారు తమ అడ్రెసులో చర్చించారు మొదటి మూడు సంవత్సరములలో రు. 24.3 కోట్లు, 31 కోట్లు, 35 కోట్లు-మొత్తం 90 కోట్లవరకు ఖర్చుపెట్టి యీ నాల్గవ సంవత్సరములో రు 42 కోట్లు ఖర్చుపెట్టాలని అంచనా వేశారు. అయితే కేంద్రప్రభుత్వమువారు, ప్లానింగ్ కమిషన్‌వారు, రు. 42 కోట్లకు అంగీకరించుట లేదు. అయినా ప్రయత్నము చేస్తామని వారు సెలవిచ్చారు. ఇది ఖర్చు పెట్టితే మొత్తం రు. 132 కోట్లు ఖర్చు అయి చివరి సంవత్సరానికి రు 43 కోట్లు ఉంటుంది. ఇదంతా ఖర్చు కావచ్చును. సందేహం లేదు కాని ఏ ధోరణిలో ఖర్చు అయినదో చూస్తే కొన్ని పెద్దపెద్ద ప్రాజెక్టులకు అదనంగా ఖర్చు అయి, ఇతర డిపార్టుమెంట్సులో-జనసామాన్యానికి దైనందిన జీవితములో అవసరమైన అనేక ముఖ్య విషయాలకు ఎంతో ఖర్చు తగ్గిపోవుట మరచి పోజాలము పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటులో, సోషల్ సర్వీసు డిపార్టుమెంటులో ఖర్చుతగ్గి నాగార్జునసాగరు మొదలైన పెద్దపెద్ద ప్రాజెక్టులలో 2 కోట్లకు బదులు 2½ కోట్లు, పవర్ స్కీమ్సులో 2 కోట్లకు బదులు మూడు నాలుగు కోట్లవరకు ఖర్చు పెరుగుట జరిగింది. డిపార్టుమెంట్సులో ఇండివిడ్యుయల్ స్కీమ్సును గురించి చూస్తే యీ ఖర్చుపెట్టే పద్ధతి సరిగా లేదని, సమగ్రంగా లేదని స్పష్టంగా అర్థమవుతున్నది. ఈ విషయం ప్రభుత్వము ప్రత్యేకంగా గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. Physical targets ఆ విధముగా ఉంటే estimates ఏ విధముగా పెరుగుతున్నదీ కొన్ని అంకెలు వివరాలు చూస్తే స్పష్టంగా కనపడుతుంది. ఉదాహరణకు వెయ్యి N.G.O's quarters కొరకు Capital Development లో స్కీముకు ఒరిజినల్‌గా రు. 56 లక్షలుంటే revised estimates లో 79 లక్షలు అయి తిరిగి 84.83 లక్షలు అయినది. అనుకొన్నదానికంటే 50% అదనంగా పెరిగింది. దీనివల్ల physical targets ను తగ్గించడమా? లేక Plan Ceilings పెంచడమా? పెంచుటకు రాష్ట్రప్రభుత్వాలకు అధికారం లేదు. అది ప్లానింగు కమిషన్ వారు, కేంద్రప్రభుత్వము అంగీకరించదు అని మాటిమాటికి చెబుతూంటారు. ఇది పాలసీన్‌కు సంబంధించిన విషయం. Physical targets తగ్గించడమువల్ల తప్పనిసరిగా ఏ విధమైన పరిణామం కలుగుతుందో దీనిని రాష్ట్రప్రభుత్వము వారు ప్లానింగ్ కమిషన్‌వారి దృష్టికి తెచ్చి తగిన నిర్ణయాలు చేసేట్లు చూడాలని నేను రాష్ట్రప్రభుత్వమునకు సలహా చెబుతున్నాను. మొత్తం ప్లానుకు కావలసిన డబ్బును సేకరించటానికి రాష్ట్రప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో ఐదుసంవత్సరాలలో 1.6 కోట్ల రూపాయలు అదనంగా ట్యాక్సు వేసి వసూలు చేస్తామని చెప్పటం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వంవారు అంచనా వేసుకొన్నారు. కాని యీనాడు ప్రభుత్వంవారు అదనంగా వేసిన అనేకమైన ట్యాక్సులవల్ల ఎంత ఆదాయం పెరిగిందో, డిపార్టుమెంటుద్వారా, అథారిటేటివ్‌గా మాకు దొరికిన ఫిగర్సు మీకు

మనవిచేస్తున్నాను. నా దగ్గర ఐటమ్‌వైజ్ డిటెయిల్స్ ఉన్నాయి, ఆ డిటెయిల్స్ చెప్పి నేను అదనంగా సమయం తీసుకోదలచలేదు. ఈనాడు ప్రభుత్వంవారు వేసిన అనేక రకములైన అదనపు టాక్సులవల్ల 6.03 కోట్ల రూపాయలు ఆదాయం పెరిగింది తెలంగాణాలో ఇంత ఎక్కువ టాక్సు వేశారు. ఆంధ్రలో ఎంత ఎక్కువ టాక్సు వేశారో, ఆ వివరాలు ప్రస్తుతం నాదగ్గరలేవు. అక్కడ కూడ విపరీతంగా టాక్సులు పెరిగాయి. రాష్ట్రప్రభుత్వము రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తిచేయ టానికి అదనంగా టాక్సులు వేసి 1.6 కోట్ల రూపాయలు ఆదాయాన్ని పెంచుకో వలసిఉండగా, యీనాడు రాష్ట్రప్రభుత్వం వేసిన అదనపు టాక్సులవల్ల 6.03 కోట్ల రూపాయలు ఆదాయం పెరిగింది. అంటే, 4.43 కోట్ల రూపాయల టాక్సులు అదనంగా పెరిగాయి అన్న సంగతి మనకు తెలుస్తుంది. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం ఇంకా కొత్త టాక్సులు వేస్తే యీ సంఖ్య ఇంకా పెరుగుతుంది అని మీకు మనవి చేస్తున్నాను.

కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాక్సు గురించి గవర్నర్‌గారు తమ ఎడ్రస్‌లో చెప్పారు. "మొత్తం రాష్ట్రాన్ని డి-లిమిట్‌చేసి 447 బ్లాక్సు ఏర్పాటు చేయ లోఉన్నాము; ఇప్పటికి 128 బ్లాక్సు పనిచేస్తున్నవి. రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయ్యేనాటికిగాక, 1963 అక్టోబరునాటికి మిగతా బ్లాక్సును పూర్తిచేయా అని కేంద్ర ప్రభుత్వం వారు, ప్లానింగ్ కమీషన్‌వారు మార్చుకొన్నారు. దానితో నాకేమీ తగాదా లేదు. ఏమైనా ఇబ్బందులవల్ల ఆ విధంగా చేయవలసివచ్చిందేమో నని అనుకొంటున్నాను. అది నేను అంగీకరించటానికి సిద్ధంగా ఉన్నాను. మిగిలిన 319 బ్లాకులను అక్టోబరు 63 లోపల పూర్తి చేస్తామని ప్రభుత్వంవారు అంటున్నారు. ఆరు మాసాల కొకసారి వాటి ఎలాట్‌మెంట్ జరుగుతుందని చెబుతున్నారు "ఆ అలాట్‌మెంట్‌కు మేము కొంత క్రయిటీరియా పెట్టాము; ప్రజలయొక్క ఉత్సాహం ఎట్లా ఉంది, ప్రజల సహకారం ఏవిధంగా ఉంటుంది, ప్రజలు ఏవిధంగా పనిచేయగలుగుతారు అనేవి ఆలోచించి, వీటినిబట్టి మేము నిర్ణయం చేస్తాము" అని వారు చెప్పే మాటలు వినటానికి చాలా సొంపుగా ఉంటాయి. కాని, ఆచరణలో చూస్తే, అవి చాలా చిక్కులతో కూడుకొన్నటువంటివి. ప్రతి సారి,—ప్రతి ఆరుమాసాలకు, ఈ మంత్రులచుట్టూ, ఈ ఆఫీసరులచుట్టూ ఈడిస్ట్రిక్టు డెవలప్‌మెంట్ కమిటీస్ చుట్టూ రాజకీయ పార్టీలకు చెందిన అందరూ (కాంగ్రెసు పార్టీవారుకూడ) ఏ విధంగా తిరగవలసివస్తుందో-అది మాత్రం చాలా బాధాకరంగా ఉంటుందని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. అందువల్ల గవర్నమెంటు ఇప్పుడే స్పష్టముగా తెల్పి, యీ ఆరు మాసాలలో ఎక్కడెక్కడ ఏ ఏ బ్లాకులు, ఏ ఏ డిస్ట్రిక్టులలో ఇస్తారో చెప్పవలసిఉంది. బ్లాకులు ఇచ్చేటప్పుడు జిల్లా డెవలప్‌మెంట్ కమిటీవారి సలహా తీసుకొంటామంటున్నారు. ఆ సలహా ఇప్పుడే తీసుకొని ప్రభు త్వము సమగ్రంగా ఒక నిర్ణయం తీసుకొంటే మంచిది. దీనివల్ల ప్రజలు ప్రతిసారి

యీ పైరవీలు తీసుకోవలసిన దౌర్భాగ్యం తప్పిపోతుంది. ప్రభుత్వానికికూడ ఇది మంచిగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.

ఇదివరకు తెలంగాణా రీజినల్ కమిటీవారు ఒక సలహాకూడ ఇచ్చారు. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో యీ విధంగా చేయటం చాలా ఉపయోగకరంగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.

ఎడ్యుకేషన్ గురించి గవర్నర్‌గారు చాలా గొప్ప విషయం చెప్పారు. యూనివర్సల్ అండ్ ఫ్రీ ప్రయిమరీ ఎడ్యుకేషన్ మేము మూడవ పంచవర్ష ప్రణాళికలో పూర్తి చేస్తామని, అందుకు 52 వేల మంది టీచర్సు కావాలని, 27 కోట్ల రూపాయల డబ్బు అవసరం ఉంటుందని వారు చెప్పారు. అయితే చివరకు వారు ఏమి అన్నారంటే, **All this depends upon Government of India** అని అన్నారు. గవర్నర్‌గారు యీ విధంగా చెప్పటం చూస్తూంటే చాలా ఆశ్చర్యంగా ఉన్నది. గవర్నమెంట్ అఫ్ ఇండియా మీద డిపెండ్ అయి, మూడవ పంచవర్ష ప్రణాళికలో పూర్తి చేస్తామంటే — ఈనాడు గవర్నర్‌గారి ఎడ్రస్‌లో యీ మాటలను ఎందుకు ఇరికించుకోవలసిన అవసరం వచ్చిందో నాకు బోధపడకుండా ఉన్నది. ఈ విషయంలో, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారు, ఎడ్యుకేషన్ మంత్రిగారు ఒక నిర్ణయం చేసుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను.

తెలంగాణా ప్రాంతంలో మిడిల్‌స్కూల్, హైస్కూల్ కొత్తగా పెట్టేటప్పుడు, అక్కడి ప్రజలు వెయ్యి రూపాయలు డిపాజిట్ ఇవ్వాలి. రెండు వేల రూపాయలు ఎడ్వాన్సు ఇవ్వాలి, అని ఒక షరతు పెట్టారు. ఆ విధంగా షరతు పెట్టటంలో నాకేమీ అభ్యంతరం లేదు. ప్రభుత్వానికి తప్పనిసరి అయినపుడు, ఆ విధంగా షరతు పెట్టుకోవచ్చును. కాని ఆ షరతులంగీకరించిన ప్రతి చోట గవర్నమెంట్ ఖచ్చితంగా, తప్పనిసరిగా స్కూల్స్ పెట్టడంలేదు. ప్రజలు డబ్బు ఇచ్చిన తర్వాత, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రికమెండు చేసిన తర్వాత, డైరక్టర్ అఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ రికమెండ్ చేసిన తర్వాత కూడ, స్కూల్స్ పెట్టనటువంటి కేసులు వందలకొలది ఉన్నవని చెప్పిన, అది అతిశయోక్తి కాదని మనవి చేస్తున్నాను. కనుక ప్రభుత్వంవారు యీ విషయంలో ఒక స్పష్టమైన పాలసీని నిర్ణయించుకోవాలి. ఈ షరతులు పూర్తి చేస్తే అన్ని చోట్లలో, అందరికీ స్కూల్స్ ఇస్తాము అని ఒక స్పష్టమైన నిర్ణయము చేసుకోవాలి. అయితే అందుకు అదనంగా ఫండ్స్ కావలసివుంటాయి. మేము రెండు సంవత్సరాలనుండి చూస్తున్నాము. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో ఖర్చు పెట్టవలసిన డబ్బులో 60, 70 లక్షల రూపాయలు ఖర్చు పెట్టబడకుండా మిగిలిపోతున్నట్లు మేము చూశాము. ఆ డబ్బంతా

కూడ ఇందుకు డైవర్టుచేయాలి. అంతేకాకుండా అదనమైన ఫండ్సుకూడ ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలు ముందుకువచ్చి వెయ్యి, రెండువేల రూపాయలు ఇవ్వటానికి సంసిద్ధులైనప్పటికీ, వారు ఇంకా ఆఫీసులచుట్టూ తిరిగి, పైరవీచేసి, దిక్కూమొక్కూ లేకుండా ఆఫీసర్సుచుట్టూ తిరుగుతూండేటటువంటి అవసరం లేకుండా చేయాలని నేను ప్రభుత్వంవారిని కోరుతున్నాను. ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయంచేసి ఎక్కడెక్కడ యీ షరతులు పూర్తిచేయగలిగిన గ్రామాలు ఉన్నాయో, ఆ గ్రామాలలో వారు కోరిన క్లాసులను (ప్రభుత్వం ఏ క్లాసులకు ఏ షరతులు పెడతారో, ఆ షరతులను పూర్తిచేసిన యెడల) ఖచ్చితంగా పెట్టేందుకు ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వంవారు ఒక నిర్ణయం చేయండి. దానిని తప్పకుండా ఒకే విధంగా అన్ని గ్రామాలలో పాటించండి. ఆ విధంగా చేయాలని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

ఈ ఫుడ్ అండ్ ఎగ్రికల్చర్ విషయంలో కూడ గవర్నర్‌గారు చాలా విషయాలు చెప్పారు "మేము ఎంతో ముందుకు పోయి లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి చౌక డిపోల ద్వారా ప్రజలకు అందించబోతున్నాము" అని చెప్పారు. అందుకు నేను సంతోషిస్తున్నాను. అయితే ఆ చౌక డిపోల ద్వారా అమ్మే ఆహార ధాన్యాల ధర ఎంత ఉంటుంది? ఏ ధర ప్రకారం ప్రభుత్వంవారు ధాన్యం తీసుకొంటారు? దానిని ఏ విధంగా స్టోర్ చేస్తారు? స్టోర్ చేసిన తర్వాత వేస్ట్ అయ్యేది ఏమిటి? అదిపోను ఎంత మిగులుతుంది? దానిని చౌక డిపోల ద్వారా ఎంత ధరకు అమ్ముతారు? ఈ విషయాలన్నీ చాలా జాగ్రత్తగా ప్రభుత్వంవారు ఆలోచించవలసిన అవసరం ఉంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వమువారు ధాన్యం స్టోర్ చేసిన తర్వాత, అనేక రకాలుగా అదనంగా ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడినపుడు, ఆ పెరిగిపోయిన ధరలకే ఇవ్వటమా? లేక గవర్నమెంటువారు ప్రత్యేకంగా ఏదన్నా సబ్సిడీ ఇవ్వటానికి పూనుకొంటారా? లేక, ఈనాడు రైతులకు మామూలుగా ఇచ్చే ధరకన్నా తక్కువ ధర ఇవ్వటానికి ప్రయత్నం చేస్తారా?— ఈ వివరాలన్నీ ఇంతవరకు బయటకు రాలేదు. ఆ వివరాలన్నీ ప్రభుత్వంవారు ఆలోచించారనే భావిస్తున్నాను. ఇందుకు కొంత డబ్బు సబ్సిడీగా ఇచ్చుటకు కేంద్ర ప్రభుత్వం కొంత డబ్బు కేటాయించిందనే సంగతి అందరికీ తెలుసు. అటువంటి మొత్తములో అధిక భాగము మన రాష్ట్రానికి వచ్చేటట్లుగా వత్తిడిచేసి వ్యవహారం చేసుకోవాలి. ఎన్నోసార్లు మద్రాసువారు తమకు ఒకే జోన్ పెట్టాలని వత్తిడి చేసిన తర్వాత, యీ మధ్య మన ప్రభుత్వంవారు కూడ ఒకే జోన్ పెట్టా అని కోరటం జరిగింది. అయితే దానిని ఇంకా కేంద్ర ప్రభుత్వంవారు అంగీకరించటం జరగలేదు. నిజానికి ఇక్కడ ధరలు పెరగటానికి కారణం ఏమిటి? ఇక్కడ ధాన్యం కేరళవారికి పంపటంవల్ల ఇక్కడ ధాన్యం ధరలు పెరిగిపోతున్నవా అనే సంగతి గురించి నేను ఎక్కువ ఆధార పూర్వకంగా చెప్పటానికి అవసరమైన

వివరాలు నా వద్దలేవు. కనుక, ఫుడ్ మినిస్టర్సు అందరూ కలిసి చర్చించుకొని, యీ జోనల్ సిస్టమ్ అనేది లేకుండా, కేంద్రంవారు సబ్సిడి ఇచ్చేటట్లుగాచేసి ఫ్రీమూవ్ మెంట్ అందరికీ అలా చేస్తే బాగుంటుందేమో ఆలోచించాలి. దీనివల్ల కొన్ని రాష్ట్రాలకు ఇబ్బందులు, కొన్ని రాష్ట్రాలకు సౌకర్యాలు కలుగుతూఉంటే, కేంద్ర ప్రభుత్వంవారు ఇబ్బందులు కలుగుతున్న రాష్ట్రాలకు సబ్సిడి మొత్తం అదనంగా ఇచ్చి సహాయంచేస్తే బాగుంటుంది. వ్యవసాయశాఖా మంత్రుల కాన్ఫరెన్సులో మంత్రులంతా కేంద్రప్రభుత్వముపై వత్తిడి చేసి, యీ విధమైన పద్ధతిని అవలంభించేటట్లు చేస్తే బాగుంటుందేమో. చౌకడిపోల ద్వారా ధాన్యాన్ని తక్కువ ధరలకు సప్లయిచేయకపోతే, వాటివల్ల ప్రయోజనం ఉండదు. ఇప్పుడు 50, 60 చౌకడిపోలు ఓపెన్ చేసినంత మాత్రాన సరిపోదు. ఈ సికింద్రాబాదు, హైదరాబాదు పట్టణాలలో, యీ లిమిట్ మన్స్ లో ఇంకా అదనంగా చౌకడిపోలు పెట్టవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను.

వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించి గవర్నర్‌గారి ప్రసంగంలో చర్చించబడింది. "మూడవ పంచవర్ష ప్రణాళికలో మన ప్రొడక్షన్స్ ఎంతో పెంచుకోంటాము. అనుకొన్న లక్ష్యాన్ని పూర్తి చేసుకోగలుగుతాము. దానికి మేము తగిన ప్రయత్నాలు చేస్తున్నాము" అని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తికి ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేయటానికి చాలా అవకాశాలు ఉన్నాయి. కాని, పాపం, ప్రభుత్వములో వ్యవసాయ మంత్రిగా ఉన్నవారు చాలా కడుపులో ఉండే మంటతో, ఆదుర్దాతో అనేకసార్లు ఉపన్యాసాలు చేస్తూఉంటారు! వారనుకొన్నవన్నీ ఫలిస్తాయా అనే అనుమానం, మాతోపాటు వారికి కూడ కలుగుతూనే ఉంటుందని నేను భావిస్తున్నాను. వ్యవసాయ ఉత్పత్తి అధికం చేయటానికి బాగా మెన్యూర్స్ కావాలి. అందుకు మనం కేంద్ర ప్రభుత్వంవారి ఒక్క సింద్రీ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ మీద ఆధారపడితే లాభం లేదు. మనకు ఇంకా నాలుగు-సింద్రీ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ లాంటివి ఉండటం చాలా అవసరము. మనకు నైట్రోజిన్ మెన్యూర్స్ కావాలి. "మనమే ఒక ఫ్యాక్టరీని నిర్మించుకోవాలని అనుకొంటున్నాము; కాని ఫారెన్ ఎక్స్ చేంజ్ ఇబ్బందులవల్ల మనం యంత్రాలను ఇంపోర్టు చేసుకొనే అవకాశం లేకుండా బాధపడుతున్నాము; ఎప్పుడో ఫ్యాక్టరీని నిర్మిస్తాము" అని ప్రభుత్వంవారు అంటున్నారు. ఇంకో ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని అదనంగా కేంద్ర ప్రభుత్వమువారు ఎందుకు కట్టకూడదు? కేంద్ర ప్రభుత్వానికి ప్లానింగు కమీషన్‌కు డబ్బుఉండి, ఫారెన్ ఎక్స్ చేంజ్ మీద కంట్రోల్ ఉండి, శక్తిసామర్థ్యాలు ఉండినప్పటికి ఎందుకు అదనంగా మరియొక ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని కట్టటానికి ప్రయత్నించరో నాకు అర్థంకాదు. నాకు తెలిసినంత వరకు ఏ ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ-కొత్తది-తయారు కాలేదు. ఏ ఫ్యాక్టరీ ఇంతవరకు ప్రొడక్షన్ మొదలుపెట్టలేదు. ఒక్క పౌండ్ ఆఫ్ అమ్మోనియమ్ సల్ఫేట్ కూడ అదనంగా చేయలేదు. కేంద్ర ప్రభుత్వమువారు మన

రాష్ట్రానికి ఎంత ఎరువు ఇచ్చారనే దానిని గురించి నా దగ్గర కొన్ని అంకెలు ఉన్నాయి. 1956-57 లో యీ రాష్ట్ర ప్రభుత్వంవారు ఒక లక్ష, పదివేల టన్నులు కోరితే, కేంద్ర ప్రభుత్వమువారు 70 వేల టన్నులు మాత్రమే ఇస్తామన్నారు. కాని చివరకు సప్లయి చేసింది 62 వేల టన్నులు మాత్రమే. 1958-59 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 1లక్ష 40 వేలటన్నులు కోరితే, 69 వేల టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అలాట్ చేసింది. రైతులు ఎక్కువ ఎరువులు వాడి ఉత్పత్తిని పెంచవలసిందిగా ప్రచారంచేసి, ఉపన్యాసాలు చేసి, బ్రహ్మాండంగా మాట్లాడే యీ కేంద్ర ప్రభుత్వం చేసింది ఏమిటంటే,— రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష 40 వేల టన్నులు అడిగితే 69 వేల టన్నులు మాత్రమే ఇచ్చింది. అంటే, రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దానికి సగం మాత్రమే కేంద్ర ప్రభుత్వము ఇవ్వగలిగింది.

రైతులు అమ్మోనియం సల్ఫేటును **black market** లో రెండింతలు ధర పెట్టికొనడం జరుగుతోందోలేదో అగ్రికల్చరల్ మినిష్టరుగారికి స్వయంగా అనుభవం ఉన్నదా లేదా అని మీ ద్వారా వారిని అడుగుతున్నాను. ఆయన మాకు స్టాకు యివ్వడం లేదు అంటారు. **Stock** యివ్వడం లేదన్నప్పుడు **Service Co-operative Societies** పెడుతూ బ్రహ్మాస్త్రమే మేము ఉపయోగిస్తున్నామని చెప్పే బ్రహ్మాండమైన ఉపన్యాసాలు రాజకీయ విషయాల కొరకు ఉపయోగపడితే ఉపయోగపడతవేమో గాని, ఎరువులు లేకుండా **Cooperative Societies** చేసేదేమిటో, సాధించేది ఏమిటో నాకు తెలియకుండా ఉన్నది. అన్నింటికంటె ముఖ్యమైన విషయం మనకు ఎరువులు లేవు. బైట నుంచి **import** చేసుకునే శక్తికూడ లేకుండా పోతున్నది. **Foreign exchange** యిబ్బందులు కలుగుతూ ఉన్నాయి. గతసారి మన **budget** లో 20 లక్షలు ఖర్చుపెట్టి ఈ రాష్ట్రంలో ఒక పెద్ద **fertilizer factory** ని పెడతాము అన్నారు. డబ్బు కావలసినంత ఉండే **Planning Commission** వారు చేయలేని పనిని 20 లక్షలతో దానిని సాధిస్తామని బ్రహ్మానందరెడ్డిగారు పవిత్రమైన అంతరాత్మతో, ఆవేదనతో చెపుతూఉన్నా నమ్మడానికి వీలులేకుండా పోతున్నది. వచ్చే **budget** నాటికైనా వీరు దీనికి స్వరూపం యివ్వగలిగితే వారందరికన్నా ఎక్కువ మేమే ఎంతో సంతోషించడానికి తయారుగా ఉన్నాం. మేము మంచి కోరుతూ ఉంటే మీరంతా యిట్లా అంటారేమిటి? అని అనవచ్చు. ఇది దురుద్దేశ్యంతో చెప్పేమాట కాదు. సాధ్యం కాని పని అది శక్తిగల కేంద్రప్రభుత్వం చేయలేని పనిని 20 లక్షలు పెట్టి ఇదిగో చేస్తుంది, చంకలు కొట్టుకోండి, సంతోషపడండి అంటే నమ్మడానికి వీలులేకుండా ఉన్నదని మనవి చేస్తున్నాను.

సహకార వ్యవసాయం మంచిదా, అభివృద్ధికరమైనదా, లాభపడుతుందా, లాభపడదా అనేది వివాదంతో కూడిన విషయం. నాగపూర్‌లో కాంగ్రెసువారు

తీర్మానంచేసి వివాదం కొరకే దీనిని పుట్టించారేమోనని అనుకునే వాళ్ళలో నేను ఒకణ్ణి. దానికి యింకా ఒక స్వరూపం యివ్వలేదు. కాని rules చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అయితే Rules ఎప్పుడు చేస్తారనే విషయంలోకి నేను పోదలచుకోలేదు. ఆంధ్రలో 15, తెలంగాణాలో 30 సహకార వ్యవసాయ క్షేత్రాలు పెట్టి ప్రయత్నం చేస్తాము అన్నారు. ఆ సంగతి అటు ఉంచి ఈ సహకార బ్యాంకుల విషయంలో ప్రభుత్వం interfere అవుతున్నదా లేదా అనే విషయం వచ్చినప్పుడు "ఎక్కడ? మాకు చెప్పండి. మేము nomination చేయించము" అని ముఖ్య మంత్రిగారు మాకు ఎన్నిసార్లు హామి యిచ్చారో మేము మరువ లేకుండా ఉన్నాము. కొద్ది రోజుల క్రితమే గుంటూరులో stores కు ఎన్నికలు జరపాలనుకునే సమయంలో ఎన్నికలు జరపకుండా nomination చేసి అసెంబ్లీలో ఉండే ఒక సభ్యుణ్ణి దానికి అధ్యక్షులుగా నియమించిన సంగతి అధ్యక్షా, మీరు కూడ యిదివరకు పత్రికలద్వారా విని ఉంటారు. అదే విధంగా శ్రీకాకుళంలో బ్యాంకును సీసీడ్ చేశారు. చిత్తూరులో కూడ అదే విధంగా సీసీడ్ చేయబడింది. నిన్నగాక మొన్న వరంగల్‌లో యింక సీసీడ్ చేస్తే లాభం లేదు, వీళ్ళు ఏదో అంటారు అని ఎన్నికలు అక్రమాలు అని అక్కడ మరొక రకంగా చేయడం జరుగుతూ ఉన్నది. ఇది High Court లో ఉన్నది కాబట్టి వివరాలలోకి పోవడం ధర్మం కాదు. మాట వరసకు మాత్రం చెప్పాను. మా ముఖ్య మంత్రిగారు specific cases కావాలి అంటారు. Specific cases వారు వ్రాసుకొని కోపపడి ఏదో జవాబు చెప్పితే సరిపోదు. తరువాత నయినా వారు తమ policy ని మార్చుకోడానికి సంసిద్ధులై ఉంటే బాగుంటుందని నేను మీ ద్వారా వారికి సలహా చెపుతున్నాను.

Non-Gazetted Officers ల గురించి ఒకటి, రెండు మాటలు మనవి చేయవలసి ఉన్నది. Non-Gazetted Officer ల గురించిన వ్యవహారాలు ఎంత వివరంగా చర్చించబడ్డాయో అవన్నీ మీకు కూడ తెలుసు. నేను తిరిగి ఆ చర్చలోకి పోదలచుకోలేదు. ఆ కమిటీ సమగ్రమైనది కాదని అనుకునే వాళ్ళల్లో నేను ఒకడిని. Experts కావాలని నేను అనేక సార్లు వాదించాను Cabinet Committee యో, Cabinet Sub-Committee యో చేయడం కాదు. దురదృష్టవశాత్తు గవర్నరుగారి address లో కూడ జరిగిపోయిన పాతకథనే ప్రస్తావించారు, కాని మాకు మాత్రం అది మంచి taste గా కనబడడం లేదు. బ్రహ్మానంద రెడ్డి గారికి, పుచ్చలపల్లి సుందరయ్య గారికి ఈ విధంగా ప్రత్యేకంగా పేర్లు పెట్టి ఎందుకు అభినందనలు చెప్పవలసివచ్చిందో అందరికీ తెలుసు. సుందరయ్య గారి argument ను ఈ విధంగా అర్థం చేసుకోవడం సరైన పద్ధతి కాదని అనేక సార్లు మనం చర్చించుకున్నాం. దురదృష్టవశాత్తు ఈ నాడు అసెంబ్లీలో సభ్యులుగా లేనటువంటి ఒక్క వల్లూరి బసవరాజు గారికి మాత్రం ఎందుకు అభినందనలు

చెప్పలేదో నాకు అర్థంకాకుండా ఉన్నది. ఆ కమిటీలో ఉన్న ముగ్గురిలో వారు కూడ ఉన్నారు. వారికి కూడ అభినందనలు పడేసిపోతే బాగుండేదేమో. నిజానికి యిదంతా పుచ్చలపల్లి సుందరయ్యగారి కథను బహిరంగంగా చెప్పడం తప్ప మరేమి కాదు. దానిపైన అనేక చర్చలు జరిగినాయి. ఆ వివరాలలోకి నేను పోదలంచుకో లేదు. Anomalies లేవు అన్నారు. మళ్ళీ anomalies ను పరిశీలించడానికి Cabinet Sub-committee ని వేశాము అన్నారు ఆ కమిటీ ఏమిచేసినదో యింకా బహిరంగం కాలేదు. కాని వారు ఒక నిర్ణయానికి వచ్చారు Loyalist లను బలపరచేందుకుగాను ఒక increment ను అధికంగా యిస్తామన్నారు. ఒకనాడు strike చేస్తే, ఆ strike కూడ సంతకాలు పెట్టి application లు యిచ్చి non-gazetted officers ను office లలోకి పోకుండా ఉండే ఉద్యమాన్ని చెడగొట్టడానికి గాను ఆ నాడు ఆంగ్లేయులు అవలంబించిన పద్ధతిని loyalist లకు increment ను అధికంగా బహుమానంగా యిస్తామని చెప్పే tendency ని reactionary tendency గా భావించి తీవ్రంగా ఖండించడానికి మీ అనుమతి కోరుతున్నాను. వివరాలు కొన్ని సేకరించడానికి ప్రయత్నం చేశాను. ఒక్కొక్క increment ఎక్కువ చేస్తే దానివల్ల ప్రభుత్వానికి ఎంత ఖర్చు అయ్యేది ఆ లెక్కలు యింకా పూర్తి కాలేదు. కావాలంటే ముఖ్య మంత్రి తమ ఆర్థిక department ను consult చేయవచ్చు. నూటికి తొంభై ఏడుగురు ఉన్న Telengana Non-Gazetted Officers Association ఒకటి ఉన్నది. వారు కూడ ఈ నాడు పప్పులో కాలు వేస్తూ, వ్యవహారాలు చేస్తున్నందుకు విచారపడుతున్నాను. ఈ ఒక్క గ్రేడు increment వల్ల ఒక సంవత్సరానికి షుమారు 75 లక్షల రూపాయలు Government కు ఖర్చు అవుతున్నట్లు కనబడుతున్నది. ఇది ఎందుకు యిస్తున్నారు? Public exchequer నుంచి ఈ విధంగా డబ్బు ఖర్చు పెట్టడం ధర్మమా అని అసెంబ్లీలో సవాల్ చేస్తున్నాను. ఈ విధంగా Public exchequer నుంచి 75 లక్షల రూపాయలు officer లకు యిస్తామంటే, వారు మాకు యివ్వవద్దని reso-lution చేశారు. అట్లా అంటారా? ఖబర్దార్ అని వారిని బెదిరించారు. దానిని Prime Minister's fund కు యిస్తామని చెప్పారు. దానికి A. G. వారు ఆక్షేపణలు, అభ్యంతరాలు తెలిపారు. నాకు తెలిసినంతవరకు అది యింకా ఏటూ తేలలేదు. Loyalist లకు ఈ విధంగా reward లు పద్ధతిని మానుకోవాలి. దానిని పరిదిద్దుకోవాలని నేను మనవి చేస్తున్నాను. Pay Committee వారి recommendations వల్ల మొత్తం 4½ కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతాయని అన్నారు. Different Non-Gazetted Officers Associ-ations ఉన్నాయి. వాళ్ళందరు వివరాలు సమీక్షించారు. ఇంకా వివరాలు తెలవకపోవచ్చు. సుందరయ్యగారు కమిటీలో ఉండినా అన్ని వివరాలు తెలు

సుకో లేనటువంటి పరిస్థితి ఉంటుంది. నాకు కూడ తెలును అనేక ప్రభుత్వ కమిటీలలో పనిచేస్తూ ఉంటే యిటువంటి యిబ్బందులు కలుగుతూ ఉంటాయి. 2½ కోట్లు మాత్రమే ఖర్చు అవుతుందని మేము అనుకుంటున్నాం. 4½ కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటుంటే ఆ వాడు కల్లూరు సుబ్బారావుగారో మరెవరో అయ్యుంటారో, రైతుల దగ్గర డబ్బు తీసుకొచ్చి వీరికి యివ్వవలసిన అవసరం లేదు అని చెప్పారు. ఈ 4½ కోట్ల రూపాయలలోను అందరికీ న్యాయం కలుగ జేయడానికి అవకాశాలు ఉన్నాయని మాత్రం మనవి చేస్తున్నాను. ఉదాహరణకు తెలంగాణా teachers association ఉన్నది. ఆ association లో మొత్తం తెలంగాణాలోని 23 వేల మంది teachers ఉన్నారు. ఆ 23 వేల మంది teachers లో సుమారు 4 వేల మంది teachers కు మాత్రమే దీని వల్ల లాభం కలుగుతుంది. ఈ 4 వేల మంది టీచర్లకు కలిసి యిందులో 4, 5 లక్షల మాత్రమే దొరుకుతుంది. Pay Committee వారు అధికం చేసినందువల్ల అదనంగా పెరుగుతుం దనుకున్నప్పుడు కూడ 23 వేల మంది teachers కు 40 లక్షల రూపాయలు అదనంగా రావలసి ఉన్నది. Teacher demand లో వారు కోరిన దానినిబట్టి ఎంత అదనంగా యివ్వవలసి ఉన్నదో లెక్కలనుబట్టి చూస్తే 15 లక్షలు అవుతుంది. కాని 5 లక్షలే యిచ్చారు. ఇంకొక 10 లక్షలు యిస్తే ఈ సమస్య మొత్తం పరిష్కారం కావడానికి వీలు ఉన్నది.

వీరు యిచ్చిన grade ల పద్ధతి కూడ చాల విచిత్రంగా ఉన్నది. చిన్న ఉద్యోగులకు immediate increment యిచ్చారు. Immediate increment యివ్వడంవల్ల చిన్న చిన్న ప్యూన్లకు 3 రూపాయలు, non-gazetted తాసిల్దారు gazetted తాసిల్దార్ అయిపోయి 50, 70 రూపాయలు immediate increment దొరుకుతుంది. చిన్న వారికి రెండు రూపాయలు, పెద్దవారికి 70 రూపాయలవరకు దొరికే Socialistic pattern ను ఈ Pay Committee వారు ఆలోచించారు అందుకునే experts ఉండాలని మేము కోరుతున్నాను. Experts ఉండి దేశకాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విషయాలను సేకరించి ఒక సమగ్రమైన report యిస్తే కొంచెం కష్టమైనా పాటించి non-gazetted officers ను ఒప్పుకోమని చెప్పడానికి మేము సిద్ధంగా ఉంటాము. కాని అట్లా లేనప్పుడు మేము చెప్పుతూ ఉంటే వాళ్ళను చెప్పగొట్టినవాళ్ళ మవుతాము. ప్రభుత్వ fund మా చేతిలో ఉన్నది కదా అని loyalist లకు 72 లక్షల రూపాయలు యిస్తున్నారు. ఇది wrong use. Patronage కొరకు ఉపయోగించే డబ్బు అని నేను మనవి చేస్తున్నాను. ఆ ఆలోచన ప్రభుత్వంమీద ఉంటుంది మామీద కాదు. చిన్న చిన్న non-gazetted Officers ల వ్యవహారాలను ఏ ధోరణిలో చేస్తున్నారో దీనినిబట్టి తెలుసుకోవచ్చును. ఇటువంటి విషయాలు అనేకం ఉన్నాయి. House rent allowance

తగ్గించారు. House rent allowance తగ్గించడంవల్ల Government కు అయ్యే ఖర్చులో 14 కోట్ల రూపాయలఖర్చు తగ్గుతుంది లక్షకు మించిన జనాభా కలిగిన పట్టణాలలో ఉండేవారికి 2 రూ॥ల నుండి 8 రూపాయలవరకు, 4 రూపాయలనుండి 10 రూపాయలవరకు పెంచారు ఈ compensatory allowance ఆంధ్రప్రదేశ్ లోని 6 పట్టణాలలో మాత్రమే యివ్వడానికి సాధ్యం అవుతుంది. దానివల్ల లాభంలేదు. ఒక ప్రక్క 14 crores saving చేస్తూ, యింకో ప్రక్క 4½ కోట్ల వరకు ఖర్చు పెరుగుతుందని చెపుతున్నారు. ఇప్పటికైన నేను ప్రభుత్వంవారికి సవినయంగా మనవిచేసే సలహా ఒక్కటే. ప్రభుత్వం 4½ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి తయారుగా ఉన్నప్పుడు అది న్యాయంగా అందరికీ దొరికేటట్లు, బీదలకు అదనంగా దొరికేటట్లు చేయాలి Central Pay Committee వారు కూడ యిదే సూత్రాన్ని దృష్టిలో పెట్టుకుని చేస్తున్నట్లుగా పత్రికలలో వచ్చే వార్తలను బట్టి తెలుస్తున్నది. వాళ్ళు చిన్న ఉద్యోగులకు అదనంగా జీతాలు దొరికి, పెద్దవాళ్ళకు తక్కువ లాభాలు కలిగేటట్లు చేయాలనీ, వీలైనంతవరకు సమగ్రంగా అందరికి న్యాయం కలుగేటట్లు చేస్తున్నారు. కాబట్టి ఇక్కడి Pay Committee వారి దృష్టిలోకూడ ఈ ధోరణే ఉండాలని నేను కోరుతున్నాను. ఇంకా అనేక కేటగిరీలు వున్నాయి ఉదాహరణకు ఒకచిన్న కేటగిరీ గురించి మనవిచేస్తాను. పూర్వం హైదరాబాదు ప్రభుత్వములో first grade stenographers గా వున్న పది, పన్నెండుమందిని సూపరింటెండెంట్స్ తో equate చేయడం కొరకు యీ రాష్ట్రప్రభుత్వం ఒప్పుకున్నది, వారి మెమొరాండముప్రకారం వారిని ఆ విధంగా చేస్తేనే 200-400 grade వారికి ఉంటుంది. ఇంకొక 10, 12 మంది అలాంటివారు వున్నారు. ప్రభుత్వం వారికి న్యాయం జరిగేట్లు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, నాకు యింకొక 10 నిమిషాలవరకు అవకాశమిస్తే రెండు, మూడు ముఖ్య విషయాలు మనవిచేస్తాను. Governors Institution అవసరమా, అనవసరమా, అనే విషయం మన రాష్ట్రమునకుగాని, మన రాష్ట్ర శాసన సభకుగాని సంబంధించింది కాదు. వారు చెబుతున్నారు, మనం వింటున్నాం. అయితే రాష్ట్రంలో గవర్నరుకు కొన్ని ముఖ్యమైన బాధ్యతలు ఉన్నాయి. వెనక ఒకసారి నేను ఆ మాట చెప్పాను. రాష్ట్రగవర్నరు ఛాన్సిలర్ గా independent గా వ్యవహరిస్తాడా ? లేక రాష్ట్రప్రభుత్వం కలుగజేసుకుంటుందా? ఆయన రాష్ట్రప్రభుత్వం యొక్క సలహాపై చేస్తాడా ? నేను యీ సంగతిని యూనివర్సిటీ బిల్లుపై చర్చ సందర్భంలో ప్రశ్నరూపకంగా అడిగాను. నా అనుమానం ఏమంటే— ఛాన్సిలర్ గా, independent గా, అధికారం కలిగిన వ్యక్తిగా చేయకుండా రాష్ట్రప్రభుత్వం యొక్క advice కొరకు ఆధారపడే పరిస్థితి యూనివర్సిటీకి నష్టకరమైనది. ఇది ధర్మం కాదని మనవిచేస్తున్నాను.

లేకపోతే ముఖ్యమంత్రిగారిని ఛాన్సిలర్‌గా పెడితే వారిని ఎక్కడయినాసరే, ఏ విషయమైనా అడగవచ్చును కాని "అడగవద్దు. చెప్పేదంతా మేముచెబుతాం" అనే పరిస్థితి యూనివర్సిటీకి నష్టమని నేను ఆనాడు మనవి జేశాను. ఈనాడు ఆ విధంగా జరగడం లేదు అంటారా! University Act లో amendment ఏమిజరిగినది ? పర్యవసానమేమిటి ? ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సిలర్ నియామకం గురించి ఆందోళన వచ్చినపుడు యూనివర్సిటీ ఆక్టును amend చేస్తామని యిక్కడ ఉండే పెద్దమనుషులు ఏవైతే హామీలు యిచ్చారో—వీటి, పర్యవసానమేమైంది ! ఒక సంవత్సరంకాదు, ఆరునెలలుకాదు, అయిదు సంవత్సరాల కొరకు నియమించే పద్ధతి వచ్చింది. Syndicate నుండి యిద్దరిని nominate చేసి— Governor గారు, వైస్‌ఛాన్సిలర్‌గా nominate చేసి వారిని కూడా పెట్టారు. అంతేగాకుండా గవర్నరుగారు nominate చేసిన శ్రీ బాస్తాలీ మీర్జాగారు— వారెవరోగాదు— తొందరగా agitation లోకి పోయే వ్యక్తి కూడా కాదాయన. చాలా బాధ్యతగల వ్యక్తి. ఇతరరాష్ట్రాలలోను, పార్లమెంటులోను సభ్యుడుగా ఉన్నారు. కాంగ్రెసులో పనిచేసిన ఒక గొప్ప వ్యక్తి. Public Service Commission లో 5 సంవత్సరాలుగా సభ్యుడుగా ఉండిన అతను— ఆయన కమిటీ సభ్యుడుగా పెడితే...

Mr. Speaker: I think it is better to leave it out. ఎందుకంటె మళ్ళీ controversy రావడం మంచిదికాదు. It will affect other things. We are going on nicely with so many things. Don't put other things.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి: ఆ విషయం పత్రికలలో వచ్చింది. అధ్యక్షులవారు ఆ విషయాన్ని త్వరగా గుర్తు పట్టారు గనుక నేను దానిని గురించి వివరంగా చెప్పవలసిన అవసరం లేదు. వారు సెలవిచ్చిన ప్రకారం దానిని యింతటితో వదలి వేస్తున్నాను.

Vice-Chancellor నియామకంలో జరిగిన మార్పులవల్ల వచ్చు పరిణామాలు మేము ఆనాడు చెప్పినట్లు అక్షరాలా ఋజువు అయినది. ప్రో-ఛాన్సిలర్ రావడం— ప్రో-ఛాన్సిలర్‌కు ఏ విధమైన వ్యక్తి వచ్చారో, అదికూడా చూస్తుంటే బోధపడుతుంది. వ్యక్తిగతంగా వారిపైన నాకేమీ ద్వేషం లేదు. వ్యక్తిగతంగా వారు గౌరవనీయులు, పెద్దమనుషులు, స్నేహితులు కూడా కావచ్చు. అయినప్పటికి ప్రజల ప్రతినిధిగా వచ్చి నా బాధ్యతను నేను నెరవేర్చుచున్నానని మనవి చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో గవర్నరుకు మరొక బాధ్యతకూడా ఉంది. వారు Protector of the Regional Committee. ఈయన కేంద్ర ప్రభుత్వ

నికి ప్రతినిధిగా యిక్కడ ఉన్నారు. Regional Committee వారు చేసిన నిర్ణయాలు రాష్ట్రప్రభుత్వం అంగీకరించకపోతే— అందులో ఒక తమాషా— రాష్ట్రప్రభుత్వం యొక్క మంత్రులందరూ—ఒక్క ముఖ్యమంత్రి తప్ప, మీరు తప్ప— ఆంధ్రప్రాంతమునకు చెందిన మంత్రులకు ఓటింగ్ అధికారము లేదు. నాకు తెలుసు— మిగతా మంత్రు లందరికి ఓటింగు అధికారముంది. తెలంగాణా నుండి అయిదుగురు హేమా హేమీలైన మంత్రులున్నారు. చర్చలలో తర్కాలలో మమ్మలనందరినీ మాట్లాడలేకుండా చేసే శక్తిసామర్థ్యాలు చాతుర్యం గలవారు వారు. రీజియన్‌నల్ కమిటీ సమావేశమయే ముందు సమావేశమవుతుందని అందరికీ నోటీసులు ముందుగా పోతాయి Agenda కూడా పోతుంది. మరి అదేమిటో తెలియదు— ముందుగనైనా చర్చించుకునిరారు ఒక మంత్రి ఒకమాట అంటే మరొకమంత్రి మరొకవిధంగా చెబుతారు నిర్ణయాలన్నీ చేసినతరువాత కాబినెట్ అంతా కూర్చొని "కాదు" అంటుంది. అదే మొదట రీజియన్‌నల్ కమిటీలో చెబితే మేము అసలు ఆశలే పెట్టుకోము. ప్రజలేమో మేమేదో చేస్తున్నామని, వ్యవహారాలు బాగా సాగుతున్నాయని ఆశలు పెట్టుకుని సంతోషిస్తున్నారు. ఆశలు పెరిగిన తరువాత నిరాశ ఎస్తే ఏమి జరుగుతుందో నేను యిప్పుడు చెబితే నే నేదో బెదిరిస్తున్నానని ముఖ్యమంత్రిగారికి కోపం వస్తుందని నేను చెప్పడం లేదు. కాని అది అందరికీ తెలుసు సమయం వచ్చినప్పుడు వారు ఎట్లా ముందుగా చెప్ప వలసి వస్తుందో అలాగే మేము కూడా చెబుతామని మనవి చేస్తున్నాను.

Regional Committee Protector గా నున్న గవర్నరుగారు ఏమి చేస్తున్నారు ? అభిప్రాయ భేదాలు వచ్చినప్పుడు గవర్నరుగారు individual గా independant గా శ్రద్ధ చేశారని ఆరోపణ చేయడానికి నావద్ద వివరాలు లేవు. Engineering College విషయం ఏమి జరిగిందో యింత వరకు మాకు information రాలేదు. ఇంకా కొన్ని reports వారు అంగీక రించలేదని అప్పుడే ఆఫీసుకు information వచ్చింది కొన్ని సమస్యలల్లో కూడ తయారైనవని తెలుస్తున్నది. మొత్తానికి Regional Committee Protector గా గవర్నరుగారు తన వ్యవహారాలు సరిగా చేయడంలేదని చెప్పడానికి నేను బాధపడుతున్నాను. దానివలన సామరస్యంగా పరిష్కారమయే విషయాలు కాకపోవడం, చాలా అన్యాయాలకు దారితీస్తుందని మనవి చేస్తున్నాను.

నిన్నగాక మొన్న కొత్తగా వచ్చిన ఒక సభ్యుడు ఈ తీర్మానాన్ని బల పరుస్తూ ఈ రీజియనల్ కమిటీ అభిప్రాయాన్ని narrow-minded గా వుందని చెప్పడానికి ధైర్యం చేయగలిగా డంటే-పాపం!- ఆయనపై నాకు జాలి కలుగుతున్నది. చరిత్ర తెలుసుకోనకుండా, విషయాలను యదార్థమైన హృద యంతో వివరంగా తెలుసుకొనే శక్తి లేకపోవడం వలననే అతనికి Regional

Committee వ్యవహారాలు narrow-minded గా కనబడ్డాయి. అవి వారి దృష్టిలోపం, అనుభవ లోపంతప్ప మరొకటి కాదని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను మొదటనే మనవి చేసినట్లుగా Regional Committee చర్చల యొక్క రికార్డులన్నీ ఈ House లో పెట్టించండి అప్పుడు ఆ సభ్యులందరు వాటిని చదువుకోడానికి అవకాశముంటుంది. మేము narrow-minded గా వ్యవహారాలు జరుపుతున్నామని చెప్పదలచుకుంటే మాత్రం మేము రీజియనల్ కమిటీ నుండి వదులుకోవలసిందనే చెప్పేపరిస్థితి వస్తుందని మాత్రం మీకు తెలియజేస్తున్నాను. మాకు యిటువంటి యిబ్బందులు వస్తున్నవి. మేము చేస్తున్న పనులు లాభించవు. ఈ పెద్దమనుషులతో మేము narrow-minded అని పిలుచుకొని రీజియనల్ కమిటీ సభ్యులమని చెప్పుకొనడానికి అసహ్యంగా వుంది. అందువలన మీరు యిందులో కలగజేసుకొని వివరాలు పరిశీలించి విషయాలు చర్చించుకొనడానికి అవకాశం కలుగజేస్తే, కొన్ని మార్గాలు కలుగజేయడానికి మీరు పూర్తిగా పూనుకోవాలని నేను వ్యక్తిగతంగా మీతో మనవి చేస్తున్నాను. Regional Committee Protector గారు మాకేమీ చేయడం లేదు. కనుక మీరైనా రక్షణ కలుగ జేయువలసిందిగా మిమ్ముల్ని మరొకసారి కోరుతున్నాను. ఇందులో మీకు మరొక బాధ్యతకూడ వుంది. విశాలాంధ్ర నిర్మాణమునకు మీరు చేసిన కృషి అమోఘమైనది. ఆ మంచి అంతా మీకు వస్తుంది. చెడ్డవస్తే కూడ మీకే వస్తుందని నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. పెద్దలుగా తమరు ఈ పూచీ తీసుకోవాలని నేను ఒక సాధారణ సభ్యునిగా తమకు మనవి చేస్తున్నాను అయితే యింకొక విషయంకూడా వుంది. నేను ఎన్ని మాట్లాడినా - "ఏమబ్బా! ఎప్పుడూ యివే మాట్లాడుతున్నావేమబ్బా. మీరు చెప్పుకోండబ్బా! నాలుగు రోజులు మాట్లాడండబ్బా. తరువాత పోతుందబ్బా!" (నవ్వులు) అనేధోరణి మంచిది కాదని మనవి చేస్తున్నాను. నేను మీతో విషయాలన్నీ సమగ్రంగా చెప్పదలచుకున్నాను. ఈనాడు ఏ సభ్యుడూ అలవెన్సులకొరకో, జీతాలకొరకో కక్కుర్తిపడి యిక్కడకు రాలేదనే విశ్వాసం నాకు వుంది. మేము వివరాలు పరిశీలించదలచుకున్నాం. ఆయాడిపార్టుమెంటులకు సంబంధించి కమిటీలను నియమించాలి మంత్రులకు మేము సలహాలు యివ్వడానికి ప్రయత్నిస్తాం. మేము చేసేది destructive criticism కాదు. రేపు కాకపోతే ఎల్లుండి-టిక్కెట్టుకో రాజ్యం చేస్తామనే ధీమాతోనే మేము యిక్కడ వున్నాం. ఎప్పటికీ ఈ రాష్ట్రంమీద దెబ్బకొట్టి, దుమ్ముకొట్టి irresponsibleగా వ్యవహారించ దలచుకోలేదు. దీనికి తోడ్పడడానికిగాను ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించి కొన్ని Standing Committees ను ఏర్పాటు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ సభ్యులందరూ వివరంగా విషయాలు తెలుసుకోదలచుకున్నారు. ముఖ్యమంత్రిగారికి సరియైన ఆలోచన చెప్పడానికి మేము ప్రయత్నిస్తున్నాం. వారు వినినా, వినకపోయినా, 'అబ్బా' అన్నా మేము మాత్రం చెప్ప

దానికి తప్పకుండా పూనుకుంటాం. అటువంటప్పుడు ఆధారం రూపకంగా చెబితే మాకుకూడ కొంత ధైర్యం వుంటుందనే వుద్దేశంతో ఈ విధమైన Committees ఏర్పాటు చేయవలసిందిగా నేను మీతో మనవి చేస్తున్నాను.

ఈ సందర్భములో మరొక ముఖ్యమైన సూచన చేయదలచుకున్నాను. Estimates committee వుంది- Non-official day అప్పుడు గాని, మిగతా రోజులలోగాని అప్పుడప్పుడు ఎక్కువ agenda లేదని మనం అనుకుంటుంటాం. అట్లా గాకుండా - అధ్యక్షా, Constitution లో అవకాశం లేక పోయినా దీనిని ప్రత్యేకంగా ఒక convention గా పెట్టుకుని ఈ Estimates committee, public accounts committee ల recommendations ఒక పూట శాసనసభలో చర్చించుకునే అవకాశం కలిగించే మార్గమేదైనా వుందేమో పరిశీలించవలసిందిగా మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

ఇంకా Industries, Housing కు సంబంధించి చెప్పవలసిన వివరాలు చాలా వున్నాయి. కాని మీరు కూర్చోమని చెప్పక పూర్వమే కూర్చుంటే మర్యాదగా వుంటుందనే వుద్దేశంతో నా ఉపన్యాసాన్ని యింతటితో ముగిస్తున్నాను.

Mr. Speaker: Thanks.

శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు : On a point of order, Sir.

ఇది వరకు వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ - కొంచెం దుడుకైన భాష వుపయోగించారు. అది సభా సాంప్రదాయానికి విరుద్ధం కాదని మీరు సెలవిస్తే మేము కూడా అటువంటి భాష వుపయోగించడానికి వీలువుంటుంది.

మిస్టర్ స్పీకర్ : మీరు యిద్దరూ సమానమైన భాషే వుపయోగించారు గనుక.

శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు : మేము వుపయోగించ లేదు. వారే వుపయోగించారు.

మిస్టర్ స్పీకర్ : అది అంతా మామూలుగా — —

శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు : అది మామూలు అయితే ఇక నుండి మేము కూడా వుపయోగించవచ్చును గదా!

మిస్టర్ స్పీకర్ : చూద్దాం, అప్పటి పరిస్థితినిబట్టి.

శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు : ఈ సందర్భములో వుపయోగించవచ్చు—

మిస్టర్ స్పీకర్ : అయి పోయింది. ఇంకా 'వుపయోగించవచ్చు' నేమిటి!

శ్రీ ఎన్. పి. చెంగల్రాయనాయుడు : ఆయన 'నాన్సెన్సు' అన్నారు. నేను కూడా "నాన్ సెన్సు" అనే మాట వాడవచ్చునా!

మిస్టర్ స్పీకర్ : అది యిప్పుడు చెప్పలేను. మీరు గట్టిగా వుపయోగిస్తే నేను కూర్చోమంటానేమో! యిప్పుడు చెప్పలేను.

**Sri Vandemataram Ramachandra Rao (Asafnagar)* : Mr. Speaker, Sir, I stand here to deliver what is traditionally called a maiden speech. Since the commencement of this session, I have been silently witnessing the deliberations here with a view to acclamatise myself with the atmosphere here. I cannot say that I have completely acclamatised myself with the atmosphere here, but to an extent, of course, I have become aware of the procedural rules of the Assembly. I have used the word 'acclamatised' deliberately because I have crashed into your midst for the first time.

Sir, as the House knows I come from an urban constituency. This does not, however, mean that I do not know or that I have no information about the conditions prevailing in the rural areas. Of course, I do not want to present a bleak picture of the situation prevailing there, but I can say—I can rather aver—that nobody belonging to any class or category is happy over the present rule. I may be accused of passing a very sweeping remark, but when I make a speech I must make a statement of fact. The people are not happy over the present rule. As we are seeing elsewhere—I do not want to refer to any State — it is not the majority in the Assembly that goes to help or support any Government; it also needs the support and the goodwill of the people. I am sorry that our Government, the Government of Andhra Pradesh, is blind to this naked truth.

Our Government is interested in giving the figures of expenditure in respect of the Five-year Plan programmes, but I fail to know why the progress of the various schemes is judged by quoting the amounts of expenditure. What actually is the progresss made after spending such colossal amounts, I do not find in the Governor 's Address. That is really surprising.

As I have already stated, none is happy under the present regime. On the food front, as Dr. Chenna Reddy had observed, we are facing a very difficult situation. The food prices are soaring high. There is discontent prevailing all over, particularly in the twin cities of Hyderabad and Secunderabad. Even in the Industrial field, I fear I have to tell the same tale with added vehemence. Neither the industrialists nor the industrial labour are happy. Committees are appointed to go into the conditions of the industrial labour, but time passes on, years roll on without anything substantial coming out of the reports. I do not want to refer here to the unhappy episode of the Hanumantha Rao Committtee. A Special Officer was appointed about 9 months after the decision was taken and he is yet to submit his report. So, as I said, neither the industrialist nor the industrial labour are happy under the present regime.

If we take the services, even there I have to relate the same tale. Had our Chief Minister been a little sympathetic towards the services and allowed the delegation of the N. G. Os. to meet him, all the unpleasantness could probably have been averted. Just now Dr. Chenna Reddy had referred to the fact that the loyalists were promised an increment. I may tell the Chief Minister and his colleagues in the Government that this kind of divide and rule is not going to help them in the long run. I am glad that the N. G. Os. have flatly refused to receive that increment. It is really a sign of their solidarity. I may tell them that it is through solidarity alone that they can vindicate their rights that they can get something.

I would have been very glad if the N. G. Os. actually got something, but as I see the Government is motivated with a desire to divide the N.G Os. As such it is not a welcome gesture, but it is something which will ultimately react on the Government itself. I do hope the N. G. Os. would remain united and that they would not be carried away by such baits.

Here, I am reminded of one thing, a promise made just on the eve of the elections in the Asafnagar constituency. That promise was made by a leader of the ruling party. I do not want to mention the name of the leader, but a promise has been made that a crore of rupees has been set apart for providing employment to the Muslim masses. I ask the Chief Minister—I am told that he has just now left the House but I hope his colleagues would convey this to him—whether it was merely an election stunt or a real promise....

Mr. Speaker: The Member should not talk about election matters or 'election stunts' especially when he is not prepared to name the person concerned. The hon. Member should not refer to election speeches.

Sri Vandermataram Ramchandra Rao: As the Speaker has advised me not refer to election speeches or 'election stunts', I do not want to say anything about the promise referred to by me. I would simply like to reiterate that the conditions in Andhra Pradesh are not happy and that the members of the party in power should not think that just because they have absolute majority in the Assembly they can do eveything. I would request the Chief Minister in so far as the N.G.Os. are concerned to be very sympathetic to them and, as has been our experience, not to be arrogant to them. I hope that my piece of advice would certainly be heard by the Chief Minister.

I thank you, Mr. Speaker, for having given me this opportunity of speaking on the Governor's Address.

Thank you.

శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం : (చిలంచెర్ల) : అధ్యక్షా, ఈతడవ గవర్నరు గారి సందేశం, అందులోని అంశాలు, పోకడ మునుపటికన్న చాలా promising గా ఉందని నేను అనుకుంటున్నాను. ఏ విషయం తీసుకొని చూచినా సమస్యలను సరిగ్గా అర్థం చేసుకుని వాటిని పరిష్కరించే యత్నంలో మనం పోతున్నామనే విశ్వాసం నాకు కనబడుతోంది. మరొక మాట కూడ చెప్పక తప్పదు. మనం ఎంత చేసినా ఇంకా మంచిగా చేసుకునే అవకాశం దానికి అవసరమైన సలహాలు ఎక్కడ నుంచి ఎప్పుడు వచ్చినా స్వీకరించడంవల్ల లాభమే ఉంటుంది కాని నష్టంలేదు. ద్వితీయ ప్రణాళికలో జరుగుతున్న ఖర్చును గురించి గవర్నరుగారు చెప్పారు. ఒక సంగతి నేను చెప్పవలసి ఉన్నది. తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ ఖర్చు పెడుతున్న మాట నిజం; మునపటికన్న progressive గా figures ఉన్నమాట నిజమే. ఇందులో భేదాభిప్రాయం లేదు. ప్రణాళిక క్రింద జరిగే ఖర్చును గురించి అంకెలను ఇచ్చినపుడు, హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు సంబంధించిన ఖర్చును వేరుగాను, మిగతా తెలంగాణా ప్రాంతంలోను ఆంధ్ర ప్రాంతంలోను జరుగుతున్న ఖర్చును వేరు వేరుగాను చూపిన యెడల ఎక్కువ తోడ్పడుతుందని నా అభిప్రాయము. హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలు ఒక్క తెలంగాణాకు మాత్రమే చెందినవనే భావం ఉండకూడదు. అది విశాలాంధ్రను నిర్మించుకొన్న ఉద్దేశానికి, హైదరాబాదు విశాలాంధ్రకు రాజధాని అనే భావానికి భిన్నంగా ఉంటుంది. ఖర్చు మొత్తాలను చూపించినపుడు తెలంగాణాకు ఇచ్చిన అంకెలలో హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో అయ్యే ఖర్చును కూడా కలుపుతున్నారనే అనుమానం నాకు ఉంది. అట్లా చేస్తున్నట్లయితే అది సక్రమమైన attitude కాదు.

కొన్ని కొన్ని స్కూల్సును ప్రభుత్వం తీసుకోవడం జరుగుతున్నది ప్రయివేటు సంస్థలలో ఉండే ఉపాధ్యాయులను అట్టి సందర్భాలలో absorb చేస్తున్నారనే వింటున్నాము, కాని కొన్ని సందర్భాలలో అర్హతలులేని కారణంచేత కొంత మందిని absorb చేయడం లేదు. 5-10 సంవత్సరాల అనుభవం ఉన్న కొంత మందిని, ముఖ్యంగా స్త్రీలను, మెట్రిక్యులేషన్ ప్యాసు కాలేదనే కారణంచేత తీసివేస్తున్నారని నాదృష్టికి వచ్చింది ఇందువల్ల కొన్ని చిక్కులు కలుగుతున్నాయి కనీసం స్త్రీలు, backward classes విషయాన్ని అయినా special గా consider చేసి వారిని absorb చేసే పద్ధతి ఉండాలి ఒక ప్రయివేటు సంస్థను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నపుడు వాటి assets and liabilities కు ఏ విధంగా బాధ్యత వహిస్తున్నదో అదే విధంగా ఉన్న staff ను full గా తీసుకోవడం in principle మంచిదని నా అభిప్రాయము. అంత దూరం వెళ్ళలేక పోయినా కనీసం ఇంత దూరమైనా వెళ్ళాలని నేను కోరుతున్నాను.

వైద్యానికి సంబంధించిన విషయాలలో ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన శ్రద్ధ ఉన్నది. నాకు తెలిసినంత వరకు విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్, వైద్యం — ఇవి

వారికి ప్రత్యేకమైన hobby గా ఉన్నట్లు కనబడుతుంది. వరంగల్, కాకినాడ సాంకేతిక కళాశాలల విషయమై వారు చేసిన కృషి ఫలితంగా నేను ఈ నిర్ణయానికి వచ్చాను ప్రత్యేకించి అలోపతీ వైద్యమునకు సంబంధించే ఎక్కువ కృషి జరిగినట్లు కనిపిస్తున్నది. Medical Education Societies అనే పేరుతో వరంగల్ లోను కాకినాడలోను ఏ 5 లక్షలో 10 లక్షలో వసూలు చేయడం జరుగుతున్నది Conflicts లేనిచోట పరవాలేదు. ఎక్కడైనా ఆయుర్వేదంలోనో హోమియోపతిలోనో ఇదివరకే కాలేజీలుండి వాటికి కొంత పేరు ప్రతిష్ఠలున్న సందర్భాలలో అలోపతీకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామనే feeling వారికి కలిగించిన వారమవుతాము. అటువంటి feeling రాకూడదు. జిల్లాకలెక్టర్లు chairmen గా ఉండి పనిచేసే medical education societies ఉన్నచోట ఎక్కడైనా ఆయుర్వేదం, హోమియోపతీ సంస్థలున్నట్లయితే వాటికి కూడా ఎంతో కొంత డబ్బు—grant-in-aid రూపములో కాని, contribution గా కాని ఇచ్చి—ప్రోత్సహించడం న్యాయం. వైద్యరంగంలో ఒక balanced feeling ను తీసుకురావలసిన అవసరం ఉంది. పూర్వపు హైదరాబాదు ప్రభుత్వ కాలంలో ప్రవేటు సంస్థలుగా ఉంటున్న-ఆయుర్వేదంలో కాని మిగతావి కాని-వాటిని నెమ్మదిగా తృతీయ ప్రణాళికలోనైనా ప్రభుత్వం తీసుకోడానికి కృషి చేయాలని అనుకుంటున్నాను.

వేతనాల కమిటీ గురించి కొంత మంది పెద్దలు మాట్లాడారు. ఆవిషయమై ఎక్కువగా చెప్పకపోయినా ఒక్క విషయం మాత్రం చెప్పాలి. 68 కోట్ల రూపాయల ఆదాయంలో 30 కోట్ల రూపాయిల వరకు Salaries and Pensions of services క్రింద ఖర్చు పెడుతున్నామని చెప్పారు ఈపరిస్థితి మనరాష్ట్రంలోనే ఉన్నదా, మిగతారాష్ట్రములలో కూడా ఉన్నదా; ఆదాయాలలో ఎంతెంత భాగం ఈ పద్దు క్రింద మిగతా రాష్ట్రాలలో ఖర్చు చేస్తున్నారనే విషయమై అంకెలను సేకరించాలని ప్రభుత్వాన్ని కోరుకున్నాను. ఇప్పటికీ కొన్ని anomalies ఉన్నాయి, వాటిని తొలగించడానికి ప్రయత్నం జరుగవలసిఉన్నది. అయినప్పటికి ఇపుడు మనం ఎంత దూరం పోయామో అంతకంటె broad-based గా వెళ్లే పరిస్థితిలేదని అభిప్రాయపడుతున్నాను- ఎన్. జి. వోలకు wrong hopes కలిగించే పరిస్థితిలో మాత్రం మనం లేమని అభిప్రాయపడుతున్నాను. అట్లా కలుగజేస్తే వారికి నష్టం కలుగజేయుటమే కాక మనం కూడ నష్టపోతాము.

ఇరిగేషన్ విషయంలో శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను గురించి గవర్నరుగారు ప్రస్తావించి ఉన్నారు. శ్రీశైలం ప్రాజెక్టువల్ల 2.43 లక్షల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, దీనివల్ల రాయలసీమకు చుట్టు ప్రక్కల ప్రాంతాలకు లాభం కలుగుతుందని, వ్యవసాయాభివృద్ధికికూడ ఇది ఉపయోగపడుతుందని,

చెప్పారు. ప్రాజెక్టులను తీసుకునే విషయంలో భేదాభిప్రాయాలుండకూడదు. రాత్రి నేను ఎందుకోసమో reference చేస్తుంటే ఖోస్లా కమిటీవారు శ్రీశైలం ప్రాజెక్టు కేవలం power project మాత్రమేనని irrigation project కాదని తమ రిపోర్టులో వ్రాసినట్లు జ్ఞాపకం వచ్చింది. అదే నిజమైతే ఖోస్లా కమిటీ రిపోర్టు విషయమై ప్రభుత్వానికి ఏమైనా వేరే అభిప్రాయం వచ్చినదా? ప్రభుత్వాభిప్రాయములో ఏమైనా మార్పు వచ్చినట్లయితే అందుకు సంబంధించిన వివరాలను ఈ సభవారి ఎదుట పెట్టవలసిన అవసరం ఉందని నేను అనుకుంటున్నాను. లేకపోతే నష్టానికి గురికావలసి ఉంటుంది. పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులలో ఏ ఒక్క దానిని తీసుకున్నా రెండవ దానిని వదలిపెట్టవలసిందే. రెండు power projects ఈ ప్రణాళికలో కాని మూడవ ప్రణాళికలోగాని మనకు వచ్చే అవకాశం లేదు. అందుచేత ఏదో ఒకటి మాత్రమే మనం తీసుకోవాలి. శ్రీశైలం ప్రాజెక్టును తీసుకోదలచిన యెడల, ఒకప్పుడు కేవలం power project మాత్రమేనని అనుకున్న శ్రీశైలం ప్రాజెక్టు ఇప్పుడు irrigation project కూడ ఎట్లా వదో; దీనికి సంబంధించిన technical aspects తెలియజేయవలసిఉంది. సిద్ధేశ్వరం dam height తగ్గించాలనే సూచన ఎవరు చేశారన్నను, అది ప్రభుత్వం దగ్గరకు వచ్చినా రాకపోయినా అది కనీసం public లో talk గా మాత్రం ఉంది. ఉంటే సిద్ధేశ్వరం dam height తగ్గించడానికిని శ్రీశైలంకి వచ్చే power కి సంబంధం యేమైనా ఉందా? Irrigation proportionate గా తగ్గుతుందా, పెరుగుతుందా, అనే అంశం కూడా స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. రెండు మూడు items యీ ప్రాజెక్టు విషయంలో చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. Clarification యివ్వకపోతే తొందరపడి ఏమందుకు పోయినవారము అవుతామేమో? Services విషయంలో ప్రభుత్వం కొంచెం ఆలస్యముగానైనా సమస్యలను solve చేసినదని నేను అనుకుంటున్నాను. అనేక items అందరు refer చేసినట్లుగానే నేను కూడా refer చేయడం జరిగింది. అనేకసార్లు నేను concerned Ministers తో మాట్లాడడము కూడ జరిగింది. కొన్నిటికి జవాబులు కూడా వచ్చాయి. S. A. C. Committees ఉన్నాయి, Central Advisory Committees ఉన్నాయి. వాళ్ళ యొక్క కార్యక్రమాలున్నాయి. దానినిబట్టి కూడా కొన్ని సమస్యలు పరిష్కారమైనాయి. ఎన్ని పరిష్కారమైనప్పటికీ ఒక్క అంగంలో మాత్రం గవర్నమెంటువారితో నేను ఏకీభవించలేక పోతున్నాను. అది ఆంధ్ర - తెలంగాణా - ఆంధ్ర రూలు (A-T-A Rule) అని సాధారణముగా వ్యవహరించబడుతుంది. ఇది Reverted probationers అయిన ఆంధ్రులను absorb చేసుకోడానికి పెట్టబడింది. ఈ రూలు శ్రీ పంత్‌గారు మున్నగు కాంగ్రెసు పెద్దలు in principle చెప్పిన Regional reservation పద్ధతికి వ్యతిరేకమని నేను చెబుతున్నాను. నేను

పెద్దలతో మాట్లాడినప్పుడు Regional Reservation కి ఏ విధంగా కూడా ఒప్పుకోము అన్నారు Regional Reservation ఏ ratio లో ఉంటుందీ అనేది వేరే విషయం. 2:1 అయినా 3:2 అయినా పెట్టుకోనీయండి. కాని ఆంధ్ర తెలంగాణా - ఆంధ్ర అనే ప్రశ్న వచ్చినప్పుడు అసలు ఆ పరిభాషే తప్పు. తెలంగాణా, ఆంధ్ర అని రావలసినది. వచ్చిన తరువాత 2 1 అనే మాట రావడం పరోక్షంగా A.T.A. Rule implementation Regional Reservation కి దారి చేసినదే అవుతుంది. అంతేకాకుండా దీనిలో వారు కొంత నష్టపడేటట్లున్నారు. Government of India వారు మొట్ట మొదట 27-3-57 తేదీన యిచ్చిన circular కిది భిన్నంఅవుతుంది. Government of India Officer శ్రీ రామానుజాచారిగారు వచ్చినప్పటికీ వారు దీనిని అంగీకరించారని చెప్పుకునే పరిస్థితిలో నేను లేను. నేను యీ సమస్యలపై వారికి వ్రాయడం జరిగింది. నాకు తెలిసినంతవరకు వారు కూడా దీనికి అనుకూలంగా లేరు ఆంధ్రులకు దీనిలో అన్యాయం జరుగుతుందనుకోవడం కూడ చాలా పొరపాటు. ఎందుచేతనంటే probationers కి ఏ రాష్ట్రంలోనూ protection యివ్వబడలేదు. ఇక్కడ మరో రూపములో ఆంధ్రరాష్ట్రములో యిస్తే అది deviation from the normal rule of Government of India. అవుతుంది. ఇది కొంచెం దూరం పోతుంది. అసలిది యింత దూరం రాదని నేను అనుకున్నాను. ఇది మిగతా సమస్యలు ఎట్లా పరిష్కారం అయ్యాయో అట్లాగనే పరిష్కారము అవుతుందనుకున్నాను. కాని దురదృష్టం. యిటీవల G. A. D. నుంచి మళ్ళీ ఒక letter వచ్చింది. "In consultation with the Government of Andhra we have come to the conclusion that the Andhra Government..." మళ్ళీ అదే stand తీసుకుంటున్నది. అంటే నాకు యిప్పటికీ అర్థం కావడం లేదు. Government of India 27-3-57 తేదీన యిచ్చిన circular లేమిచేయదలచుకున్నారు? Government of India వారు regional reservation ను in principle ఒప్పుకున్నప్పుడు పరోక్షముగా ఆ ఫలితాలను తీసుకురావడానికి ఎంతవరకు party గా ఉండగలరు అనే అనుమానం నాకున్నది. అయినా ముఖ్యమంత్రిగారు మిగతా విషయాలను consider చేసినట్లుగానే దీనిని కూడా మళ్ళీ consider చేస్తారనే గట్టి నమ్మకం నాకు యిప్పటికీ ఉంది. దీని విషయం కొంత శ్రద్ధ తీసుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. ఇది services కి అనుకూలంగా జరిగితే ఏవో individual cases లో తప్ప మిగతావి చెప్పుకోదగ్గ services విషయంలో problems ఉండవని నా నమ్మకం. గవర్నరుగారి ప్రసంగమునకు ధన్యవాదాలు తెలిపే తీర్మానమును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సుదర్శనరావు (పాల్వంచ) : అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసము చాలా realistic గా ఉన్నది. దీనిని గురించి శ్రీ కల్లూరి సుబ్బారావుగారు ప్రవేశపెట్టిన అభినందన తీర్మానమును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తున్నాను. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రభుత్వం వీలయినంతవరకు సక్రమంగానే చేస్తున్నది. కొన్ని విషయాలలో ప్రభుత్వాధికారుల వలన జరిగే పొరపాట్లుంటే వాటిని సవరించుకొనవలసిన అవసరం ఉందనుకుంటాను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యముగా వ్యవసాయక ప్రాంతం. ఎక్కువగా ధాన్యం పండించే ప్రాంతం. మనకు మంచి భూములున్నవి. తెలివిగల రైతులున్నారు. సక్రమమైన పంటలు పండించ గలుగుతున్నారు. దానితోపాటు మన ప్రాంతాన్ని పారిశ్రామికపరంగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉందనుకుంటాను. ముఖ్యమంత్రిగారు పరిశ్రమల portfolio ను తీసుకోవడంవల్ల దానికి తప్పని సరిగా ఎక్కువ శ్రద్ధ చూపుతారని ఆశించవచ్చు. మన ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకుంటే మన రాష్ట్రం property చాలా పెరగడానికి అవకాశం ఉంటుంది. మొదటి పంచవర్ష ప్రణాళికలోగాని రెండవ పంచవర్ష ప్రణాళికలోగాని ఎరువుల ఫ్యాక్టరీ తప్ప దక్షిణ ప్రాంతానికి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కి ఒక్క పెద్ద పరిశ్రమ అయినా వచ్చిన పాపాన పోలేదు. మన ప్రభుత్వం వారు దానికి అవసరమైన ఒత్తిడిని కేంద్ర ప్రభుత్వంపై తీసుకురావాలి. దక్షిణ భారతంలో ఆంధ్రప్రదేశ్ చాలా ముఖ్యమైన ప్రాంతంలో ఉంది. దీని geographical location కేంద్ర ప్రభుత్వంచేత గుర్తింపచేయాలి. ఇక్కడ minerals, coal ఉన్నాయి. దానిని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తే ఉత్తర దేశానికీ దక్షిణదేశానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అందుచేత మన రాష్ట్రానికి priority యివ్వవలసిన అవసరాన్ని కేంద్రప్రభుత్వముచేత గుర్తింపచేయాలి. హైదరాబాదు ప్రభుత్వం ఉన్నకాలంలో Industrial Trust Fund ద్వారా Bodhan Sugar Factory, Sirpur Paper Mill, Sirsilk, రామగుండం Thermal Power Station, అజంజాహి మిల్లులు, కొత్తగూడెంలో collieries అభివృద్ధి జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత యీ ప్రాంతంలో ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. దీనిని గురించి శ్రద్ధ తీసుకోవలసి ఉన్నది. అవసరం అయితే private capital ఎట్లా invite చేయాలో, కేంద్రప్రభుత్వం దగ్గరనుండి ఎట్లా aid తీసుకోవాలో ఆలోచించి పరిశ్రమలను స్థాపించడానికి ప్రయత్నించాలి. హైదరాబాదు, సికిందరాబాదు నగరములలోను, వరంగల్లు, బెజవాడ, కర్నూలు వంటి పట్టణాలలోను Housing problem ఉందనుకుంటాను. ఇళ్ళ సమస్య చాలా తీవ్రమైనది. హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో ఎన్నాళ్ళనుంచి waiting list లో ఉన్నప్పటికీ ఇళ్ళు దొరకడం లేదు. Low Income Group Houses కట్టినప్పటికీ సమస్య

పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది రాను రాను బొంబాయి నగరములోని యిండ్ల సమస్య మాదిరిగా మన హైదరాబాదులోని యిండ్ల సమస్య తయారవుతుందేమో ననిపిస్తున్నది. బొంబాయి, కలకత్తా వంటి పట్టణాలతో సమానమైన జనసంఖ్య కలిగి ప్రాధాన్యం గలిగిన పట్టణం హైదరాబాదు పట్టణం. అందుచేత మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వముతో మాటలాడి అవసరమైన సహాకారాన్ని తీసుకుని ఇండ్ల సమస్యను పరిష్కారం చేయడం అవసరం. దీనిని ప్రారంభ దశలోనే పరిష్కరించకపోతే ముందు ముందు చిక్కులు రావచ్చు దీనిని కేంద్రప్రభుత్వముచేత గుర్తింపచేసి త్వరలో పరిష్కారం చేయడానికి పూనుకోవలసిన అవసరం ఉందనుకుంటాను.

P. W. D., Irrigation మరియు Electricity శాఖలలో మన ప్రభుత్వపు కృషి ప్రశంసనీయమైనది. Medium Minor Projects ఎన్నో జరుగుతున్నవి. Electricity చాల గ్రామాలకు యిచ్చారు. కేవలము Streets లో దీపాలు వెలిగించడమే కాకుండా agricultural purposes కి యీ electricity ని supply చేయవలసి ఉన్నది. కొత్తగూడెములో ఒక power house ఉంది. ఈ power ను collieries వారు maintain చేస్తున్నారు చుట్టుప్రక్కలనున్న రైతులు motors పెట్టి తమ వ్యవసాయాన్ని ఈ power ద్వారా వృద్ధి చేసుకొంటామన్నపుడు collieries వారు distributing authority తమకు లేదని చెప్పారు. ప్రభుత్వము ఈ power house ను తీసుకొని ఈ collieries కి, వ్యవసాయమునకు ఉపయోగపడేటట్లు రైతులకు సరఫరా చేయాలి. ప్రభుత్వానికి collieries లో ఎంత interest ఉందో రైతులన్నా అంత interest ఉంది. Breached tanks మొదలగునవి జరిగినపుడు ఆయకట్టుదారులకు వాటిని బాగుచేసుకొనుటకు యిస్తున్నామనేది అందరికి తెలిసినదేకాని contractor దొరకనిచోట ఆయకట్టుదారులకు యివ్వడము ఉత్పన్నమవుతోందేమోనని అనిపిస్తుంది. ఆయకట్టుదారులు దానిని తమ పనిగా తీసుకొని శ్రద్ధగా బాగుచేసుకొంటారు కనుక మొదట ఆయకట్టుదారులకు యివ్వాలి. వారులేనిచోట్ల contractors కి యివ్వాలి అని మనవి చేస్తున్నాను. Professional colleges లో చాల restricted seats ఉండడముచేత విద్యార్థులు తిప్పలుపడి చదువుకొంటున్నారు డాక్టరుగానో యింజనీరుగానో తయారైన తరువాత వారు మరొక దేశానికి వెళ్ళిపోవడము జరుగుతోంది. వీలైతే దీని మీద restrictions పెట్టి ఇక్కడ పరీక్ష ప్యాసుఅయినవారు వారి talents చూపించుటకొరకు ఇక్కడ 10 సంవత్సరములు పని చేయవలయునని నియమమువుంచాలి, ఇతర దేశాల్లో ఆవిధముగా వుందని నేను విన్నాను B.A., M.A. అను చదువు కొన్న వారిని తయారు చేసిన చాలదు అని ప్రభుత్వము గుర్తించింది. అందుచేతనే professional colleges ను ఎక్కువగా పెట్టడము జరుగుతోంది. ఇక ఈ

సమస్య నాకు అర్థము కాకుండా వుంది. N.G.O.లు చాలఅవస్థలు పడుతున్నారు. పంతుళ్ల పరిస్థితి మరీ అయోమయముగా వుంది. వారు future generation ను తయారు చేయువారు. వారిమీద పెద్ద బాధ్యతలు వున్నాయని రాధాకృష్ణ పండితులు మొదలు అందరు గుర్తిస్తున్నదే. మొత్తము 65 కోట్లలో 30 కోట్లు ప్రభుత్వోద్యోగులకే ఖర్చుపెడుతున్నట్లు కనపడుతున్నది. ప్రభుత్వపు ఉద్యోగులు ఎక్కువ అవుతున్నారా లేక అంతమంది అవసరములేక పోతున్నారా? వీరికి ఇంక 50 కోట్లవరకు పెంచితే మిగిలిన సమస్యలు ఎట్లుతీరుతాయి? ఈ సమస్యలను దీర్ఘముగా ఆలోచించి ఒక judicious నిర్ణయమును తీసుకొని N.G.O. లకు సౌకర్యము కలుగ జేసేటట్లు ప్రయత్నించగలరని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా, ఒక గవర్నరుగారి కాలములో తమిళనాడుకు మన ప్రాంతాలను వదలుకొనడానికి వీలులేదంటే మరొక గవర్నరుగారి కాలములో వదలుకొన్నాము. కర్నూలులో త్రివేదిగారు యివ్వడానికి వీలులేదని అన్నారు. పెద్ద level లో మాట్లాడాలి అన్నారు. కాని ఈ గవర్నరుగారి కాలము వచ్చేటప్పటికి హారతి కర్పూరములాగ హరించిపోయింది. అక్కడకు వెడుతున్న ఆంధ్రులకు హృదయ పూర్వక సానుభూతిని తెలుపుతూ ఏనాటికైనా తిరిగి ఇక్కడకు రాగలిగే అవకాశము వుంటుందేమోనని ఆశిస్తాను.

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి : రాబోయే అరవవారికి కూడ స్వాగతము చెపితే బాగుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : రాబోయే అరవ మిత్రులకు స్వాగతము చెపుతూ ఏ కోర్కె అయితే మన వారికి కోరుతున్నామో వారికి కూడ ఇక్కడ చేయడానికి హామీ యిస్తాము అని వాటి కొరకు నిలబడతామని చెపుతున్నాను. ఇక్కడ నుంచి మన శాసన సభ్యులు శ్రీరంగనాథ ముదలియార్ వెడుతున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : దొరైకణ్ణుకూడ పోతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మద్రాసు speech లో రెండూవున్నవి. ఒకసారి ఒకరు వెడతారని వుంది. మరొకసారి ఇద్దరు వెడతారని వుంది. కాని వెంకటామ్రిమణగారు రంగనాథ ముదలియార్ గారే వెడతారని చెప్పారు.

Sri N. Sanjeeva Reddy : I stand corrected.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : రంగనాథ ముదలియార్ గారు మన ఆంధ్రుల తరఫున నిలబడి మనవారి కోర్కెలను సాధించుట కొరకు పనిచేయగలరని కోరుతున్నాను. ఒక గవర్నరుగారు నాగార్జున సాగర్ ఇప్పుడప్పుడే కాదని

చెప్పారు. మనకు గవర్నర్ల బాధ ఎక్కువవుతు పోతున్నది. నాగార్జున సాగర్ ఎత్తు తగ్గించాలని మరొక గవర్నరు గాడ్గిల్ గారు చెప్పారు. ఎత్తు తగ్గించి ఆ ప్రాంతములో నీళ్ళులేకుండా చేయమన్నారు. శ్రీశైలము వద్ద ఎత్తు ఎక్కువచేసి ప్రక్కనున్న గ్రామాలను మునిగిపోయేటట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమము అర్థము కాకుండావుంది. మంత్రులకు ఏమి అవుతున్నదో తెలియకుండావుందని అనుకొంటాను. వారు కూడ ఆంధ్రులయొక్క **interest** పోకుండా కృషి చేయాలి. కృష్ణా-పెన్నార్ నీరు ఎప్పుడు వస్తుందా అని భక్తవత్సలంగారు కాపలా కాస్తున్నారా అని భయముగా వుంది. ముఖ్యమంత్రిగారు ఈ మధ్య **Engineering Conference** లో మాట్లాడుతూ, కృష్ణా, గోదావరి నీళ్ళు వృధాకాకుండా, అక్కడకు తీసుకొనిపోయే **engineering skill** ఏదయినా వుందేమో ఆలోచించమన్నపుడు నాకు కొంచెము భయము కలిగినది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : **I would like to correct it.** కృష్ణా అనలేదు. గోదావరి నీరు అన్నాను. అదయినా, శబరి గోదావరితో కలిసిన తరువాత అని అన్నాను. గోదావరి అని స్పష్టముగా చెప్పాను. కృష్ణా అని వారు చేర్చితే ఎట్లా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : గోదావరి నీరు సభాపతి తమిళనాడుకు పోలేదు. కృష్ణ మీదుగానే పోవాలి కొత్త నీరు వచ్చి పాతనీరును కొట్టుకుపోయిందన్నట్లు కృష్ణ మీదుగానే పోవాలి. మీరు చెప్పలేదు కాని దాని **sequence** చెప్తున్నాను. ఈ పరిస్థితులలో ఏమి జరుగుతుందో తెలియకుండా వుంది. ఇది పరిష్కారము అయ్యేవరకు ఆంధ్రులెవ్వరు నిద్రపోరు. మన రాష్ట్రానికి ఒప్పచెప్పబడిన గోదావరి, కృష్ణానదుల నీరు **maximum utilisation** కావలసినదే. దీనిని వ్యతిరేకిస్తే ఆంధ్రులంతా ఏకత్రాటిగా ప్రతిఘటిస్తారని గాడ్గిల్ గారికి, ఖోస్లా గారికి హెచ్చరిక చేస్తున్నాను. **Planning** వచ్చిన తరువాత రాష్ట్రస్వాతంత్ర్యము స్వీకరించబడింది. **Planning** డబ్బు ఇవ్వకమే కాకుండా పెత్తనము తీసుకొనడము మూలాన ఏపని చేయలేకుండా వున్నాము మనరాష్ట్ర మొత్తమునకు వున్న పెద్ద ప్రాజెక్టు నాగార్జున సాగర్. అది ఏమవుతోంది అంటే ఏనాటి అగ్రహారం ఆనాటి కండ్రికాయె, మా పని తీరెను ఏనాటి మాన్యమాయె. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అయిపోతుంది. డబ్బులో, కొలతలలో తగ్గుదలలోనికి పోతోంది. ఆంధ్ర రాష్ట్రములో ఆర్థికముగా కల్లోలముగావుంది. పొగాకు అమ్ముడు పోయినట్లయితే కేంద్రానికి పన్నుగా 4½ కోట్లు వస్తోంది. 60 మిలియనుల పౌనుల పొగాకు గుంటూరు, కృష్ణాజిల్లాలలోనే పండుతుంది. వున్న పరిస్థితి మన మంత్రిగారు చెప్పారు. మన పొగాకును ఇతర దేశాలకు అమ్మకంచేసే ప్రయత్నము చేయాలి. ఇతర దేశాల్లో మన **High Commissioners, Ambassadors** వున్నారు. ఈ విషయములో కాంగ్రెసు ప్రభుత్వము మీద వత్తిడి తీసుకొని రావాలని కోరుతున్నాను.

ఈ సందర్భంలో ఐ.ఎల్.టి.డి. కంపెనీ తలవిరుసుగా వ్యవహరిస్తున్నది. దానికి సమాధానం చెప్పగలిగేంతవరకు ఇక్కడి పొగాకు వ్యాపారస్తులు గాని, మనంగాని వుండడానికి అవకాశంలేదు కొత్త సిగరెట్ ఫ్యాక్టరీ పెడతామని చెప్పారు. పెట్టడం మంచిదే. కాని కన్సమ్షన్ అవుతుందా అని నాకు అనుమానం వుంది ఈ సంగతి విని ఐ ఎల్. టి. డి కంపెనీ వారు." ఇంతకన్నా పొగాకు కన్సమ్షన్ జరగదు ఇప్పటికే మార్జినం జరుగుతున్నది. ఇంతకంటే ఎక్కువ మీరు భరించలేరు" అని చెబుతున్నారు. దానికోసం పొగాకు పంటను తగ్గించాల్సి వస్తే ఆ పరియాలకు నాగార్జున సాగరం నుండిగాని, లేదా కృష్ణాహైలెవెల్ కాలువనుండి కాని నీరు ఇస్తామని వాగ్దానం చెయ్యకుండా ఉంటే ప్రమాదానికి దారి తీస్తుంది. కాబట్టి కృష్ణాహైలెవెల్ కాలువను తీసుకోవాలి.

ఇక ఎన్. జి. జి. వోస్ సమస్య వున్నది. ఇది ఒక చాణుక్య పద్ధతిలో జరుగుతున్నది వాకిట్లో కావలా లేకుండావున్న తహసిల్దార్ల నందరినీ మరల ఎన్. జి. ఒస్. స్ట్రయిక్ చేస్తే కావలాగా వుండడానికి, వీరిని గెజిటెడ్ ఆఫీసర్లుగా చేశారు. తాము గెజిటెడ్ ఆఫీసర్లం అయ్యాముకదా అని సంతోషించారు. తీరా ఇంటికి వెళ్లేటప్పటికి అబ్బాయి జీతం పెరిగిందని తెలుసుకొనే టప్పటికి కొంప మునిగిందిరా అనుకొన్నారు? వీరిని గెజిటెడ్ ఆఫీసర్లుగా చేసినందువల్ల వచ్చే ప్రయోజన మేమిటో తెలియదు. వారిని ఆలా చేయటం మంచిదేకావచ్చు. కాని ట్రాన్స్ఫర్స్ మొదలైన విషయాల్లో చిక్కులు వస్తాయేమో ననుకొంటున్నాను. ఇకమీరు ఉద్యమంలో చేరారు. కనుక మీ క్షేమీలేదని టీచర్లతో అన్నారు. లాయిల్టీస్ ఇవ్వటం సంతోషమే. కాని అది బ్రేయర్స్ ఆఫ్ ది మూమెంట్కు మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వానికి అండగా వున్నారని భావించి వారికి ఇస్తే, వారు గర్వంగా దానిని ప్రధాన మంత్రి నిధికి అప్పజెప్పారు. దీనివల్ల కలిగే లాభం వున్నతవర్గాలకే వుందికాని క్రింది వర్గాలకులేదు. అందుచేత ఈ విషయాన్ని పునరాలోచించవలసి వుంది.

విద్యావిధానానికి సంబంధించి నంతవరకు మూడో పంచవర్ష ప్రణాళికలో పోస్ట్గ్రాడ్యుయేట్ కోర్సులను, హైయ్యర్ టెక్నికల్ కోర్సులను ఎక్కువ చేయాలని అనుకొంటున్నాను. అందుకు విశ్వవిద్యాలయాల సంఖ్య పెరగవలసి వుంది. రేపు రాబోయే ప్రణాళికలో గుంటూరులో ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రస్తుతం ఆ జిల్లాలో కాలేజీలు ఎక్కువగా వున్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయము వైస్ చాన్సిలరు కృష్ణాగారు కూడ వేరే ఏర్పాటు చేయవలసిందిగా చెప్పియున్నారు. ఈ పథకాన్ని మూడో పంచవర్ష ప్రణాళికలో అమలు చేయుటకు ప్రయత్నించాలని కోరుతున్నాను.

ప్రభుత్వం చేసే సమాజాభివృద్ధి కార్యక్రమములు చాలా వెనుకబడ్డాయని చెబుతున్నాను. రావాల్సిన డబ్బు రావడంలేదు. ఎక్కడ వక్కడ స్థంభించిందన్న పద్ధతిలో వుంది. కమ్యూనిటీ డెవలప్ మెంటులో ప్రోగ్రెస్ ఇంపీడ్ అయిపోయింది. ప్లానింగ్ లో వున్న ఇన్స్పిరేషన్ అంతాపోయి నడుం విరిగి పోయినట్లు వుందని చెప్పక తప్పదు. అంతే దానిని వద్దని నేను చెప్పటంలేదు. దానిలో ఇంపుటస్ క్రియేట్ చేసి ఎఫెక్టివ్ గా జరపాలనే నేను కోరుతున్నాను.

ఈ నాడు ప్రజాస్వామికం దెబ్బతినే పరిస్థితి వస్తున్నది. ఈ రోజుల్లో ఫెడరల్ కాన్స్టిట్యూషన్ యధాతథంగా అమలు జరుగుతూందా అనే భయం లేకపోలేదు. ఈ నాడు ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వము కేంద్రంలోని రూలింగ్ పార్టీకి సంబంధించిన ప్రభుత్వము అయినా ఈ ప్రభుత్వానికి కేంద్రానికి పోట్లాటలు వస్తూనే వున్నాయి, ఉదాహరణకు, నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డు సమస్య. ఈ బోర్డును రద్దుచేసి సెక్రటేరియట్ లో ఒక భాగంగా చేశామని మన ప్రభుత్వం చెబుతుంటే, అన్ని ప్రాజెక్టులలోనూ అలాగేవుంది కనుక దానిని మార్చటానికి వీల్లేదని వారు చెబుతున్నారు. రూలింగ్ పార్టీ ఒకటై వుండడంవల్ల ఆ వైరుధ్యం తేలలేదు. కాని ఫెడరల్ సిస్టమ్ లో ప్రావిన్షియల్ అటానమిలో — ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు పత్రికలో వచ్చింది. — — మాకు ఆఫీసర్లను వేసుకొనే అధికారం వున్నది. ఏ డిపార్టుమెంటును పెట్టుకోటానికైనా మాకు అధికారం వుంది. ఎవరు కేంద్రం కోరటానికి?" అన్నారు, ఇది రూలింగ్ పార్టీ కాకపోతే ఏమి జరుగుతున్నది? మనం చూస్తూనే వున్నాము. రూలింగ్ పార్టీలోనే 'విదిన్ ది పార్టీ' కొట్టుకొంటున్న పరిస్థితులు వస్తున్నాయి. బేసిక్ గా అనవసరమైన ఇంటర్ఫియరన్స్ ఇచ్చేసి ప్రావిన్షియల్ అటానమిని భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. కేంద్రప్రభుత్వ విధానం చూస్తే ఎకనమిక్ గా ప్లానింగ్ లో, పొలిటికల్ ఇంటర్ఫియరెన్స్ వుండడంవల్ల మనకు నష్టం వస్తున్నది. ఫెడరల్ స్ట్రక్చర్ ను సరిగా నడిపేందుకు ప్రజానీకం ప్రయత్నం చేయాలని, ఆ విధంగా డెమోక్రసీని అప్ హోల్డ్ చేయాలని కోరుతున్నాను. ఫైర్ బ్రిగేడ్ ఇల్లు తగలబడినట్లయితే ఆర్పి, మళ్లీ ఆ ఇంటిని వాడికి అప్పచెప్పుతుంది. కాని ఈ గవర్నర్లు తగులబడిన తరువాత దానిని తాము స్వాధీనపర్చుకొని తమదే నంటారు. — ఈ ప్రమాదాన్నుండి రక్షించవలసిన అవసరం వుంది కనుక, ఈ ప్రావిన్షియల్ అటానమిని రక్షించుకోనకపోతే మనం సంపాదించిన డెమోక్రసి స్థిరపడదు. ఈ ప్రభుత్వానికి, మన కేంద్రప్రభుత్వానికి వచ్చే వివాదాలలో ఏ విషయాలు

వున్నారయో, వాటిలోకి మమ్ములిన్నికూడా కాన్ఫిడెన్స్ లోనికి తీసికోమని, కోరుతున్నాము మేము ప్రభుత్వంవారిని అప్‌హోల్డ్ చేయటానికి సిద్ధంగా వున్నాము. కావున మమ్ముల్నికూడా బలపరచి ఫెడరల్ స్ట్రక్చర్‌లో వున్న ప్రొవిన్షియల్ అటానమిని. అమలుజరుపమని కోరుతున్నాను. దీనిని ఏ గవర్నమెంటు వస్తే వారే అమలు జరుపుతారు. కాని ఫెడరల్ స్ట్రక్చర్‌ను బ్రేక్ చేయకుండా వుండేందుకు ప్రయత్నించమని చెబుతున్నాను. ఈ గవర్నర్ల విధానం కొంత తగ్గితే మంచిదని, గవర్నర్ల స్పీచెస్‌కూడ తగ్గితే మంచిదనీ చెబుతూ వారికి అభినందనలు చెప్పలేనందుకు విచారపడుతూ ముగిస్తున్నాను.

శ్రీ కృష్ణమాచారి (సంగారెడ్డి-జనరల్) : అధ్యక్షా, గవర్నర్‌గారి ఉపన్యాసము విన్న తరువాత కొన్ని విషయాలపై మాట్లాడడం నా విధ్యుక్త ధర్మంగా భావిస్తున్నాను. నేను గవర్నమెంటును విమర్శించడానికి యీ ఉపన్యాసము చేయటం లేదు. కేవలం వారి పైగల గురుతర బాధ్యతలను జ్ఞాపకం చేయదలచుకొన్నాను. ఈ ప్లానింగ్ క్రింద అనేక పథకాలను వేయడం మనం చూస్తున్నాము. ఇవి మంచి స్థాయిలో వుండవచ్చు. కాని ఇవి ఆచరణలోనికి వెళ్ళేటప్పటికి, కార్యరూపం దాల్చేటప్పటికి, నిస్సారాలై పోతున్నాయి. విలువలేనివై పోతున్నాయి. మన ప్రణాళికలు మంచి కాగితాలలో, చక్కని బైండుదురూపంలో, మంచి స్థాయిలో ప్రచురింప బడుతున్నాయి. కాని అవి ప్రజానీకములోనికి, ప్రభుత్వ యంత్రాంగము లోనికి వెళ్ళేటప్పటికి విలువలేనివై, అర్థరహితములై పోతున్నాయని మాత్రం నేను చెబుతున్నాను.

జిల్లాలలో ప్రభుత్వ యంత్రాంగము ఉంటున్నది. అది పనిచేయు పద్ధతి చూస్తే, అది పాతకాలపాటి పద్ధతిలోను, ఉద్యోగస్థుల మెంటాలిటీ ప్రకారముగాను నడుస్తున్నది. ఇది చాలా శోచనీయముగానున్నది. ప్రభుత్వ యంత్రాంగముతో సహకారము కానీ, ఏకాభిప్రాయము కాని దొరకటము కష్టమైనపని. కేవలము ప్లానింగుకు సంబంధించిన ప్రభుత్వ యంత్రాంగము క్రింద జిల్లాలలో పని చేస్తున్న అధికారులు, ప్రజలు ఐకమత్యముతో నడిచే వీలు ఉన్నది. గనుక, ప్రస్తుతము అందులో ఉన్న defects ను సరిదిద్ది ప్రజలు ప్రభుత్వాధికారులు, staff అందరు కలిసిమెలసి, ఒకరితో నొకరు సంప్రదించుకొని సహకరించుకుంటూ పని చేయటానికి వీలైన వాతావరణమును కలుగజేయాలి. అందుకు ప్రభుత్వం నూతన పద్ధతులను ప్రవేశపెట్టాలి. లేకపోతే ప్రభుత్వము అమలుపరచ దలచుచుంటున్న ప్రణాళికలు, పథకములు కేవలము అర్థరహితమనే చెప్పవచ్చు. గవర్నరుగారు హైదరాబాదు నీటి సరఫరాను గురించి తన ఉపన్యాసములో పేర్కొన్నారు. హైదరాబాదుకు 30 మైళ్ళ దూరములో ఉన్న సంగారెడ్డివద్ద మంజీరా నదిమంచి సప్లయి చేయాలని ఉద్దేశిస్తున్నట్లు తెలుస్తున్నది. అక్కడ మంచి హైదరా

బాదుకు మంచి నీటి సరఫరా చేయదలచుకున్నప్పుడు అదే దారిలో సంగారెడ్డికి సమీపములో సదాశివపేట వగైరా గ్రామాలు ఉన్నవి గనుక ఆ ప్రదేశము నుంచి హైదరాబాదుకు నీటి పైపులైను వేస్తే, దారిలో మధ్యమధ్య ఉన్న ముఖ్య గ్రామాలనుకూడ కలపవచ్చు ఆ గ్రామాలలో మంచి నీటి వసతులు లేక ప్రజలు ఎంతో కాలము నుంచి బాధ పడుతున్నారు. ఈ విషయమును గురించి ప్రభుత్వానికి విన్నవించుకోవడము కూడ జరిగింది ప్రభుత్వాన్ని నీటి సప్లయికి ఏర్పాటు చేయమంటే ఇంతవరకు ఏలాంటి చర్య తీసుకో లేదు. ఈ నాడు హైదరాబాదుకు నీటి సప్లయిచేసే ప్రయోజను ఉన్నది. గనుక దారి మధ్యలో ఉన్న సదాశివపేట, జిల్లా కేంద్రముగా ఉన్న సంగారెడ్డి వగైరా ప్రాంతాలను కూడ చేర్చుకోమంటున్నాను. ఆ గ్రామాలకుకూడ మంచి నీటి సదుపాయములు చేయడానికి ఈ స్కీములో చేర్చవలసిందగా కోరుతున్నాను. హైదరాబాదు స్కీముతోబాటు సంగారెడ్డి, సదాశివ పేటలకు కూడ స్కీములు తయారు చేయించి సిద్ధపరిపించ వలసిందిగా కోరుతున్నాను

ఇది గాక, ఆహార సమస్యను గురించి కూడ గవర్నరుగారు ప్రస్తావించారు. చౌక డిపోలు కూడ ఏర్పాటు చేయిస్తున్నా మన్నారు. కాని ఈ శాస్త్ర దాన ధర్మము ప్రభుత్వము చేయదలచినను ప్రజల కవసరమైన ఈ ఆహార సమస్య అంతటితో తీరిపోయినట్లు భావించటానికి వీలులేదు. ఆహార సమస్య తీర్చాలంటే ఉత్పత్తిదారులను ప్రోత్సహించాలి. ప్రతి జిల్లాలలోను Agriculture Department కు సంబంధించిన ప్రభుత్వ యంత్రాంగము ఉంటూనే ఉన్నది. ఈ డిపార్టుమెంటునుంచి వ్యవసాయము చేసేవారికి ఏ విధముగను సహకారము లభించడములేదు. అందువల్ల ఈ సమస్య మరింత క్లిష్టతరముగా ఏర్పడుతున్నది. ఎరువుల సప్లయి చూస్తే, సమయమునకు ఇవ్వరు. Agricultural implements దగ్గరనుంచి, వ్యవసాయమునకు కావలసిన ఎరువులు, విత్తనాలు వగైరాలు ఆ డిపార్టుమెంటు ద్వారా లభించేవి అన్నీ కూడ సకాలములో రైతులకు అందక పోవడము జరుగుతున్నది. ఆ కారణముచేత వాటిని హెచ్చు ఖరీదులు పెట్టి Black Market లో కొనుక్కోవలసి వస్తున్నది. ఇది మాత్రము నగ్న సత్యమనే నమ్మండి, వాట్లువేసే తరుణము అయి పోతున్నది. ఇంతవరకు రైతులకు విత్తనములు అందలేదు. అవి కూడ జబర్దస్తీగా తీసుకోమని చెబుతారు. తీరా తీసుకుని వెళ్లితే, ఆ విత్తనములు తిండికే ఖర్చు అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. వ్యవసాయదారునికి మెండుగ పంట పండించటానికి అన్నీ సకాలములో సప్లయి చేయాలి. కాని అలాంటిది జరగడము లేదు. ధన వ్యయము చేసి పండించినప్పుడు ఆ నష్టమును పూడ్చుకోటానికి హెచ్చు ధరలు రావాలంటాడు రైతు. Agricultural Department వారి సహాయము సకాలములో దొరకనందున రైతాంగమునకు హెచ్చుగా పండించటానికి వుండుటలేదు. అనుకూల పరిస్థితులు

కొన్ని సంవత్సరముల క్రిందట లావుని క్రింద భూములు యివ్వబడినవి. అది జరిగి ఇప్పటికి పది, పన్నెండు సంవత్సరములు అయి నప్పటికినీ, ఆ భూములకు యింత వరకుపట్టాలు ఇవ్వలేదు. ఒక్కొక్కసారి భూముల నుంచి వెళ్ళగొట్టుతామని అంటున్నారు. దానికి తోడు ప్రభుత్వము Ordinances వగైరాలు pass చేస్తూన్నారు. ఇలాంటి పద్ధతి ఏ విధముగను సమంజసముగ లేదు. అందువల్ల నేను ఒక్క విషయము మాత్రము ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంతవరకు ఎవరెవరి స్వాధీనములో భూములు ఉన్నవో, వారికి మాత్రము వెంటనే పట్టాలు యిస్తే, వారికి స్వంత హక్కులు ఏర్పడుతాయి వెళ్ళగొట్టుతామనే బెదిరింపులవల్ల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వము ఈ సూచన ఆమోదించి తగు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను.

విద్యుచ్ఛక్తిని గురించి కూడ గవర్నరుగారు ప్రస్తావించారు. విద్యుచ్ఛక్తిని గురించి నేను ఇదివరకు ఎన్నో సార్లు మంత్రిగారితో చెప్పి యున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణాలో విద్యుచ్ఛక్తి విస్తరణ జరిగిన మాట నిజమే. కాని రేట్లు మాత్రము ఒక చోట ఒక విధముగను, మరొకచోట మరొక విధముగను ఉన్నవి. ఈ భేదము ఎందువల్లనో అర్థము కాలేదు. ఒక్కొక్క చోట చూస్తే అంతకు రెండు రెట్లు, మూడు రెట్లుకూడ యూనిటు ఖరీదు పెంచి వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క చోట చూస్తే రెండు ప్రదేశములు రెండేసిమైళ్ల దూరములో ఉన్నను, అక్కడ రేటు ఒకటి ఉంటే, అక్కడనే చేరువలో ఉన్న గ్రామములో చూస్తే దానికి నాలుగు రెట్లు ఉన్నది. ఇది చాలా అన్యాయముగ నున్నది. ఇంత వ్యత్యాసమునకు కారణమేమో మంత్రిగారు చెబుతారని ఆశిస్తున్నాను. ఈ విషయమును గురించి యిదివరకు ఎన్నో సార్లు ప్రభుత్వము దృష్టికి తెచ్చాము. కాని ప్రభుత్వం ఏలాంటి చర్య తీసుకోలేదు. ఇది చాలా శోచనీయము. ఇంకను మాట్లాడవలసినవి ఎన్నో విషయము లున్నవి. అధ్యక్షులవారు టైము అయిందంటున్నారు-ఏమైనప్పటికిని మన యొక్క లక్ష్యసాధనకొరకు ప్రజలు, ప్రభుత్వము ఏక భావముతో కలిసిమెలిసి ఒకరినొకరు సహకరించుకుంటూ పనులు చేయటానికి వీలు అయిన వాతావరణమును కలుగ జేయటానికి ప్రభుత్వము పథకముల ద్వారా కృషి చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

Sri T. V. Raghavulu (Kovvur-Reserved): Mr. Chairman, Sir, I rise to support the Motion of Thanks to the Governor for the kind Address he was pleased to deliver to us the other day. Rightly he has taken the opportunity to take stock of the situation, review some of our achievements in the nation-building activities of our Government and give expression to some of our aims and hopes for the

future. In the first place, he has made mention of our achievements in the field of maintaining law and order. The people of this State should consider themselves singularly fortunate in being free from the disturbance to law and order. The preservation of law and order is the very essence, the very *sine qua non* of an able, efficient and stable Government.. Unless people are assured of protection to their persons and to their properties, no amount of planning can do anything and we cannot go anywhere. So, in this field it is our reponsibility for the maintenance of law and order that really deserves to be congratulated, and the credit goes no less to the Government than to the Opposition Leaders also who have been kind in co-operating with us in this matter.

In the field of of education also, I am glad to note that we have achieved spectacular results especially in professional and technical education It is true, and I am really happy to note, that we are going to start some more colleges — two engineering colleges and two or three medical colleges. It is a very good forward step, and they are like outstanding mile stones of our onward march of our progress. But I do not think we should feel complacent about this matter and rest on our oars, because there are so many problems in the field of education. With your permission, I would like to mention one instance; the other day I have had a very terrible, unpleasant job to do. In a college we have got to fill three posts, 2 lecturers and 1 special demonstrator; the posts were advertised and we received no less than 70 applications for these three posts and all of them, I must tell you, are high second-class post-Graduates; and when I had to interview these young gentlemen, really I had a terrible feeling that I have to send them disappointed because there were only three posts and there were 70 persons to be interviewed. This problem of unemployment is a burning problem of the Country; no matter that we are producing Graduates and post-Graduates every year; our job does not end with that. The other day, from the papers you might have learnt that the Universities are only manufacturing raw-materials for ultimate

unemployment. If that is the plight of unemployed people among the educated leave alone the unemployed among the semi-educated and the chronic unemployed in the sector of agriculture, it deserves immediate attention at the hands of those who are placed at the helm of affairs. This seems to have been neglected, because in a Country where there is planning going on they must have taken into account this aspect also, or else our planning to that extent is defective. So we must try to see that these young men are absorbed somewhere or other. And what is it that we are doing in that direction is another question.

There are other similar questions also and we have been fighting against the falling standards of instruction, and as has been stated by several hon. members of this House there is deterioration in the standards of discipline and other things. The relationship between the teacher and the students is far from being satisfactory and we have got to take steps to improve that relationship and to see that cordial relationship is grown between the teacher and the imparted. Besides, we have to concentrate upon steps calculated to improve the knowledge of those who are employed in the field of education and in the teaching profession; we should also see that the people who are committed to their charge receive not only mere bookish knowledge but also something of moral instruction. In this field also, I think we have got to do something immediately.

I would like to invite your kind attention to one or two achievements in this field. From the Address, it is clear that we have decided to introduce universal free and primary education which is going to benefit about 12 lakhs of children of school-going age and it is estimated to cost about Rs. 27.00 crores. Really, it is a very, very bold step and very good decision. There may be some hurdles. But I am happy we have taken the right decision in the matter because under the Constitution we have taken oath that we are going to provide at least free elementary education for one and all. So we are doing our best under the circumstances.

Mention has also been made of the recent Government policy, the policy of taking over the private-managements of aided schools; On principle it is very, very sound; but in practice, it is going to give rise to certain new problems. The teacher who has been working under the private manager welcomes the move in the sense that he is going to throw off the yoke of the private management who employed him and who was responsible to reduce his pay, and all that. But, will he also welcome the new yoke, namely, the Departmental Inspectors of Schools? In my little, humble experience of 10 years, I have had good contact with most of these people. Whether this change is going to be a change for the better or whether it is going to be for the worse, or whether he is going to be thrown from the frying pan to the fire, will be known in due course because, hereafter it is not the private manager, but it is the Inspector of Schools - may be the Deputy Inspector or the Senior Inspector or the D. E. O. who has got to be sumptuously paid and who has got to satisfy all attempts of illegal gratification in these matters. So, the Government should do well to take immediate steps to see that the free teacher is not going to be exploited under our management. There are some more anomalies; for a private-managed teacher, the age of superannuation is something like 60 years while in District Board it is 55 years and in the Government also it is 55 years. I do now know whether, after taking over the management of these schools, those teachers would continue to enjoy that benefit. Whether this anomaly is going to be done away with, I do not know. So, in the matter of scales of pay also there seem to be some discrepancies, and all these problems, I hope and trust, will receive due attention at the hands of the Government. With these words, I take my seat, Sir.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (వొప్పరండి): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలన చేసిన తరువాత ఒకటి రెండు ముఖ్యమైన విషయాలు స్పష్టమౌతున్నవి. రెండవ పంచవర్ష ప్రణాళికలోని కార్యక్రమమునకు సంబంధించిన అంకెల వివరములు గవర్నరుగారి ప్రసంగంలో పొందు-

పరచబడినవి. రెండవ పంచవర్ష ప్రణాళికలోని కార్యక్రమముల యొక్క క్లుప్త రూపము గవర్నరుగారి ప్రసంగమని చెప్పవచ్చు. ఈ విధముగా గవర్నరుగారి భాషణను తయారు చేయడం తప్పు కాకపోవచ్చు. అయితే ఇంతకన్న ముఖ్యమైన విషయములను శాసన సభవారి దృష్టికి, తద్వారా ప్రజల దృష్టికి తీసుకొని వచ్చినచో బాగుండెడిది. ప్రణాళికా కార్యక్రమములుగాని, ఇతర పథకములనుగాని జయప్రదముగా కొనసాగించవలెననినచో అన్ని రాజకీయ పక్షముల యొక్క సహకారాన్ని తీసుకోవడం అత్యవసరము. 3 వ పంచవర్ష ప్రణాళికను కూడా తయారు చేయవలసి ఉన్నది. ఈ ప్రణాళికలు జయప్రదముగా అమలు జరుపవలెనంటే ప్రతి పక్షముల యొక్క సహకారము అత్యవసరము. దేశంలోని అన్ని రాజకీయ పక్షములవారి సంపూర్ణ సహకారం లేనిదే అభివృద్ధి ప్రణాళికలు సరిగా అమలు జరగవు. ఇట్టి సహకారము అత్యవసరమని ఎందరో విద్యావేత్తలు చెబుతున్నారు. అయినప్పటికి మన ప్రభుత్వం అట్టి అవసరాన్ని గుర్తించినట్లులేదు. దేశపరిస్థితులను గమనించకుండా వీరు పార్టీయే అన్ని పనులను సాధించగలదనే అభిప్రాయములో ఉన్నట్లున్నది. అన్ని సందర్భములలోను ప్రతిపక్షములు ప్రభుత్వం వారితో సహకరించలేకపోవచ్చు. కాని అభివృద్ధి కార్యక్రమములకు సంబంధించినంత వరకు జిల్లా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను అన్ని పార్టీలవారితో కూడిన Standing Committees ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది, అభివృద్ధి కార్యక్రమముల బాధ్యత ఈ Standing Committees కు అప్పగించి దేశంలో అందరి సహకారాన్ని పొందవలెనని ఎందరో చెప్పుచున్నప్పటికి మన ప్రభుత్వం ఒంటరిగానే ఈ పనులన్నీ అమలు జరుపుతామని చెబుతున్నది. ఆచరణలో అనేక సార్లు క్రిందపడి దెబ్బలుతిని ప్రణాళికా కార్యక్రమము సరిగా జరుగకుండా, కేటాయించిన డబ్బు ఖర్చుకాకుండా అనేక అవాంతరములు వచ్చినప్పటికి కేవలం వారి పక్షమే దేశాన్ని ముందుకు తెస్తుందని, వారి పక్షమే ఈ ప్రణాళికను జయప్రదముగా చేస్తుంది అనే సంకుచిత భావంతో ప్రవర్తించినందువల్ల దేశ అభ్యుదయానికి మనము తోడ్పడజాలము. ఇందు మూలముగా దేశాభివృద్ధిని ప్రభుత్వము విస్మరించినదని అనుకోవలసి వస్తున్నది. ప్రభుత్వానికి, ప్రతిపక్షములకు మధ్య గందరగోళం ఏర్పడినది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి, సంక్షోభం వచ్చినది, కలసి మాట్లాడుకొనే అవకాశం లేదు అని కొన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీవారు అనవచ్చు. కాని ఇక్కడ అటువంటి తీవ్ర పరిస్థితులు లేవు. వాతావరణం చాలా ప్రశాంతముగా ఉన్నది. Law and order చాలా సంతృప్తికరముగా ఉన్నదని గవర్నరుగారు కూడా చెప్పారు. కాని అన్ని పక్షముల వారము కలసి చర్చించుకుందాము, సమిష్టి బాధ్యత తీసుకుందాము అంటే ప్రభుత్వంవారు దానిని గుర్తించడంలేదు, ఇటువంటి విధానమువల్ల ప్రభుత్వము వారితో సహకరించడం కష్టమౌతున్నది. ప్రభుత్వం ఒంటరిగా నడుస్తున్నది.

ఎవరిని ముట్టుకోవద్దని అంటున్నది. కార్యక్రమములు జయప్రదము కాకపోతే అందుకు ప్రతిపక్షములవారిపై బాధ్యత వేస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో ఎన్నో సత్ఫలితాలను సాధిస్తున్నామని గవర్నరుగారి ఉపన్యాసములో చెబితే అది కేవలం ఆత్మసంతృప్తి మాత్రమే కాని ఏ విధముగాను ఉపయోగకారి కాదని మనవి చేస్తున్నాను.

కార్యక్రమాలు వేసుకొనేటప్పుడు ప్రజల సహకారము అవసరము. ఇప్పుడు చాలామంది, నాకంటె ముందు మాట్లాడిన ఉపన్యాసకులు, అన్ని పక్షముల వారున్నూ, అనేక విషయాలు, cases చూపించి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించారు. ఇంకొక ముఖ్యమైన విషయం చెప్పవలసిన అవసరం ఉన్నది. రెండవ ప్రణాళిక యొక్క వివిధ రంగాలలో co-operative development రకరకాలుగా categorise చేసి అనేక figures ఇచ్చి, achievements చూపించుకోవడమంటే, అసలు మనం 8 సంవత్సరాలుగా ప్రణాళికలో ఉండి, ఏవో అంకెలు వేసుకోవడం, అంకెలు ప్రకారం వ్యవహారం జరుపుకోవడం, ఎప్పుడూ 4 అంకెలు పైగా చూపించుకోవడం, సంవత్సరం తరువాత 4, 5 వందలు పెంచుకోవడం అనేది సహజం అయిపోయింది. ఈ పరిస్థితులలో మన advancement కొద్దో గొప్పో కాక తప్పదు. కొన్ని చోట్ల మన targets తగ్గవచ్చు. కాని అభివృద్ధి అనేది పెరుగుతూనే ఉన్నది. ఈనాడు కాంగ్రెసు పార్టీ మా వల్ల ఈ అభివృద్ధి వచ్చిందని చెప్పుకొన్నప్పటికినీ, ప్రభుత్వ పార్టీ కాబట్టి కొంత వరకు, ఆమోస్తరుగానైనా సాధిస్తున్నారని ఒప్పుకోకతప్పదు. కాని ఈ నాడు కాంగ్రెసు పార్టీగాని, లేక దేశాభివృద్ధికిగాను కంకణం కట్టుకొన్న ఏ రాజకీయ పార్టీగాని ఒక విషయం చూడవలసి యున్నది. గ్రామాలలో ఉన్నటువంటి అశేష ప్రజానీకం ఈ నాడు మనము నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలల్లో ఏ విధంగా సహకరిస్తున్నారు అనేది గమనించవలసి యున్నది. మన ప్రణాళిక యొక్క నిర్వహణలో people's co-operation ఎంతవరకు వచ్చింది, human element ఎక్కడ ఎంతవరకు ముందుకు వచ్చింది అనేటటువంటిది ప్రభుత్వము అడుగడుగున చూపించవలసిన అవసరం ఉన్నది. గవర్నరుగారి ఉపన్యాసములో ఒక వాక్యములో ప్రజాసహకారం కొల్లలుగా లభిస్తుందని అంతటితో సంతృప్తిపడితే అది పొరబాటు. ప్రభుత్వానికి అవసరమైనటువంటి, కార్యక్రమాలకు అవసరమైనటువంటి ప్రజాసహకారం ఈ నాడు లభించడం లేదనే అధికారంలో ఉన్నవాళ్లు, అనధికారులు, అందరు చెప్పుతున్నారు. కొన్ని కొన్ని చోట్ల బలవంతంగాను, కొన్ని కొన్ని చోట్ల ప్రజాసహకారం లేకుండానే, నామరూపంగా కార్యక్రమాలు చేస్తూ, రిపోర్టులు పంపించడం జరుగుతున్నది. కాని ప్రజాసహకారం ముందుకు వచ్చి ఉత్సాహంగా, స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి సహకరిస్తున్నారనేటటువంటి ఉదాహరణలు ప్రభుత్వంవారు చెప్పుకోవడానికి వీలు లేకుండా ఉన్నది. అలాంటి పరిస్థితిని

మార్చివేసి ప్రజాసహకారాన్ని అభివృద్ధిచేయడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొన్నది, ఏమి తీసుకోబోతున్నది, ఏమి అభివృద్ధి సాధించింది, అనేది ప్రభుత్వం వారు దృష్టిలో పెట్టుకోకుండా, ఏదో యాంత్రికంగా పోతూనే ఉందాము, మనము పోయేదాక పోతూనే ఉందాము, లేక ప్రజలు ఇంకేవైనా నిర్ణయాలు చేసేవరకు మన పరిపాలన చేస్తూనే ఉందాము అనే పద్ధతిలో సాగనిస్తే దేశాభివృద్ధి ఎన్నటికినీ సాధించలేము. కాంగ్రెసు పార్టీగాని, లేక పరిపాలన చేస్తున్నటువంటి మరో పార్టీగాని అధికారంలోఉన్న అన్నిపార్టీలు ప్రజల సహకారం సమైక్యంగా దేశాభివృద్ధి కార్యక్రమాల కొరకు తీసుకొని నిర్వహిస్తున్న కార్య బాధ్యతను భుజాన వేసుకొని నిర్వహించవలసిన కర్తవ్యము ఈ నాడు భారతదేశంలో వచ్చింది. ఇది కొత్త విషయం కాదు. ఈ పరిస్థితిని ఇంకా అభివృద్ధి చేయాలని దేశంలో ఉన్నటువంటి విద్యావంతులు, అనుభవశాలులు, పెద్దలు చెప్పుతున్నపుడు దీనిని విస్మరించడం పెద్దపొరబాటని. ఈసందర్భంలో మనవి చేస్తున్నాను. తరువాత స్థానికంగా ఉన్న అనేక సమస్యలు గురించి నేను చెప్పదలచుకోలేదు. ముఖ్యంగా విద్యారంగంలో ప్రభుత్వంవారు తీసుకొన్న కొన్ని steps గురించి నేను వారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది. ఇది వరకే చాలా మంది teachers గురించి చెప్పారు. డాక్టర్ చెన్నారెడ్డిగారు N G. Os. గురించి, teachers గురించి కొద్దిగా చెప్పారు. దానిని వివరించవలసిన అవసరం ఉన్నదనుకొంటాను. Pay Committee వేశారు. Teachers కు చాలా వరకు అన్యాయం జరిగిందని పెద్ద గోల జరిగింది. మళ్ళీ Cabinet Sub-committee వేసి పునరాలోచించి, తిరిగి ఒక కోటి రూపాయలేమో వాటికి ఖర్చుపెట్టాలని నిర్ణయంచేశారు. ఆ నిర్ణయాలు ఎంత వరకు సంతృప్తికరంగా ఉన్నాయా అని మళ్ళీ ఆలోచించారా? వారు ఒప్పుకొన్నారా? అనే విషయం మనం తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. 28 వేలమంది ఉపాధ్యాయులలో 18 వేలమంది ఉపాధ్యాయులను వదలిపెట్టడం జరిగింది ఒక మూడు నాలుగువేల మంది ఉపాధ్యాయులకు మాత్రం revised scales వల్ల కొంత లాభం కలిగింది. మిగతా 18 వేలమంది ఈ revised scales వల్ల ఏ మాత్రం లాభం పొందలేక పోతున్నారు. Non-matrics కు ఇది వరకు ఉన్నటువంటి రు. 42-54 scale ను revised scale లో 26-40 కి తగ్గించడం జరిగిందంటే అది ఎంతవరకు న్యాయంగా ఉంటుందో ప్రభుత్వంవారు తిరిగి ఆలోచించవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా Middle-trained లేక Untrained-Matrics అయినటువంటి teachers కు ఇదివరకు 54-98 scale ఉంటే దానిని minimum లోను, maximum లోను కూడా తగ్గించి 30-60 అని revised scales లో నిర్ణయం చేశారు. తరువాత Matric trained or untrained Inter వాళ్ళకు ఇదివరకు 81-130 scale ఉంటే, దానిని కూడా minimum లోను,

maximum లోను తగ్గించి 45-120 scale చేశారు. అదే విధంగా Inter trained లేక untrained graduates కు ఇది వరకు 130-190 ఉంటే, దానిని 51-120 గాను, 64-120 గాను చేశారు. ఈ విధంగా వారి scales minimum లోను, maximum లోను, అన్ని విధాలుగా తగ్గించారు. ఈ విధమైన తగ్గింపువల్ల, ఈ నాడు 18 వేల మంది ఉపాధ్యాయులకు ఏమి లాభం లేకుండా పోతున్నది. ప్రభుత్వం వారు ఎందుకు వారి పట్ల ఇంత మొండిగా, ఇంత ఖచ్చితంగా పట్టు బట్టి వాళ్ళకు లాభం లేకుండా చేశారో అర్థం కావడం లేదు. వారి విషయం ప్రభుత్వం పునరాలోచించకపోతే మాత్రం వారి పరిస్థితి ఏ మాత్రం బాగుపడదు ఈ revised scales వల్ల కలిగే anomalies, చిక్కులు చూస్తే, అసలు పకీ కమిటీవారు వీటిని గురించి అసలు ఆలోచన చేశారా లేదా అనే అనుమానం వస్తుంది. ఇంత నగ్నంగా ఉంటే anomalies వారి దృష్టికి ఎలా రాకుండా పోయినాయో అర్థం కావడంలేదు. కొన్ని ఉదాహరణలు చెప్పుతాను. Existing Andhra grade అయినటువంటి 165-254 scale ను revise చేసిరు. 150-250 చేశారు. కాని ఆ ఆంధ్ర revised grade ను తెలంగాణాతో equate చేసినప్పుడు, ఆ 165-254 ఆంధ్ర grade ను 154-275 తెలంగాణా grade తో equate చేశారు. 165-245 ఆంధ్ర గ్రేడును 150-280 చేసి ఆ విధంగా దానికి కొంత కలిపినప్పుడు, 154-275 అయిన తెలంగాణా గ్రేడు ఏదైతే ఉన్నదో దానికి ఏమీ కలపలేదు. ఈ రెండింటిని equate చేయడంలో ఈ విధమైన anomaly ఉందని, ఒకే రకమైన principle అవలంబించలేదని ప్రభుత్వదృష్టికి సవినయంగా తీసుకొని వస్తున్నాను. ఇది ఆంధ్రకు, తెలంగాణాకు ప్రత్యేకంగా ఒక విచక్షణా దృష్టితో చేస్తున్నారనే భావనతో కాకుండా, ఒక వాస్తవిక విషయాన్ని, వేలకొలది ఉపాధ్యాయులకు సంబంధించిన విషయాన్ని, వారు అనుకొంటూ వున్న విషయాన్ని ప్రభుత్వంవారి దృష్టికి తేవడమే నా ఉద్దేశం. కాబట్టి ఆ దృష్టితో దీనిని స్వీకరించి ప్రభుత్వం వారు న్యాయం కలగజేయవలెనని మనవి చేస్తున్నాను. ఆంధ్ర, తెలంగాణా grades ను integrate చేసేటప్పుడు, తెలంగాణా scale ఆంధ్ర scale కు దగ్గరగా వుందో లేక ఇంకా కొంచెం ఎక్కువగా ఉన్నపుడు, ఆంధ్ర scale తో equate చేసేటప్పుడు తెలంగాణా grade ను ఆ విధంగా చూపించడం అంటే అది ఇంకొక అపార్థానికి దారితీయడానికి అవకాశం ఉన్నది. ఈ విధంగా చేయడంవల్ల, ఆ grade లో ఉన్న 500 మంది ఉపాధ్యాయులకు స్పష్టంగా నష్టం అవుతున్నది. ఈ 500 మంది ఉపాధ్యాయులకు, అంటె 154-275 scale లో ఉన్నటువంటివారికి, equation లో సరియైన grade రాకపోవడంవల్ల, కొత్త grade కు opt చేయలేకుండా ఉన్నారు. వాళ్ళకు దానివల్ల నష్టం కలుగుతుంది. కాబట్టి ఆ విషయాన్ని ప్రభుత్వము ఆలోచించవలసి యుంటుంది. అంతేకాదు. ఇంకొక చిన్న విషయము

చూడండి. తెలంగాణా scale ఒకటి 81 - 130 ఉంటే, దానిని 45-120 చేశారు. 65-125 ఉన్న ఆంధ్ర scale ను 75-150 చేశారుగాని 81-130 ఉన్న తెలంగాణా grade ను ఆ ఆంధ్ర scale తో equate చేసేటప్పుడు, ఆంధ్ర scale కు వలె 75-150 చేయకుండ, 45-125 చేశారు. ఈ విధంగా రెంటికి చాల స్పష్టంగా contrast కన్పడుతుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: తమరు (గౌరవ సభ్యులు) ఇంకో కొంచెం particulers తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది 81-130 scale న్నూ, 54-98 ½ scale న్నూ ఈ రెండూ ఒకటే qualifications ఉన్నటువంటి వారికే ఇచ్చారు ఇదివరకు తెలంగాణాలో, అది ఎవరి మెదడులో ఏ విధంగా బుద్ధి పుట్టిందో మరి ఒకే qualifications ఉన్నవారికి ఆ విధంగా రెండు వేరు scales ఇచ్చారు. ఇప్పుడు 81-130 scale లో ఉన్నటువంటివారు దాంట్లోనే continue అవుతారు, వారికేమీ తగ్గించలేదు. ఇకమీదట, అదే qualifications కలిగినటువంటి వారికి, అంటే School-final trained వారికి కొత్త scale 45-120 ఇవ్వబడుతూందన్నమాట. కనుక తమరు చెప్పేది School-final trained అయినవారికి 81-130 ఇవ్వవలసిందనా? లేక ఆ distinctions అట్లే separate గా ఉంచాలనా? రెండవది 165-245 ఆంధ్ర scale తో 154-275 అయిన తెలంగాణా scale ను సరిగా equate చేయలేదని చెప్పారు. అసలు మీరు qualifications గమనించి చెప్పితే బాగుంటుంది. ప్రస్తుతము 154-275 తెలంగాణా గ్రేడులో ఉన్నటువంటివారికి ఆగ్రేడు ఏ కారణం వల్లనో వచ్చిందనుకోండి. వాళ్లకు ఇప్పుడు పోయేదేమిలేదు. వాళ్లు ఆ scale లోనే ఉండవచ్చు. వారు ఆ scale లోనే ఉండేటప్పుడు, వారికేమి నష్టంలేదు. కాబట్టి మీరు ఆ qualifications విషయం కూడా తెలుసుకొని దాని తరువాత ఏమైన సలహా ఇస్తే బాగుంటుంది.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు: ఆ qualifications ప్రసక్తి తేవాలనే నేను చెప్పాను. అసలు సబ్-కమిటీ రిపోర్టులో కూడ qualification అనేది precondition అవుతుందా, లేదా అనేవిషయంలేదు. దేనికి opt చేయాలనే సమస్య వస్తుంది ఈ విషయం స్పష్టంచేసి యీ anomalies తీరిగి ఉపాధ్యాయులకు తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఈ గ్రేడ్సు integrate చేసేటప్పుడు, తగిన qualifications కలవారికీ, అనుభవం కల వారికి, సీనియారిటీ కలవారికి, తగిన స్కేల్సులో ప్రమోటు చేయడానికి అభ్యంతరం ఉండదు. కాని ప్రభుత్వం, వారియొక్క అనుభవం, సీనియారిటీ దృష్టిలో పెట్టుకొని న్యాయంగా ప్రమోషన్ చావలసియున్నప్పుడు యీ qualifications విషయం అడ్డురాకుండా ఉండేవిధంగా అది pre-condition గా పెట్టకుండా

ఉంటేనే స్వీకరించడానికి తయారుగాఉన్నారు. కాబట్టి qualifications విష యం యింకా స్పష్టంగా బయట అందరికీ తెలిపితే చాలమందికీ ఉపయోగంగా ఉంటుంది.

ఇంతకుముందు తెలంగాణా రీజియనల్ కమిటీ వరంగల్‌లో స్థాపించే ఇంజనీరింగ్ కాలేజీలో తెలంగాణా విద్యార్థులకు తగిన సీట్సు ఉండాలని నిర్ణ యించడం జరిగింది. అది గవర్నరుగారివద్ద విచారణలో ఉన్నదని, తగిన నిర్ణయం జరుగుతుందని అనుకొన్నాము. ఇప్పుడు అధికార పూర్వకంగా తెలిపిన దేమంటే అది కేంద్ర ప్రభుత్వం తరఫున ఏర్పడిన కాలేజి కాబట్టి వారి తరపున ఒక కమిటీ వేయబడి వారు అప్పుడే సీట్సు తెలంగాణాకు ⅓ అని ఆంధ్ర ప్రాంతానికి ⅔ అని నిర్ణయించేసి, ఆ ప్రకారం candidates list తయారుచేసి సీట్లు యివ్వబోతున్న దని తెలుస్తోంది. ఈ పరిస్థితి ఏమిటి? గవర్నరుగారి నిర్ణయం వచ్చిందా? లేక ప్రభుత్వం దానిలో బాధ్యత తీసుకొనుట లేదా? ఈ విషయం ప్రభుత్వం స్పష్టం చేయలేదు. రీజియనల్ కమిటీలో చర్చలు జరిగి కొన్ని వాగ్దానాలు జరిగిన తరు వాత, పరిస్థితిని అకస్మాత్తుగా తారుమారు చేయడం న్యాయంగా కనిపించుట లేదు. ప్రభుత్వం యీ పరిస్థితిని గురించి స్పష్టం చేయాలని మనవి చేస్తున్నాను.

మాతృభాషలో బోధనా పద్ధతి విషయమై చాలా రాష్ట్రాలలోని విద్యా వేత్తలు స్పష్టంగా అది కావాలని చెప్పారు. ఇంకా ఇంగ్లీషులోనే సాగిస్తున్నాము. ఈ సమస్యపై ఈ మధ్య వినోబాభావేగారు కూడ తిరిగి స్పష్టం చేసిన తరువాత, ప్రభుత్వం మాతృభాషలోనే ఉన్నత విద్యాబోధన చేయుటకు ఎందుకు పూను కొనుట లేదో తెలియుటలేదు. ఇంగ్లీషును medium of instruction గా తీసివేసి విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా మాతృభాషలోనే ఉన్నత విద్యనుబోధించ డానికి, ప్రభుత్వం నిర్ణయించాలి గవర్నరుగారి ఉపన్యాసములో అటువంటి ముఖ్య విషయములు లేకుండా ఒక catalogue of events గాను, Departmental Programmes Review గాను ఉందిగాని ప్రభుత్వానికి ప్రజలకు సంబంధిం చిన విధంగా, రాజకీయ పాలసీని స్పష్టంచేస్తూ సహకార హస్తాన్ని చాచే పద్ధతిలో లేదు కాబట్టి, చాలా ముఖ్యమైన విషయాలు తేలేదు కాబట్టి, దానిని బల పరచ లేకుండా ఉన్నందుకు విచారిస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ వి. నరసింహారెడ్డి : అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసములో ఉన్న అంశాలలో ఒక అంశాన్ని గురించి మాట్లాడతాను. Law and order పరిస్థితి మీద యీ విధంగా చెప్పారు.

"The year has fortunately continued to be calm and free from disturbances to law and order"

Law and order పరిస్థితి బాగుగా లేదు. వారి పార్టీ ప్రయోజనాల కోసము Law and order బాహాటంగా ఉల్లంఘించ బడుతున్నదనీ, స్వయముగా మంత్రులే Law and order ను అవహేళన చేస్తున్నారని, భగ్నం చేస్తున్నారని, అందుకు ఉదహారణలు ఉన్నవని మీ అనుమతితో ఈ సభలో చెప్పదలచాను. ఎన్నికలలాంటి ప్రజాస్వామిక పరీక్షాసమయంలో Law and order ఏ విధంగా ఉన్నదీ నేను చెప్పదలచాను. ఈ మధ్య పంచాయతీ ఎన్నికలు జరిగినవి నా నియోజక వర్గములో చందుపట్ల అనే గ్రామం ఉన్నది అక్కడ ఉన్న పెద్ద పెద్ద జమీందార్లు, భూస్వాములు కొత్తగా కాంగ్రెసు మతం పుచ్చుకొని రంగంలోకి వచ్చారు. తమ పార్టీలో చేరేందుకు కాంగ్రెసు నాయకులు వారికి free licence యిచ్చారు. దానిని ఆధారం చేసుకుని ఏ విధమైన నిబంధనలు పాటించుటలేదు. మా పార్టీ నేను ఉన్న ఒకచోట, దాదాపు 50, 60 మందిమి వచ్చాదానికి వెళ్లితే అయిదారు వందల మంది మమ్ములను చుట్టేశారు. మమ్మలను రాత్రి 8 గంటలనుంచి ఉదయం పోలింగ్ టైమ్ ఆరంభమై పోలింగు జరుగుతున్నా బయటికి రాకుండా మమ్ములను చుట్టేశారు. ఆ వార్తవిని నాభార్య, పిల్లలు పరుగెత్తుకు వచ్చారు. పోలీసువారు కాకుండా కాంగ్రెసు వలంటీర్లు వారిని స్వయముగా తమ కష్టడీలోకి తీసుకొన్నారు. దీనినిబట్టి Law and order ను గాలికి ఎలా వదిలివేస్తున్నారో, దారిదోపిడీ ఎంత బాహాటంగా జరుగుతోందో మీకు అర్థమవుతుంది. అక్కడ పోలీసు S. I. తో చెప్పుకొన్నా వారు నిస్సహాయులుగా ఉండిపోయారు. ఇది ఎన్నికలలో పోటీ చేసిన ఒక పార్టీకి పట్టిన దుర్గతి. కమ్యూనిస్టుపార్టీ పోటీచేసినది. ఈ10 గ్రామాలలో మా అభ్యర్థులు నామినేషను దాఖలు చేసినప్పటినుంచి దాక్కోవలసివచ్చింది. దానికి కారణం ఏమిటి? ఆ భూస్వాముల చేతులలో భూములు ఉండటం మూలాన స్వయముగా పైరులు నాశనము చేశారు. కౌలుదార్లను అభ్యర్థులుగా నిలబెట్టి నందున భూస్వామి శ్యామసుందరరెడ్డి, పంటలు నాశనం చేయించాడు. రాత్రికి రాత్రి గొడ్లను విప్పి వదిలారు. వారి చేతులలో అధికారము ఉండటం మూలాన మాకు అనుకూలంగా వోటు చేసే గీతవారిని తాటిచెట్లు ఎక్కకుండా చేశారు. ఈ విధంగా ప్రజలను వారి జీవనాధారంనుంచి వేరుచేయుట బాహాటంగా సాగి పోయింది. ప్రజల మామూలు జీవితం ఆ గ్రామాలలో కొనసాగుటలేదని, వారికి భద్రితలేదని ఎన్ని ఫిర్యాదులు పంపినా అవి కాలరాచివేయ బడ్డాయి. చెవిని పెట్టలేదు. దీనిని Law and order అని మమ్ములను అనుకోమంటారా? ఇది విచారణ చేయాలని సవాలు చేస్తున్నాను. నా నియోజక వర్గములో, యిప్పుడు నేను చెప్పిన 10 గ్రామములలో ఎన్నికలు జరిగాయా? ఎన్నికలు జరగనిచ్చారా? ఎన్నికలు జరిగితే తాము ఓడిపోతామనే భయమువల్ల ఎన్నికలు జరగనివ్వలేదు. అభ్యర్థులను తరిమికొట్టారు. చివరకు పోలింగులో మా అభ్యర్థులను అమాంతంగా

(పోలీసు కష్టడిలోకి కాదు) తమ కష్టడీలోకి తీసుకొని, కంకి కొడవలి గుర్తు బల వంతంగా చించివేసి ఎడ్లగుర్తు మా అభ్యర్థికి పెట్టించి, కాంగ్రెసు నాయకులు ఇటుఅటుఉండి రెక్కలుకట్టి వోటర్సువద్దకు తీసుకువెళ్ళి "చూడండి, మీ అభ్యర్థి మా తరఫున నిలబడ్డాడు' అని స్వయముగా అనిపించారు మన రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కామ్‌గా ఉన్నదని, మన రాష్ట్రంలో పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నా యని చెప్పటం చాలా ఘోరము. మన రాష్ట్రంలో శాంతి భద్రతలు ప్రశాంతంగా ఉన్నా యన్నది నిజమా అని ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇంతకీ, మీరు చెప్పిన ఊళ్లల్లో ఎవరు గెలిచారు?

శ్రీ వి. నరసింహారెడ్డి (సూర్యాపేట-జనరల్): అసలు ఆ ఊళ్లల్లో ఎన్ని కలే జరగలేదు. కాంగ్రెసు పార్టీకి సిగ్గుచేటయిన విషయమేమంటే, అక్కడ ఎన్నికలు జరిగిన గ్రామాలలో కాంగ్రెసు దారుణంగా ఓడిపోయింది. మేము గెలిచాము. మేము కాంగ్రెసు పార్టీవారు చేసిన తీవ్రమైన అక్ర మాలను, వారు ఉపయోగించిన పశుబలాన్ని ఎదుర్కొని ఆ ఎన్నికలలో గెలిచాము. మేము ఎన్నికలలో గెల్చినందుకు, ప్రజలు మాకు ఓట్లు ఇచ్చి గెలిపించినందుకు, కొన్ని చోట్ల, భూస్వాములు వ్యవసాయం చేయకుండా ఆటంకం, గీతవాళ్లను తాటిచెట్లను ఎక్కనీయకుండా చేయటం యీ నాడు జరుగుతున్నది. సూర్యాపేట తాలూకా జన్నారెడ్డి దేశ్‌ముఖ మామిళ్ళమడుగు గ్రామంలో యీ విధంగా నేవ్యములు అపటం అన్నది జరిగింది. ఈ విధంగా వంద గ్రామాలలో సేవ్యములు ఆపటం జరిగింది. కొంతమంది అధికారులు తమ సహజధోరణిలో శాంతిభద్రతలు కాపాడటానికి ప్రయత్నిస్తుంటే, కాంగ్రెసు పార్టీవారు ఆ ఉద్యో గుల ప్రయత్నాలను భగ్నం చేసి, వారిని పెడమార్గాన పెట్టించి అక్రమాలు చేయి స్తున్నారు అక్కడ అరాచకాన్ని ప్రోత్సహిస్తున్నారు. అధికారులను అక్రమాలు చేయవలసిందిగా మంత్రులే ప్రోత్సాహం ఇస్తున్న ఉదాహరణలు ఉన్నాయి. మా తాలూకాలో ఎన్నికలు జరిగి, కమ్యూనిస్టు పార్టీవారు బ్రహ్మాండమైన విజయం సాధిస్తూంటే, జె వి. నరసింగరావుగారు మా తాలూకాకువచ్చి, వారు తమ నియోజకవర్గంలో జనరల్ ఎన్నికలలో ఓడిపోయే ప్రమాదం వచ్చినంతగా బాధపడి, జనరల్ ఎన్నికలలో వారు ఒకటి రెండు వోట్ల తేడాతో వోడిపోతు న్నంతగా భావించి, కాంగ్రెసు పార్టీ యొక్క ఉపన్యాస వేదికమీద నిలబడి "ఇక్కడ కమ్యూనిస్టులు మితిమీరి చర్యలు చేస్తున్నారు; వారిని అదుపులో పెట్టండి" అని పోలీసులను హెచ్చరించారు. అప్పటికే కాంగ్రెసువారు మాపార్టీ కార్యకర్తల, అభ్యర్థుల కొంపలను తగులబెడుతున్న పరిస్థితులు ఉన్నవి. అట్టి పరిస్థితులలో మంత్రిగారు ఆవిధంగా హెచ్చరించేటప్పటికి, తర్వాత అంతా భిన్నంగా జరిగింది. అక్కడ పది గ్రామాలలో కాంగ్రెసువారు అక్రమాలు చేస్తే, ఒక్క గ్రామంలో

మాత్రమే కేసు పెట్టారు. ఆ కేసునుకూడ అట్లాగే పండబెట్టి, మా పార్టీ అభ్యర్థుల కార్యకర్తలమీద 107, 151 సెక్షన్స్‌ను విధించి కేసులు పెడుతున్నారు. మన దేశంలో ధ్వంసం, విధ్వంసం, దహనం, గృహదహనం నిత్యంగా సాగుతూ బస్సులను తగులబెడుతున్న ఒక రాష్ట్రంలోకూడ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రయోగింపబడుతున్నట్లు మనం చూడటంలేదు. కాని, మన రాష్ట్రంలో, ఎన్నికలు జరగటంలాంటి ప్రజాస్వామిక పరిస్థితులలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని పోలిన 107 వ సెక్షన్‌ను ప్రయోగించి కొందరిపైన కేసులు పెట్టడం జరుగుతోంది. 107 వ సెక్షన్ ప్రకారం ఎవరిపైన అయినా కేసుపెట్టాలంటే, అతడు వేరే ఏమీ తప్పు చేయనక్కరలేదు. **"because the Communist Party is the majority party, so book up, round up"** అని చెప్పి 107 సెక్షన్ విధించటం జరుగుతుంది. మా తాలూకాలో వందమంది అభ్యర్థులను, కార్యకర్తలను 107వ సెక్షన్ క్రింద ఇరికించారు. హుజూర్‌నగర్ తాలూకాలో వంద మందిని ఇరికించారు. ఈ నాడు మా జిల్లాలో 250 మందికిపైగా యీ 107, 151 సెక్షన్స్ క్రింద కేసులుపెట్టబడి ఉన్నాయి. 151 సెక్షన్ అన్నది — పోలింగ్ నాడు అరెస్టు చేయటానికి అధికారం ఇచ్చేటటువంటిది. అంటే పోలింగ్ నాడు వారు ఓడిపోయే ప్రమాదం ఉన్నదని తోచినపుడు, అధికారికి రిపోర్టుచేస్తే, వెంటనే ప్రతిపక్షానికి చెందిన అభ్యర్థిని అరెస్టుచేసి, ఆ అభ్యర్థి పోలింగ్ నాడు హాజర్ కాకుండా చేయగలరు. ఈ విధంగా చేసినటువంటి ఉదాహరణలు అనేకం ఉన్నవి. స్వయంగా మందుముల నరసింగరావుగారు మా తాలూకాకువచ్చారు. వారు శాంతి భద్రతల విచారణకు వచ్చారేమోనని మేము అనుకొన్నాము. కాని, ఉద్యోగులు తమ సహజ ధోరణిలో శాంతి భద్రతల రక్షణకు ప్రయత్నిస్తూంటే, వారిని పెడ మార్గాన పట్టించటానికి మంత్రిగారు వచ్చి, శాంతి భద్రతలను ఉల్లంఘించేటట్లు చేయించారనేది మాకు తరువాత రుజువు అయినది. అలాంటిఆరోపణను మీద్వారా యీ సభావేదికపైన చేస్తున్నాను. మంత్రి మందుముల నరసింగరావుగారు వచ్చిన నాడు నేను ఎన్‌సర్కిల్ మెంట్‌లో ఉన్నాను. కాంగ్రెసువారు నన్ను వలయంలో చుట్టేసి, బయటకు రాకుండా బంధించారు. నా భార్య పిల్లలను అరెస్టుచేసి, కాంగ్రెసు వాలంటీర్లు తమ స్వాధీనంలో ఉంచారు. ఆ సమయంలో మందుముల నరసింగరావుగారు సూర్యాపేట తాలూకాకువస్తే, నేను వెళ్లి వారికి ఉన్నటువంటి విషయాలు చెప్పటానికి వీలులేకుండాపోయింది. దానికి కారణం, నేను అరెస్టులో ఉండటంకాదు. నేను కాంగ్రెసువారి కట్టడిలో ఉండటంవల్లనే వారిని కలుసుకోలేకపోయాను. మంత్రిగారు వచ్చి "కమ్యూనిస్టులపైన ఎందుకు చర్యలు తీసుకోవటంలేదని" పోలీసువారిని ప్రోత్సహించారు. దానితర్వాత మరింత విజృంభణ జరిగింది. ఈ నాడు ప్రభుత్వ అధికారులు బాహాటంగా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా పనిచేయటం జరుగుతోంది. ఈ నాడు, పూర్ణచంద్రరావు అనే

సర్కిల్ ఇన్స్పెక్టర్ మా తాలూకాలో ఉన్నాడు. అతడు ఏ ఘటన విచారణకు వెళ్ళినా, మొదట కాంగ్రెసు నాయకుడు శర్మతో కన్సల్ట్ చేసి వెడతాడు. తన రిపోర్టును తన ఎ. యస్. పి. కన్నా ముందు ఆ శర్మగారికి ఇస్తాడు. అక్కడి కాంగ్రెసు అధ్యక్షుడే అతడికి ఎ. యస్. పి. కాంగ్రెసు మీటింగ్ రక్షణకనివచ్చి, నా ఇంటిమీద బాహాటంగా దాడిచేసి మా యొక్క కుటుంబాన్ని నానా హంగామ భీభత్సం చేశారు. దానిమీద నేను ఫిర్యాదుచేసినా, ఇంతవరకు దానిని దర్యాప్తు చేసే దిక్కులేదు. ఆయన ఇంకో తాలూకాకు ప్రమోషన్ మీద ట్రాన్స్ఫర్ అయితే, ఆ ట్రాన్స్ఫర్ను ఆపి, అక్కడ ఉన్న ఒక తురక సర్కిల్ను (అతడు సరిగా మామైన కేసులు పెట్టటంలేదని) అక్కడకు ట్రాన్స్ఫర్ చేసి ఈయనను ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్గా ప్రమోట్ చేశారు. ఆయన ఆరు సంవత్సరాలుగా సబ్-ఇన్స్పెక్టర్గా, ఉద్యోగం చేస్తూ అక్కడి కాంగ్రెసు నాయకులతో నేస్తం చేస్తున్నాడు. అతడు అక్కడ ఆస్తి సంపాదించుకొని, అక్కడి పెత్తందార్లలో ఒకడుగా, భూస్వాములలో ఒకడుగా, కాంగ్రెస్ నాయకులలో ఒకడుగా, డెవలప్ మెంట్ క్రింద వచ్చే డబ్బునంతా వినియోగించుకొనేటటువంటి అలుగకాడ కొంగల్లో ఒకడుగా కూర్చుని, ఒక పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. ఆయనపైన ఇంతవరకూ ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినా, విచారించకుండా, అవన్నీ కాలరాయబడుతున్నాయి.

శాంతి భద్రతలు అంటే, మన మంత్రులకు ఉన్న అవగాహన ఎలాంటిదో చెబుతున్నాను. నిన్న కె. రామచంద్రారెడ్డిగారు "ఒకచోట ఎన్నికలు జరుగుతున్నటువంటి సున్నిత సమయంలో కొందరు తుపాకులు పెట్టుకొని ప్రవేశిస్తున్నారని" చెబితే "తుపాకులు పట్టుకోకుండా ఉంటే ఎట్లా? బరిసెలుముందు తుపాకులు ఉపయోగించకుండా ఎట్లా" అని ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. అక్కడ ఉన్నటువంటి సందర్భాన్ని ముఖ్యమంత్రిగారు చూడకుండా, ఆ విధంగా చెప్పటం, వారు శాంతి భద్రతలను అవహేళన చేస్తున్నట్లుగా నేను భావించవలసివస్తున్నది. శాంతి భద్రతల ఎడల మంత్రులకు ఇలాంటి వైఖరి ఉండటం, అవహేళన చెయటం, తమ పార్టీ ప్రయోజనాలకు శాంతి భద్రతలను బలిపెట్టటం, యీనాడు జరుగుతూఉండగా, గవర్నర్ గారు తమ ఉపన్యాసంలో రాష్ట్రంలో ప్రశాంతమైన పరిస్థితులు ఉన్నాయని, శాంతిభద్రతలు చాలా కామ్గా ఉన్నాయని చెప్పటం వాస్తవానికి విరుద్ధంగా ఉన్నదని చెబుతూ, వారి మాటలు వాస్తవ పరిస్థితులను మిస్ గైడ్ చేసేవిగా ఉన్నవని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. కేశవరెడ్డి (ఘనపూరు): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం గురించి, నేను రెండు మూడు విషయాలు మాత్రం మనవి చేయదలచుకొన్నాను. ఈనాడు డెవలప్ మెంటు విషయంలో ఏమి ఖర్చు పెట్టారో, ఏమి ఖర్చు పెడుతున్నారో,

ఆ ఫిగర్స్ గవర్నర్‌గారు తమ ఉపన్యాసంలో ఇచ్చారు. గవర్నర్‌గారు ఆ ఫిగర్స్ ఇవ్వటం సంతోషం అయితే కావచ్చును. కాని, ఆ డెవలప్‌మెంట్ సరిగా జరుగుతోందా?, డెవలప్‌మెంట్ జరిగేటప్పుడు, డిస్ట్రిక్టు ప్లానింగ్ కమిటీవారు యిచ్చే అభిప్రాయాలను ప్రభుత్వం పాటిస్తున్నదా? లేదా? పాటించకపోతే దానికి కారణం ఏమిటి? అనేటటువంటి విషయాలన్నీ తమ దృష్టికి నేను తీసుకురాదలచుకొన్నాను. ఇందాక చెన్నారెడ్డిగారు చెప్పినట్లు ఎక్కడెక్కడ బ్లాక్సు ఏర్పాటుచేయాలనే విషయంలో ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైన ప్రణాళిక, పాలసీ లేకపోవటమే కాకుండా, ప్రభుత్వపక్షానికి చెందిన సభ్యులకు సంబంధించిన ప్రాంతాలలో (అవి స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్స్‌కు లోబడిఉన్నా, లేకపోయినప్పటికీ) బ్లాక్సు ఏర్పాటు చేస్తున్నారు. తమ జిల్లాలో, యీ బ్లాక్సు తర్వాత యీ బ్లాక్సు పెట్టమని జిల్లా ప్లానింగ్ కమిటీ స్పష్టంగా సూచన చేసినప్పటికీ, ప్రభుత్వం ఆ సూచనలను త్రోసిపుచ్చి, అలా త్రోసిపుచ్చటానికి సరైన కారణాలు కూడ చెప్పలేకుండా ఉన్నారు. ఉదాహరణకు నాకు సంబంధించిన వరంగల్ జిల్లా విషయం మనవి చేస్తాను. గతసంవత్సరం వరంగల్ జిల్లా ప్లానింగ్ కమిటీవారు (నిర్ణయించిన స్టాండర్డ్స్‌కు లోబడిఉన్నటువంటి) ఫలానా ఫలానా బ్లాక్సు వరుసగా తీసుకోమని గవర్నమెంటుకు తమ అభిప్రాయాన్ని చెప్పుకోవటం జరిగింది. వారు వరుసగా మూడు పేర్లు చూపించారు. ఒకటి ఘనపూర్ బ్లాకు, రెండు అబ్బాయి పాలెం బ్లాకు, మూడు పరకాల బ్లాకు; ఈ విధంగా తీసుకోవాలని సూచింపబడింది. ఇది భిన్నాభిప్రాయం కాదు. ఆ ప్లానింగ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చి, తమ అభిప్రాయాన్ని గవర్నమెంటుకు పంపించింది. కాని వారి సూచనకు విరుద్ధంగా గవర్నమెంటు వ్యవహరించటం జరిగింది. ఈ గవర్నమెంటు కాంగ్రెసు వారి గవర్నమెంటు కాబట్టి, ఘనపురంలో కాంగ్రెసు పార్టీవారి సభ్యుడు లేడు కాబట్టి, అబ్బాయిపాలెంలో గవర్నమెంటు పార్టీకి సంబంధించిన సభ్యుడు ఉన్నాడు కాబట్టి, ఆ ఏరియాలో బ్లాకు పెట్టటం జరిగింది. అక్కడి ప్లానింగ్ కమిటీ సూచించిన సూచనను తృణీకరించి (అలా తృణీకరించటానికి గల కారణాలను కూడ చెప్పకుండా) వాళ్లకు ఇష్టమైన గ్రామాలను మనస్సులో పెట్టుకొని "మేము అబ్బాయిపాలెం బ్లాకు తీసుకొన్నాము" అని చెప్పారు. ప్లానింగ్ మంత్రిగారు ఇలా ఎందుకు చేశారు? అందుకు ఏమి కారణాలు ఉన్నాయి? అన్నది మేము కనుక్కోలేకపోయాము. తరువాత సమావేశంలో ఈ విషయం ప్లానింగ్ డిపార్టుమెంటు సెక్రెటరీ అక్కడి సభ్యులకు చెప్పారు. ప్లానింగ్ కమిటీవారు మళ్లీ ఒక తీర్మానం చేసి గవర్నమెంటుకు పంపించారు. ఏమని? Standards కు లోబడి ఘనపురంలో బ్లాకు రావలసిఉంటే దానిని రాకుండా చేసి అబ్బాయిపాలెంలో పెట్టడానికి కారణాలు ఏమిటి? Government పరిశీలించి ఘనపురంలో బ్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని కోరబడ్డది. దానికి కూడ యింతవరకు సమాధానం లేదు.

ఇవన్నీ చూస్తే ప్రభుత్వం ఏ దోరణిలో నడుస్తున్నది? ఈ ప్రభుత్వం democratic ప్రభుత్వం అని చెప్పబడుతున్నది. వింటున్నాం. మేము కూడ చెపుతున్నాం. అందరూ అదే విధంగా చెపుతున్నారు. కాని ఆచరణలో మాత్రం ప్రభుత్వం ప్రజలయొక్క క్షేమం కొరకు కాకుండా కేవలం కాంగ్రెసు వాళ్ళ క్షేమం కొరకు, వాళ్ళ అభివృద్ధి కొరకు, వాళ్ళ పేరు పెత్తనాలను దక్కించుకోడానికి గాను ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యలు మంచివి కావని తమద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను Planning and development క్రింద ఎక్కువ figures పెడితే పెట్టవచ్చు కాని administrative level లో ఏ మాత్రం కూడ principles అనేవి లేకుండా వాళ్ళ యిష్టం వచ్చినట్లుగా కొనసాగించుకోడానికి యిదిస్వంత ఆస్తి కాదు వాళ్ల యిష్టం వచ్చిన policy లో వెళ్ళడానికి యిది ప్రభుత్వం యొక్క స్వంత ఆస్తి కాదు. అందు కొరకై Regional Committee నుంచి సమగ్రంగా ఒక policy నిర్ణయం కావాలి ఈ సంవత్సరం ఏ ఏ blocks తీసుకుంటున్నారు. దేని తరువాత ఏది రాబోతున్నది? ప్రజలలో అనుమానాలు కలుగకుండా ఉండడానికి సక్రమంగా పనులు నడుస్తూ ఉండాలని కోరితే ఏదో కారణం చెప్పి అది మేము చేయలేక పోయాము ఆలోచిస్తాము అని చెపుతున్నారు ఈ విధంగా ఎప్పటి కప్పుడు ఆలోచించడమే జరుగుతున్నది నేను యింతకు పూర్వం మనవి చేసినట్లుగా వాళ్ళకు అనుకూలమైన blocks వస్తున్నాయా లేదా అని ఆలోచించి, వస్తున్నాయని నమ్మకం కలిగినట్లయితే అక్కడ బ్లాక్సు ఏర్పాటు చేస్తున్నారు ఈ విధానాన్ని మార్చుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పొదుపుకు సంబంధించి కూడ ఆ address లో కొంత mention చేయడం జరిగింది. పొదుపు విషయంలో ప్రతి పౌరుడు సహకరించాలని కోరారు. వాస్తవంగా ఏ పౌరుడు అయినప్పటికీ development విషయాలకు సంబంధించినంతవరకు తన సంసారాన్ని యిబ్బందులకు పాలుచేసి ఎంత పొదుపు చేయగలుగుతాడో అంతా చేసి తీరాలి. చేస్తూనే ఉన్నాడు కూడ. కాని ప్రభుత్వం districts level లో ఏ పంథాను అవలంబిస్తున్నదో తెలుసుకోడానికి ఒక ఉదాహరణ మనవి చేయదలచుకున్నాను. పొదుపు ఉద్యమంలో District Officers, ముఖ్యంగా తాసిల్దారులు District Collector లు రెవెన్యూ ఇనస్పెక్టర్లకు పటేల్ పట్వారీలకు మీ ఊరినుంచి 500, 1000, 1500 రూపాయలు రావాలని ఆదేశించడం పటేల్ గారు, పట్వారీగారు, Revenue Inspector గారు ఊరిలో ప్రవేశించి రైతులను నిలుచుండబెట్టి తలా 5, 10, 25 రూపాయలు వసూలుచేసి Government ఆ ఊరికి ఏర్పాటు చేసిన డబ్బు కంటె ఎక్కువ డబ్బు వసూలుచేసి కొంత వారు కాజేసి, మిగతా డబ్బుకు వాళ్ళ పేరుతో రశీదులు యిచ్చి, certificates యివ్వకుండా ఉండడం జరుగుతున్నది. ఉదాహరణకు

నా constituency లో కూనూరు గ్రామంలో ఈ విధంగా జరిగింది. ఇది ఉదాహరణకు మాత్రమే చెపుతున్నాను. ఇట్లాంటివి అనేకం జరిగినవి. ప్రభుత్వాధికారుల దృష్టికి కూడ తీసుకొచ్చారు ఇది రెండవసారి పొదుపు ఉద్యమం సాగక ముందు జరిగిన సంగతి. Enquiry కాలేదు. నిర్ణయించ చేయలేదు, అది చేయకుండానే రెండవసారి ఉద్యమం సాగినప్పుడు అక్కడికి అధికారులువచ్చి మళ్ళీ వసూలు చేయడం ఆరంభిస్తే అప్పుడు కూడ రైతులు మొత్తుకున్నారు. "ఈ విధంగా జరిగింది రెండు నెలల క్రితం దరఖాస్తు పెట్టుకున్నాం. విచారణ జరగలేదు. మళ్లీ అదే ధోరణిలో జరుపుతున్నారు" అని వాళ్ళు ఆక్షేపణ తెలిపితే అక్కడ ఉన్న అధికారులు అది విచారణ చేయకుండా మళ్ళీ అదే విధంగా బలవంతంగా వసూలు చేశారు. నేను development కొరకు డబ్బు రాకూడదని అనడంలేదు. వసూలు విధానం మాత్రం సక్రమంగా లేదు ఇవ్వగలిగిన వాళ్ళ దగ్గర ఎక్కువ వసూలుచేసి వాళ్ళను ప్రోత్సహించడం మినహా యించి యివ్వలేని వాళ్ళ దగ్గర అధికంగా వసూలుచేసి, నిర్బంధంగా వసూలుచేసి, వసూలుచేసిన డబ్బుకు కూడ certificate లు యివ్వకుండా పోతున్నది అంటే యిది ఏమి development? ఇది ఏమి administration? అది తిరిగిరాని పక్షంలో ఎందుకు రైతు 5 రూపాయలు 10 రూపాయలు development కార్యక్రమాల కొరకు యిచ్చుకోవాలి? తిరిగిరాని పరిస్థితులు కూడ కొన్ని నేను మీతో మనవి చేయదలచుకున్నాను. అనేకులు వాళ్ళ సంసార యిబ్బందులకు అవసరంవచ్చి వడ్డీ లేకపోతే లేకపోయింది. ఇదే డబ్బు తిరిగి తీసుకుందామని సంవత్సరం అయిన తరువాత వాళ్లు post office కు వెడితే 10 రూపాయల certificate కు రూపాయి, రెండు రూపాయలు యిస్తేనేగాని ఆ డబ్బు వాళ్లకు ఆ రోజు చెందదు. ఇవ్వక పోయినట్లయితే యివ్వాళ యివ్వడానికి వీలు లేదు. రేపు రమ్మనమని పంపిస్తున్నారు. ఆ వ్యక్తి 10రూపాయలు certificate ను తిరిగితీసుకోడానికి 20 మైళ్ల దూరంలో ఉన్న తన ఊరినుంచి రెండు మూడు పార్లు రావడానికే ఉన్న 10 రూపాయలలో కనీసం 5 రూపాయలైనా ఖర్చు అయ్యేది. ఈ విధంగా జరుగుతున్న ఈ ఉద్యమం సక్రమంగాలేదు. ఇంతకుముందు ప్రభుత్వ దృష్టికి తీసుకురాబడింది. దానిని విచారణ జరపకుండా పొదుపు ఉద్యమం క్రింద 10, 5, 100 రూపాయలు యివ్వాలి. అది సక్రమంగా ఉపయోగం అవుతుంది అని చెబితే అక్కడ వాళ్ళకు ఆ అభిప్రాయం కలగడంలేదు. కాబట్టి యిది కొనసాగడంలేదు దీనిని ప్రభుత్వం గుర్తించి పద్ధతిని మార్చుకున్నట్లయితే ఇంత తొందరగా ఎక్కువ డబ్బు సేకరించడానికి వీలు అవుతుంది.

విద్యారంగంలో అనేక విషయాలు చెప్పారు. సాంకేతిక విద్యకు యిన్ని colleges పెట్టాం అని చెపుతున్నారు. పెట్టారు. అందుకు సంతోషమే. కాని

seats దొరకడంలేదు. అది సాధ్యం కాదు. ఎందుకంటే ఎక్కువ colleges పెట్టాలి. దానికి లక్షలు, కోట్లు రూపాయలు కావాలి. అది సాధ్యం కాని విషయమే. కాని పల్లెటూళ్ళలో 4 వ class చదివి 5 వ class చదువు కోడానికి ఆ ఊళ్ళో తరగతులు లేక సమీపంలో ఉన్న తాలూకా కేంద్రానికో, జిల్లా కేంద్రానికో వాళ్లువస్తే 5,6 తరగతులలో కూడ స్థానాలు దొరకడంలేదు. పెద్ద పెద్ద కళాశాలల కయితే లక్షలు కోట్లు రూపాయలు ఖర్చు పెట్టాలి కాని ప్రాథమిక, సెకెండరీ విద్యలో-ఆరంభదశలో కూడ వాళ్ళకు class లలో స్థానాలు దొరకక పోయినట్లయితే ఆ పిల్లల భవిష్యత్తును బాగు పరుస్తున్నామా, చెడగొట్టు తున్నామా, అనేది ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఇవ్వాళ వాళ్ళకు స్థానాలు దొరికినట్లయితే భవిష్యత్తులో ఎందరో విద్య నేర్చుకుని మంచి ప్రవీణులు కాగలుగుతారు. దేశసేవలో వాళ్లొనగలుగుతారు. దేశానికి సహాయపడే పనులలో మేలుగా పనిచేయగలుగుతారు. ఇవ్వాళ పాఠశాలలో స్థానాలు లేక చదువుకొనే అవకాశాలు లేనందున ఎంతమందినో మనం ఉన్నత స్థానానికి తీసుకు రాలేకుండా పోతున్నాం ఏదో ఒక రూపంలో దీని యొక్క selection లేకపోయినట్లయితే దేశానికే హానికరం అని నేను మనవి చేస్తున్నాను.

గవర్నమెంటు కాంగ్రెసు గవర్నమెంటు అని మన అందరికి తెలిసినదే. Co-operative movement విషయంలో ఒకటి రెండు ఉదాహరణలు చెప్ప దలచుకున్నాను. గత సంవత్సరం co-operative tapper societies ఏర్పాటు చేయించారు. కొన్ని societies ను experimental basis క్రింద యిచ్చారు. అందులో వరంగల్ సొసైటీ ఒకటి. వరంగల్ సొసైటీ సక్రమంగా జరగడంలేదు కొంత డబ్బును వరంగల్ సొసైటిలో ఉన్న అధికారులు, management లో ఉన్న అధికారులు ఖర్చుచేసుకుంటున్నారు. 2, 3 లక్షల రూపాయలు బకాయి పడ్డవి. ఇది వసూలు చేయాలని, దీనిలో జరిగే లోపాలన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి ఆ సంఘంలో ఉండే సభ్యులచేత తీసుకురాబడ్డది. కాని ప్రభుత్వం యింత వరకు ఏ చర్య తీసుకోలేదు. అది సక్రమంగా జరుగుతున్నదో లేదో విచారణ జరిపి తప్పులు చేస్తుంటే తప్పులు చేస్తున్నదని చెప్పడం, తప్పులు చేయకపోతే సక్రమంగా జరుగుతుందని చెప్పడం ప్రభుత్వానికైనా, ప్రభుత్వాధికారులకైనా కనీసధర్మం. ఆ విధంగా చేయకుండా మరింత డబ్బు లాగుకోడానికి, మరింత డబ్బు దుర్వినియోగం చేయడానికి అవకాశం యిస్తూ కాలం గడుపుతున్నది. వీరు కేవలం ఆ management కు సంబంధించిన వ్యక్తులు. ప్రభుత్వ పక్షానికి చెందిన ఏ active మెంబరో, ఏ ఉపనాయకుడో కాబట్టి ఆవిధంగా జరుగుతున్నది. ఇతరసంఘాలలో ప్రభుత్వానికి సంబంధించని వ్యక్తులు ఉన్నప్పుడు వెంటనే చర్య తీసుకోవడం, చర్య తీసుకోవడానికి కారణాలు లేకపోయినప్పటికి సృష్టించుకుని చర్యతీసుకోవడం జరుగుతుంది. నిన్ననో మొన్ననో విన్నాను. ఎవరైతే గ్రామాలలో

అదనంగా సంఘాలు ఏర్పాటు చేస్తారో వారికి tappers societiesకు లైసెన్సులు యిస్తామన్నారు. అది మంచిదే. యివ్వాలికూడా. దానివల్ల ఆ సంఘాలలో పనిచేసే tappersకు చాల లాభంకూడ కలుగుతుంది. కాని ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని నేను ఆక్షేపించదలచుకున్నాను P. C. C. వాళ్ళు recommend చేసిన గ్రామాలకే ప్రభుత్వ అధికారులు నిర్ణయాలు తీసుకోడానికి, ఆ గ్రామాలలోనే సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆదేశం యిచ్చినట్లు నేను విన్నాను. ఇది ఎంత వరకు సమంజసం? వారు కాదన్నట్లయితే యివ్వాళ అధికారులే అంటున్నారు- ఎరంగల్ జిల్లాలో auctions కొరకు నిర్ణయించబడిన తేదీ మార్చబడ్డది" అన్ని.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఇప్పుడే చెప్పడం మంచిది అనుకుంటాను. ముగ్గురు మంత్రులతో Cabinet sub-committee వేశాను. శ్రీ రంగారెడ్డిగారు, శ్రీ భగవంతరావుగారు, concerned Minister శ్రీ సంజీవయ్యగారు, వీళ్ళను select చెయ్యమన్నామే గాని కాంగ్రెసు కమిటీకి యివ్వాలని ఆదేశం యివ్వలేదు మరి ఎట్లా ఈ వార్తలు వచ్చినాయో తెలియదు వీళ్ళు కాంగ్రెసు వాళ్ళు అయితే దీనిని కాంగ్రెసు సబ్ కమిటి అని కూడ అంటే అనవచ్చు.

శ్రీ బి. కేశవరెడ్డి : It cannot be a Congress Committee. I know what is Congress Committe. ముఖ్యమంత్రిగారు చెప్పారు. మంత్రివర్గంలో నిర్ణయం అయితే నాకు ఆక్షేపణ లేదు. కాని District Congress Committees లేక P. C. C. యిచ్చిన పేర్లే ప్రభుత్వం అంగీకరించాలనే వాదనను మాత్రం నేను వ్యతిరేకించ దలచుకున్నాను. అది కేవలం Congressmen కు representation గా వుండవచ్చు; కాని తన రాష్ట్రములోని ప్రజానీకాని కంతటికీ representation కాదు. రేపు మొదటి తేదీ నుండి auctions కాబోతున్నవి. ఆ auctions కాకుండా - ఎక్కడెక్కడయితే సంఘాలు ఏర్పరచుకొని మామ్లాలు తీసుకొనదలచుకున్నారో - వారికి అవకాశం యివ్వాలి. ఈ auctions ను ప్రభుత్వం ఆపుచేయించాలి. Public కు తెలియాలి—ప్రభుత్వ నిర్ణయం అది కాదని. కాంగ్రెసువారు తీసుకరావచ్చు; కాంగ్రెసేతరులు తీసుకరావచ్చు. కాని వారిలో ఒక్క కాంగ్రెసు వారికే యీ అవకాశము కల్పించే విధానం మాత్రం మార్చుకోవాలి. ఆ విధంగా చేయలేదని ప్రభుత్వము అంటుంది. Auctions కాకముందే, వాటిని postpone చేసి - ఆ అవకాశమున్న యితర పార్టీ erepresentativesకు యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? అందుకు పూనుకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు (రాజమండ్రి) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగములో ముఖ్యంగా గత వారం పది రోజులనుండి పశ్చిమ గోదావరి

జిల్లాలో మూడు కాల్వలు ఏకమై ఆ జిల్లాకు చేసిన అపకారమును గూర్చి ఒక ముక్క అయినా చెప్పబడలేదు. అవతల భీమవరం తాలూకా, యివతల ఏలూరు తాలూకా యివన్నీ యింతవరకు—

శ్రీ యన్. సంజీవరెడ్డి : అధ్యక్ష మహాశయా, గవర్నరు ప్రసంగము— ఆ రిపోర్టు అంతా అచ్చు అయిపోయిన తరువాత floods వచ్చినవి. ఆ ముందే floods వస్తాయని ఊహించడానికి కూడా వీలులేదు. లేకపోతే తప్పకుండా చెప్పి వుండేవారు. అక్కడి పరిస్థితులన్నీ చూడడానికి ఒక మంత్రిగారు వెళ్ళారు. వారు relief measures ను accept చేస్తున్నారు. Impossible things గవర్నరు గారు ఊహించి చెప్పలేక పోయారు.

డాక్టరు ఎ. వి. నాగేశ్వరరావు . తరువాత నయినా supplementary గా add చేసి వారి ప్రసంగములో చెప్పడానికి సావకాశంవుంది గనుక నే నీ విషయాన్ని అడుగుతున్నాను. 27 వ తేదిన యీ ప్రసంగం చేయబడినది. 24, 25 తేదీలలో వరదలు వచ్చినవి. అయిదు రోజులపాటు రైళ్ళు రాకపోకలు నిలిచి పోయినవి. Supplementary గా నయినా add చేసి కొంత చెప్పడానికి అవకాశంవుంది గనుక నే నీ ప్రసక్తిని తీసుకరావలసి వచ్చింది.

Law and order సందర్భంగా - ముఖ్యంగా prohibition గురించి చెప్పదలచుకున్నాను. Prohibition కార్యక్రమం రాష్ట్రంలో సక్రమంగా నడవడంలేదు. Illicit distillation చేస్తున్న వారికి, పోలీసులకు లాలూచీ వ్యవహారాలున్నవి. వాటి ఏర్పాటు వల్లనే యివి ఏమీ పైకి రావడం లేదు. హెచ్చు కేసులు పట్టుకున్నాం అని గాని, కేసులు తగ్గాయని గాని చెప్పడానికి officers ను బట్టే వుంటుంది—అందులో యిది అమలు జరిపే ఉద్యోగులు చాలా మంది త్రాగుబోతులు అవడంవల్ల యీ కార్యక్రమం సక్రమంగా నడవడం లేదని, లంచగొండితనం ఆ డిపార్టుమెంటులో విపరీతంగా వుందని తమ ద్వారా ముఖ్య మంత్రిగారికి వినయ పూర్వకముగా మనవి చేస్తున్నాను. అందులో నీరా సొసైటీలని పేరుతో స్థాపింపబడి, సారా సొసైటీలుగా convert అయి, యివి చాలా అక్రమాలు చేస్తున్నాయి. అందువలన సక్రమంగా నడవని వాటిని ఆపు చేయించవలసిందిగా ముఖ్య మంత్రిగారిని నేను కోరుతున్నాను.

తరువాత Community development విషయంలో Plan targets reach అయినామని చెప్పారు. నిజమే. Plan targets reach కావచ్చు. కాని అందుకు ఖర్చు పెట్టిన డబ్బును, సాధించిన వస్తులను compare చేసి చూస్తే ఖర్చు పెట్టిన డబ్బుకు ప్రతిఫలం ఎంత వచ్చిందనే ప్రశ్న వస్తుంది. కొంత

వరకు అభివృద్ధి జరిగినమాట నిజమే కావచ్చు. వాటిని compare చేసి చూస్తే తగిన ప్రతిఫలం కలుగలేదనే విషయాన్ని తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను

ఈ planning విషయంలో మరొక సంగతి మనవి జేయవలసి యున్నది. మనం మొట్టమొదట యీ plan ను వేసుకొనేటప్పుడు-village committee నుండి, plans call for చేశాము. Districtsనుండిplans call for చేశాము తాలూకా, ప్లాన్సు call for చేశాము తరువాత Provincial plans. నేను కోరేదేమంటే-యిది-Provincial level లో గాకుండా district level లోనే వారికి పూర్తి powers యిచ్చి జిల్లాకు కావలసిన అవసరాలను అన్నింటినీ District Planning Committee లో నిశ్చయించుకొని అక్కడనే ఆయా గ్రామాలకు కావలసిన village plans ప్రకారం వారి కోరికలు తీర్చుటకు ప్రయత్నం చేస్తే బాగుంటుందని నా సూచన.

తరువాత ముఖ్యమైనది - ప్రాథమికవిద్య ప్రాథమికవిద్య సక్రమంగా నిర్వహింపబడడం లేదని నా అభిప్రాయం. దీనిని సక్రమంగా నడిపించాలి. దీనిని సక్రమంగా నడిపించినపుడే మొత్తం విద్యా విధానం బాగుపడుతుంది. చాలా aided schools తీసుకుంటున్నాం అన్నారు ప్రస్తుతం మూడు జిల్లాలలో తీసుకున్నాం. ఇంకా యితర జిల్లాలలో యీ సంవత్సరంలోపుగా తీసుకుంటాము అంటున్నారు. అయితే ఈ విధంగా తీసుకుంటున్నప్పుడు కొంతమంది ఉపాధ్యాయులకు వుద్యోగాలు పోవడంకూడా తటస్థిస్తున్నది. అందువలన ఎవరికీ వుద్యోగాలు పోకుండాను, వారందరినీ absorb చేసే విధానమును తెలియజేయ వలసిందిగాను కోరుతున్నాను

Secondary Education గురించి గాని, University Education గురించిగాని, గవర్నరుగారు తమ ప్రసంగములో ఏమియు చెప్పలేదు. వాటిని గురించి చెప్పివుంటే బాగుండేది.

Medical and Engineering Colleges యొక్క సీట్ల సంఖ్య పెంచుతున్నామనే విషయం సంతోషింప వలసినదే. కాని admissions విషయంలో మాత్రం-సక్రమమైన పద్ధతులు అవలంబింపలేదని ప్రజలు అనుకుంటున్నారు. ఆంధ్రప్రదేశానికి సంబంధించి నంతవరకు zonal system పనికిరాదని రెండు, మూడుసార్లు చెప్పాము. కాని ముఖ్య మంత్రిగారు దానిని అంగీకరించ లేదు. అంతేగాకుండా ఈinterviewsవిధానంవలన అర్హతలేనివారు పైకిరావడం, merit వున్న వారికి seats రాకపోవడం జరుగుతున్నది. ఇటు వంటి instances ఎన్నో వున్నవి. ముఖ్యమంత్రిగారికి కావలయునంటే నేనుయింటికి వెళ్లిన తరువాత - నేను యిప్పుడు తీసుకరావడం మరచిపోయినాను - వారికి తెలియ

పరచుతాను. Interviews లో చాలా అక్రమాలు జరుగుతున్నవని ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. తరువాత medical education లో standards చాలా తగ్గిపోయాయని చాలా మంది డాక్టర్లు చెప్పుకుంటున్నారు. Medical college లో యింతకు ముందు వున్న 5 సంవత్సరాలు గాకుండా యింకొక సంవత్సరం పెట్టడం జరిగింది. High standards maintain చేయాలి. అందుకుగాను remunaration ఎక్కువ యిస్తేగాని పెద్ద డాక్టర్లు రారు గనుక యీ విషయము దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం high standard maintain చేయుటకు ప్రయత్నించవలెను తరువాత యీ zonal system ను interviews system ను తీసివేయవలసిందిగా కోరుతున్నాను తెలంగాణాలో ఏవిధంగా అయితే దీనిని తీసి వేశారో అదేవిధంగా ఆంధ్రలోకూడా ఈ interview system ను తీసివేయవలసిందిగా నేను ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను

తరువాత రూరల్ డిస్పెన్సరీ విషయమున్నది. ప్రతి ఫిర్కాకు ఒక రూరల్ డిస్పెన్సరీ ఏర్పాటు చేస్తామని కీ. శే శ్రీ కళా వెంకటరావుగారు వాగ్దానం చేశారు ఈ విధంగా, రూరల్ డిస్పెన్సరీలు ఏర్పాటు చేయవలసిన ఫిర్కాలు యింకా చాలా వున్నాయి. ఆ ప్రాంతాలలో వీలైనంత త్వరగా వీటిని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను ఆ మధ్య వరంగల్లు వచ్చినప్పుడు శ్రీ సంజీవ రెడ్డిగారు చెప్పారు రాష్ట్రంలోని మొత్తం హాస్పిటల్సులో 270 మంది డాక్టర్సు తక్కువగా వున్నారని చెప్పారు. ప్రైవేటు ప్రాక్టీసు చేసుకొనే వారికి ఎక్కువ రెమ్యూనరేషన్ గనుక యిచ్చినట్లయితే చాలామంది వస్తారు Remuneration ఎక్కువచేసే విషయం ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

Primary Health Centers విషయంలో ఒక మొగ డాక్టరు, ఒక లేడీ డాక్టరు వుండాలనే నిశ్చయం జరిగింది. ఇది గ్రామీణ ప్రజల సౌకర్యాల కొరకు తీసుకున్న ఏర్పాటు గ్రామీణ ప్రజలలో సగంమంది స్త్రీలు ఉన్నారు. వీరందరూ పట్టణాలు వెళ్ళలేరు గనుక ప్రతి primary health centre లోను ఒక lady doctor ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను

Food విషయంలో - ఆంధ్రప్రదేశ్ surplus state అంటున్నారు. కాని బియ్యం ధర గనుక చూస్తుంటే రోజు రోజుకు పెరిగిపోతున్నది. దీనిని separate zone గా చేయవలసిందిగా కేంద్రాన్ని కోరామని - కాని అది సఫలీకృతం కాలేదని గవర్నరుగారి ప్రసంగములో ఉన్నది. ఏది ఏమైనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ surplus state కాబట్టి, అధమం యీ రాష్ట్రములోనైనా జనం అంతా తినగా మిగిలిన బియ్యమునే యితర రాష్ట్రాలకు పంపించే ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. ఈ విషయమై కేంద్రముపై వత్తిడి తీసుకువచ్చి ఈ

రాష్ట్రమును seperate zone గా ఏర్పాటు చేయుటకు ప్రయత్నించవలసిందిగా నేను కోరుతున్నాను.

Housing కు సంబంధించి రెండు ముఖ్య విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుక రాదలచుకున్నాను రాజమండ్రి మునిసిపాలిటీకి low in-come housing క్రింద మూడు లక్షల రూపాయిల చిల్లర, యిచ్చారు Food affected victims-కు 2½ లక్షలు అప్పుగా యిచ్చారు. సుమారు నాలుగు సంవత్సరాల క్రిందట, ఇండ్లు కట్టబడ్డాయి. ఆ యిళ్ళలో వర్షం కురుస్తున్నదని చాలా మంది complaints పంపించారు ఇంజనీర్ల మీద రిపోర్టులు కూడా వచ్చాయి. అవి ఏ స్థితిలో వున్నవో నాకు తెలియదుగాని-అందులో సుమారు 50 యిళ్ళు ఖాళీగా ఉన్నవి. అవి occupy కాబడలేదు. ఎవరికైతే కేటాయించబడినవో, వారు ఆ యింటిలో ప్రవేశించలేదు అక్కడ త్రాగుబోతు దుకాణాలు, వ్యభిచార గృహాలుగా ఆ యిళ్ళు ఉన్నవి ఆ యిళ్ళ allotment సక్రమంగా జరుగలేదు. తరువాత అక్కడ ఆంధ్ర పేపరు మిల్లు వర్కర్లు మాకు యిళ్లు కావాలని కోరుతున్నారు Industrial housing క్రింద - ప్రభుత్వం నడుపుతున్నా ఆ పేపర్ మిల్లు వర్కర్లకు ఆ యిళ్ళను కేటాయిస్తే బాగుంటుందని నా సూచన. మునిసిపాలిటీకి యిచ్చిన డబ్బును ప్రభుత్వమే తీసుకుని, ఆ industrial labour కు ఆ యిళ్ళను యిస్తే బాగుంటుందని మరొకసారి తెలుపుతున్నాను. ఇవే గాకుండా ధవళేశ్వరం స్టేషనువద్ద కొన్ని యిళ్లు కట్టబడ్డాయి. ఆ యిళ్లను కూడా industrial labour కు allot చేస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను.

పోచంపాడు ప్రాజెక్టు కట్టిస్తామన్నారు. శబరినది మీద ఒక ప్రాజెక్టు కట్టాలనే proposal ఉన్నది రామపాదసాగర్ ప్రాజెక్టు విషయం వెనుకబడింది గోదావరినది మీద ప్రాజెక్టు కట్టినట్లయితే నీటి పారుదల సౌకర్యాలు ఎక్కువగా కలిగి ఎక్కువ పంట పండించడానికి అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి యీ విషయం ఆలోచించా అని కోరుతున్నాను.

ఇక పరిశ్రమల విషయం చెబుతాను. రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ మిల్స్ improve చేయడం కోసం 4 సంవత్సరాలనుంచీ ప్రతి సంవత్సరమూ 16, 20 లక్షలు చూపించడం తటస్థిస్తోంది. కాని ఆ పేపర్ మిల్ ఏమీ improve కాలేదు. ఈ విధంగానే ఉన్నట్లయితే దాని అభివృద్ధి తగ్గడానికి అవకాశం ఏర్పడుతోంది. ఇది గమనించి తగు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

Village Officers యొక్క grievances ను redress చేయుట కొరకై committee ని వేసినప్పుడు village officers' representative ను

కూడ ఆ కమిటీలో వేయడం జరిగింది. అట్లాగే యీ Non-Gazetted officers విషయంలో వేసిన Pay Committeeల్లో కూడN. G. Os. యొక్క representative ని వేసినట్లయితే ఇంతఅల్లరి ఉండేదికాదు. N. G Os. తో సమరసభావంతో స్ప్రందించినట్లయితే పరిస్థితి బాగుంటుంది' బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించిన 'Divide and Rule' policy నే యీ రోజున మన ప్రభుత్వం కూడ N.G. Os. విషయంలో అవలంబించడం చాల హాస్యాస్పదంగా ఉన్నది. ఆంధ్ర తెలంగాణా ఉద్యోగులలో చాల మనస్పర్థలు ఉన్నాయి సామరస్యంగా ఆ మనస్పర్థలను తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది కాబట్టి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేసి యీ తేడాలను తొలగించాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ బి. ధర్మబిక్షం (నకిరెకల్) : అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసంలో Co-operative movement విషయం కూడ పేర్కొన్నారు. కాని మన ప్రభుత్వ పరిపాలనా పద్ధతులవల్ల ఆ ఉద్యమం సక్రమంగా ముందుకు రావడం లేదు. తెలంగాణాలోని సహకార సంఘాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో అనే సంగతి ప్రభుత్వానికి అనేక సార్లు వివరించడం జరిగింది. రైతులకోసం ఏర్పాటైన యీ సంఘాలు భూస్వాములచేతులలో ఉన్నాయి ప్రభుత్వం ఇచ్చే డబ్బు, రుణాలు ఆ భూస్వాములకే దక్కుతున్నాయనే విమర్శలు యీ సభ ముందుకు చాలసార్లు వచ్చినవి తెలంగాణా గీత కార్మికుల ఉద్యమం ఫలితంగా వారికోసకు సహకారసంఘాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఆ సంఘాలను వేలం లేకుండా గీత కార్మికులకు ఇవ్వాలని వారు బహిరంగ సభలద్వారా, రాయబారాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. అయితే ప్రభుత్వంవారు ఆ సంఘాలను పెద్ద పెద్ద గ్రామాలకు, లక్షాధిపతులకు auctions లేకుండా ఇవ్వడం జరిగింది కాని గీత కార్మికులకు ఆ సంఘాలు దక్కలేదు. ఇదివరకే కొన్ని లక్షల రూపాయలు బాకీలు ఉన్న contractors కు వేలం లేకుండా సహకారసంఘాలిచ్చి యింకా ఎక్కువ డబ్బు సంపాదించుకోడానికి అవకాశాలు కలుగ జేశారు ఈ విషయమై రాష్ట్రగీత కార్మిక పక్షం తరఫున ప్రభుత్వానికి ఎన్నో మెమురాండములు ఇచ్చుకోవడం జరిగింది. గీత కార్మికులు ఎక్కువగా ఉన్నచోట ఇటువంటి సంఘాలివ్వాలని కోరినారు ప్రభుత్వం ఇచ్చే సహాయ సహకారాలు వారికి లభించేటట్లు చూడాలని ప్రభుత్వమును కోరినారు. కాని ప్రభుత్వం మాత్రం లక్ష్యపెట్టలేదు.

(Mr. Speaker resumed the Chair)

ఈనాడు వరంగల్లులోను, సిరిసిల్లలోను, కామారెడ్డి, తూప్రాములలోను ఉన్న సహకార సంఘాలు contractors చేతులలోనే ఉన్నాయి. వారు

ఎక్కువ ఆదాయాలను సంపాదించుకోడానికి ఇవి మార్గంగా ఉన్నాయి. గీత కార్మికులు ఎక్కువగా ఉన్నచోటనే యీ సంఘాలను నెలకొల్పాలని తెచ్చిన డిమాండు ప్రభుత్వం ఏమాత్రం కూడ లక్ష్యం చేయడంలేదు. 1956 వ సంవత్సరం ఆగస్టు 3 వ తేదీన నల్లగొండ జిల్లాలో 4 సహకార సంఘాలకు రిజిష్టరు చేశారు. మొదటిది నారాయణపురం దగ్గర, రెండవది నకిరేకల్లు దగ్గర, మూడవది సూర్యాపేట తౌనులోను, నాలుగవది చిలుకూరు లోను, ఏర్పాటు చేశారు. తరువాత దేవరకొండ తాలూకాలోని తాటికోటలో మరొకటి స్థాపించారు, ఈ సహకారసంఘాలు కావాలని నల్లగొండ జిల్లా నుండి 9 మంది శాసన సభ్యులు మెమొరాండం పెట్టుకోవడం జరిగింది. ఆ విధంగానే, కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్ష సభ్యులు కూడి మొత్తం 75 మంది "ఇది వరకు రిజిష్టరు అయిన వాటికి వెంటనే సహకార సంఘాలు స్థాపించాలి" అని మంత్రి గారికి మెమొరాండం పెట్టుకొన్నారు. కాని ఆ రెండు మెమొరాండములను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకోలేదు. వీటి విషయములో రీజనల్ కమిటీ కూడా ఒక తీర్మానం చేసింది రాష్ట్రమంతట యీ సహకార ఉద్యమం వ్యాపించ డానికి ప్రభుత్వం తోడ్పడాలని గత శాసన సభ కంటె ముందుగానే ఒక తీర్మానం చేయడం జరిగింది. కాని ప్రభుత్వం మాత్రం వీటిని కూడ లక్ష్యపెట్టడంలేదు. ఈ మధ్య ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీవారు ఒక Sub-committee -ని వేశారు. గత కార్మిక సహకార సంఘాలు పెట్టడానికి ఆ ఉప సంఘం పని చేస్తుందని పత్రికలలో వార్త వచ్చింది రాష్ట్ర గీత పారిశ్రామిక సంఘం సెక్రటరీగా ఉన్న నాకు, పత్రికలమూలంగా వచ్చిన వార్త తప్ప మరెవ్వరూ చెప్పలేదు. 4 రోజుల క్రితమే కలెక్టరుగారితో కలిసి మాట్లాడగా వారికి కూడ యీ విషయ మేమీ తెలియదని చెప్పారు Excise Superintendent ను కలుసుకుంటే వారు కూడ ఏమీ తెలియదన్నారు కాని, జిల్లా, తాలూకా, గ్రామ కాంగ్రెసు కమిటీలకు మాత్రం ముందుగానే circulars వచ్చాయి కాంగ్రెసు కార్య కర్తలంతా active part తీసుకొని యీ అవకాశాన్ని రాజకీయంగా ఉపయో గించుకోవాలనే పద్ధతిలో సహకార సంఘాల lists తెచ్చి మంత్రిగారి, సెక్రటరీ గార level లో దాఖలు చేసినట్లుగా మేము విన్నాము. ఈమధ్య మంత్రిగారిని, ఆఫీసరులను కలుసుకుంటే "నిజమే; సహకారసంఘాలు పెట్టబోతున్నాము. ఇక ఆట్టే వ్యవధిలేదు ఇప్పటికే వేలంపాట నాలుగు రోజులు వాయిదా వేశాము" అని చెప్పారు. 31 వ తేదీన వేలం జరుగుతుందని మాకు 25 వ తేదీన తెలిసింది. అయితే యీ సహకార సంఘాలు ప్రజలకా? లేక కాంగ్రెసు కార్యకర్తలకు దేశముఖ్‌లకు కంట్రాక్టరులకా? అనేది మనం ఆలోచించవలసియున్నది. ఈ పను లన్నీ అసెంబ్లీ సహిస్తూపోతే, డెమోక్రసీ అన్నది కొంత మంది individuals కోసం అన్నట్లుగా తయారవుతున్నది. పరిపాలన అనేది స్వార్థపరులతో ఉన్నది

తప్ప మరొకటి కాదని చెబుతున్నాను. శాసన సభ్యులుగా ఉన్న మేము మెమొ రాండములు దాఖలు చేయవలసి వచ్చింది. "మీరు కూడ దాఖలు చేయండి, ఇస్తాము" అన్నారు. దీని అర్థం ఏమిటి? మీరు దాఖలు చేస్తే చేయండి. అవి కేవలం రికార్డులలో ఉంటాయి మేము ఇవ్వదలచుకొన్నవి ఇది వరకే ఇచ్చాము అని చెప్పడమేకదా! అసలు వారి ఉద్దేశ్యమేమిటని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. పెద్ద పెద్ద కంట్రాక్టరులు co-operative societies ను organize చేస్తున్నారని నేను గతసారి చెప్పినాను గ్రామంలోని పెత్తందార్లు ఎన్నికలలో ఓట్లు వేస్తారన్న పేరుతో చాలా మెంబరులు ఉన్నప్పటికీ కూడ రెండు నెలలు మాత్లా చేసుకోనీయకుండా వేలంవేసి ఎంతో కష్టం కలిగిస్తున్నారు. సహకార సంఘాలను కంట్రాక్టరులకు అప్పగించడానికే యీనాడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. వీటిని tappers కు ఎక్కువగా ఉపయోగ పడేటట్లు చేయవలసియున్నది. అట్లా చేయకపోతే యీ ఉద్యమంవల్ల ఏమీలాభం ఉండదని చెబుతున్నాను కేరళలో సహకార సంఘాలు పెట్టి ఎక్కువగా దుర్వినియోగం చేస్తున్నారని పత్రికలలో వార్తలు వస్తున్నాయి. మన సహకార సంఘాలను కేరళలోని సంఘాలను పోల్చి చూచినట్లయితే అసలు విషయం తెలుస్తుంది. అసలు వేలం లేకుండా 6 సంవత్సరాల average rental basis మీద కేరళలో సహకార సంఘాలను ఇస్తున్నారు. వారు ధరావతు కట్టవలసిన అవసరం లేదు. ఇక్కడ ధరావతు కట్ట వలసియున్నది. లేదా కార్మికులు అధికారుల దగ్గరకు పోయి వారి ఆస్తినంతా ఇచ్చి అప్పు తెచ్చుకోవలసి ఉంటుంది. వారి ఆస్తిని ప్రభుత్వానికిచ్చినట్లయితే కొంత రక్షణ అయినా ఉంటుంది కేరళలో యిట్టి పద్ధతిలేదు. Tappersకు minimum wages నిర్ణయించారు సంవత్సరానికి ఒకనెల బోనస్, leave facilities మున్నగుసౌకర్యాలు ఉన్నాయి. వీటివల్ల tappers కు 30 వంతుల లాభం వస్తున్నది ఇటువంటిపరిస్థితికేరళలోఉండగా ప్రొహిబిషన్ కావాలని కోరేవారు తమకు దుకాణాలు దొరక్కపోయినాయని గీత పారిశ్రామికులు బలవత్తరం అవుతున్నారని దుకాణాల మీద దాడులు చేస్తున్నారు సహకార సంఘాలకు ఇస్తే లాభం వచ్చి, గీత పారిశ్రామికులు బాగు పడినట్లయితే తమకు నష్టం వస్తుంది కాబట్టి వారు అట్లాగే ఉండాలని పెద్ద భూస్వాములు సహకార సంఘాలు తమ చేతులలోనే పెట్టుకుంటున్నారని ప్రభుత్వంపై తమ ద్వారా charge తీసుకురాదలచినాను. అన్ని వివరాలను తేదీల వారీగా తీసుకు వచ్చాను. సూర్యాపేట పట్టణంలో మేరు హోల్డర్లు సమావేశం జరిపి సహకార సంఘం కావాలని ఒక తీర్మానం చేసి పంపారు. వాటిని వదిలిపెట్టి ఎవరో big contractor వచ్చి కూర్చుంటే వానికి ఇస్తున్నారు. దీనివల్ల స్వార్థపరులే బాగుపడతారని నా అభిప్రాయం. ఇది తెలంగాణాలో తీవ్రసమస్యయైనది. పార్టీకొరకా, tappers కొరకా ఆక్షన్లు అని ప్రశ్నించదలచినాను. Tappers కొరకే అయినట్లయితే వారి కో ఆపరేటివ్సుక

ఈ అవకాశం ఇవ్వాలి. డిప్యూటీ సెక్రటరీకి, కమిషనర్ కు దరఖాస్తులు పెట్టుకోవాలని అన్నారు. పైగా మూడు రోజులలో హైదరాబాదు వచ్చి పెట్టుకోవాలట 24 గంటలు తాటిచెట్ల వెంబడి తిరుగుతూ చదువు సంధ్యలు రానివానికి ఇవన్నీ ఏమి తెలుస్తాయి ? ఆ ఉద్యోగుల దగ్గరకు శాసనసభ్యులమైన మేము వెడితేనే ఇంటర్వ్యూలు దొరకవు. ఇక వారు వెడితే ఎవరు మాట్లాడుతారు ? అందుచేత ఆగస్టు 15 వరకు ఆక్షను వాయిదా వేయాలని దరఖాస్తులు కలెక్టర్లు పుచ్చుకుని పరిష్కారం చేసే అధికారం వారికివ్వాలని కోరుతున్నాను.

*శ్రీ ఎన్. శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం రిజర్వుడ్) అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. కొంత మంది సభ్యులను మంచిపనిచేసినా అభినందించే అలవాటులేదు మరొక జన్మ ఉన్నట్లయితే అప్పుడైనా అభినందించగలరో లేదో తెలియదు. అభినందించడమనేది చేతకాలేక పోయిన వారిని చూచి విచారపడుతున్నాను. ఎక్కడో కొన్ని గ్రామాలలో రెండు మూడుచోట్ల పోలీసులు ఏదోరకంగా ప్రవర్తించినందువల్ల మొత్తం ఆంధ్రదేశంలోనే శాంతి భద్రతలులేవని, శాంతి భద్రతలపై ముఖ్యమంత్రిగారికి విశ్వాసమేలేదని చెప్పారు. శాంతి భద్రతలకు వ్యతిరేకంగా ఘోరాతిఘోరంగా చరిత్రాత్మకమైన కార్యక్రమాలను జరిపిన వారు తమనోటితోనే ఈ మాటలను చెబుతున్నారు. ఆంధ్ర దేశంలోని ప్రజలు వింటున్నారు; చూస్తున్నారు. విశాలంగా వారు ప్రకటించుకునే పత్రికలలోనైన ప్రజలు చూస్తారని వారు అనుకోనందుకు విచారపడుతున్నాను. వారు ఏ లక్ష్యంకోసమైనా తమ ప్రధానమైన సూత్రాలను కాదని తద్భిన్నంగా ప్రవర్తించగలరు. ఒక వందసంవత్సరాల వరకు మరిచిపోని lawless కార్యక్రమాలు జరిపిన వీరులు, వీరశిఖామణులు ఈ రోజు law and order ను గురించి చెబుతున్నారు. నిజమే. Law and order గట్టిగా లేని రోజులలో, ఎవరో కొద్ది మంది భూస్వాములదగ్గర తుపాకులుండి ఉండవచ్చును. కాని తుపాకులు లేనివారు కూడా తాటి కమ్మలకు కొబ్బరి కమ్మలకు మసి పూసి అవే తుపాకులని జనులను భయపెట్టిన రోజులున్నవి. లైసెన్సులు లేకుండా ఆయుధాలను దగ్గర పెట్టుకుని బెదరించినరోజులున్నవి తెలంగాణాలో law and order లేదని చెబుతున్నారు. తెలంగాణాలోని నల్గొండజిల్లాలో కొన్నిచోట్ల దేశముఖులతోను పెద్దవారితోను షరీకై పంచాయితీ ఎన్నికలైన తరువాత గ్రామంలో తమకు వ్యతిరేకంగా పనిచేసిన వారికి ఏ విధమైన పనులు చేయకుండా social boycott చేసిన సంఘటనలున్నవి, మొన్న ఈమధ్యనే.

శ్రీ బి. ధర్మభిక్షం : నల్గొండజిల్లాలో ఎక్కడో ఉదహరించండి.

శ్రీ ఎన్. శ్రీనివాసరావు : చాలా ఉదహరించగలను. స్పీకరుగారికి రెకమెండుచేసి రెండు గంటల సమయం ఇప్పించండి, తారీఖులతో దస్తావేజులతో

అన్ని వివరాలు చెప్పగలను. ముక్కు మూసుకుని కాంగ్రెసు పార్టీ ప్రయోజనాలకై హరిజన పేటలకై వెడుతుంటారు. నాకు ముక్కు మూసుకోవలసిన అవసరంలేదు వారి ఆకలిమంటలు, వారి దుర్గంధం నాకు తెలుసును. వారి గుడిసెలలోనే పుట్టిన వాణ్ణి కాబట్టి ఎవరెవరు ఎంతెంతగా హరిజనులకు సేవచేస్తున్నారో నిర్ణయించ డానికి వారికంటే నేను వెనుకబడిన వాణ్ణి కాదు

మిస్టర్ స్పీకర్ : పాతకథ వద్దు, ఇప్పటి కథ చెప్పండి.

శ్రీ ఎన్. శ్రీనివాసరావు : Law and Order దేశంలో ఉన్నదా లేదా? ఏ ఏ రాష్ట్రంలో ఏ విధంగా law and order ఉందీ అందరికి తెలుసును. ఇది దాచడానికి మరుగు పరచడానికి వీలైన విషయం కాదు. అందుచేతనే వారిలో కొంత మంది నాయకులు మాట్లాడుతూ అవసరమైతే minimum evidence ఉపయోగించ వచ్చుననుకోండి, కొట్టవచ్చుననుకోండి, కాల్చ వచ్చుననుకోండి, అనే పరిస్థితికి వచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం శాంతి కోసమని preventive measures లాఠీ చార్జీలను కాల్పులను చేయవలసిన అవసరం కలుగలేదు. పోలీసు దళాలను అటూ ఇటూ త్రిప్పవలసిన స్థితికి నోచుకోలేదు. కొన్ని కొన్ని రాష్ట్రాలలో తుపాకీ కాల్పులు జరుగుతున్నాయి. గర్భిణీ స్త్రీలపై కాల్పులు జరుగుతున్నాయి, విద్యార్థులపై అమాయకులపై కాల్పులు జరుగు తున్నాయి. వీటిని గురించి విచారణను కూడా జరిపేది లేదని ధైర్యంగా చెబు తున్నారు. వారికి ఉన్నంతగా organization బలం మాకు లేక పోవచ్చును. అంత ప్రచండమైన బలం లేకపోయినా, మాకు కాస్తో కూస్తో బలం ఉన్నది. మీకు పది గ్రామాలలో బలం ఉంటే మాకు ఒక గ్రామంలోనైనా బలం ఉంది. అన్ని గ్రామాలలోని ప్రజల సానుభూతి—

మిస్టర్ స్పీకర్: మిస్టర్ శ్రీనివాసరావు, మీకున్నది పదినిముషముల వ్యవధి. అందులో ఆ కథ ఈ కథ చెప్పుకునే దానికంటే—

శ్రీ ఎన్. శ్రీనివాసరావు : అధ్యక్షా, నాకు కావలసిన కథ ఇదే. వేరే కథ చెప్పడం నాకురాదు; అవసరమని నేను భావించడంలేదు. ఈ కథ చెప్పి 9½ నిముషములలోనే నేను కూర్చుంటాను.

Mr. Speeker : I do not want you to refer to Kerala.

శ్రీ ఎన్. శ్రీనివాసరావు : కేరళ పేరు నేను ఎత్తినానా? ఇతర రాష్ట్రాలని అన్నాను. తమరే ఇపుడు అన్నారు. నేనూ అనవలసి వచ్చింది. ఎవరైనా విజ్ఞులు మన రాష్ట్రంలో ఇన్ని కాల్పులు జరిగాయి. ఇన్ని లాఠీచార్జీలు జరిగాయి, ఇన్ని disturbances జరిగాయని ఏమైనా వివరాలు చెబితే తిరిగి సమాధానం చెప్ప డానికి వీలుంటుంది. అటువంటిదేమీ లేకుండా ఒక sweeping remark రాష్ట్రం మొత్తం మీద శాంతిలేదు, భద్రతలేదు, మనుష్యులు లేరు అంటే ఏమి చెప్పము?

మనుష్యులు తేరంటే వేరు! "ఇతర పార్టీలకు అవకాశం ఇవ్వడం లేదు; ఇస్తే పంచ వర్ష ప్రణాళికలను బ్రహ్మాండంగా ముందుకు తీసుకుపోయేవారము; మా చేతులలో ఉన్న మానవ శక్తినంతా కేంద్రీకరించి 'దేశాన్ని ముందుకు తీసుకుపోయేవారము"అని ఒక ప్రక్క చెబుతున్నారు. ఏ గ్రామంలోనైనా చెరువు త్రవ్వించవలసినా ఏ అభివృద్ధి కార్యక్రమం చేయవలసి వచ్చినా అక్కడకుపోయి, "ఓ హరిజనులారా, మీరు ఎందుకు శ్రమదానం చేయాలి, మీకు తిండిలేదు కదా; తిండి లేనివారు శ్రమదానం ఎందుకు చేయాలి; ప్రభుత్వం డబ్బు ఇస్తుంది; ప్లానులో చాలా డబ్బు ఉంది"అని చెబుతున్నారు వారు చాలా సవాళ్లు చేశారు. నేను వారికి ఒక్కసవాలు చేస్తున్నాను. నా నియోజక వర్గంలో ధర్మాజీగూడెం అనే ఊరున్నది. అక్కడ 100 ఇండ్లు ప్రభుత్వం వారిచ్చిన సహాయంతో కట్టుకుంటున్నారు. రు. 1500 లు విలువ కలిగిన ఇండ్లు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి ఇంటిని హరిజనులు స్వయంగా రాళ్ళు త్రవ్వి తెచ్చి కట్టుకున్నారు. Valuation వేస్తే ప్రతి ఇల్లు రు. 3000 లైనా విలువ చేస్తుంది ఏ సోదర సభ్యులైనా వచ్చి చూడవచ్చును. ఇది ప్రజాసహకారం కాకపోతే రాక్షస సహకారమా? లేక అర్ధరాత్రి ఎదో మాయమంత్రం, జాదూ చేసినదా అని అడుగుతున్నాను.బందరు దగ్గర మంగినపూడిలో మహిళామణులశాఖలు15రోజులు క్యాంపు వేసి రెండు మైళ్ళ పొడవున ఇసుక ప్రాంతాలలో తట్టలు మోసి రోడ్డు నిర్మాణం చేసుకున్నారు. ఆ రోడ్డు ప్రారంభోత్సవానికి నేను కూడా హాజరై అందులో పాల్గొన్నాను. ఇదంతా యేమిటి? పార్టీ ప్రయోజనాల కోసమని చెప్పడం కాకుండా దేశంలో ఉండే ప్రజలందరమూ కలిసి యించుమించు సోషలిజమని చెబుతున్నాం. రేపు 1962 వ సంవత్సరములో ప్రభుత్వాన్ని పట్టుకుంటాం అనే వారు కూడా సోషలిజము గురించే చెబుతున్నారు. అట్టి సోషలిజము అన్నప్పుడు కేవలం ఎవరో ఒకరిద్దరు మంత్రులపై కోపంతో యిలాంటి కార్యక్రమాలు కుంటుపనడిట్లయితే ప్రజల దగ్గరనుంచి ఎలాసానుభూతి వస్తుంది? భవిష్యత్తులో ఎన్నికలలో నెగ్గుతామనే దృష్టి ఎందుకు కలిగిందో ఆశ్చర్యంగాఉంది. ఒక ప్రక్కన corruption ఎంతో ఉంది, యేమీ జరగడంలేదు అని చెబుతున్నారు. ఇంకొక ప్రక్కన నూటికి 50 రూపాయలు ఉద్యోగుల జీతాలకు వెళ్ళుతున్నాయి. వారు పనిచేయడము లేదు. కరణం దగ్గరనుంచి కలెక్టరు వరకు పై ఆఫీసులలో interview దొరకడం లేదని చెబుతున్నారు. కరణం దగ్గరనుంచి కలెక్టరు వరకు పై ఆఫీసులలో interview దొరకకుండా, కొన్ని గంటలైనా పనిచేయకుండా, కాగితాలు వారికి సక్రమంగా యివ్వని ఆ ఉద్యోగుల గురించి, ఇంకా రైతుల మీద పన్ను వేసి వారికి డబ్బు ఎక్కువ యివ్వాలి, వారిని బాగా పోషించాలి, అంటే సమన్వయం ఎట్లా ఉంటుందో నాకు అర్థం కావడము లేదు. ఎక్కడ corruption ఉన్నది? ప్రతి కాగితానికి ఒక వందో రెండువందలో రూపాయ

లిస్తేగాని సంతకం పెట్టని స్థితిలో ఏ మంత్రిగారైనా ఉన్నారా? అలాంటి మంత్రి గారిని ముఖ్యమంత్రిగారు బయటికి పంపించాలని కమ్యూనిస్టులు కోరనక్కర లేదు. కాంగ్రెసు వాదులుగా మేమే కోరుతున్నాం. ఈ రోజున ఒక రిపోర్టు తహసీల్దారు దగ్గరనుంచి రివిన్యూ బోర్డుకి రావడానికి రెండు మూడు నెలలు పడుతుంది. పత్రికలలో వేయిస్తామని బెదిరిస్తేనో, ధవా ధ్యులు వెళ్ళి పదిరూపాయలలో అయిదు రూపాయలలో యిస్తేనో పనిజరిగే యీ కార్యక్రమాలు గ్రామాలలో నిత్య జీవితంలో జరుగుతున్నాయి వీటిని తొలగించి national character build up చేయండయ్యా. వారిలో దేశభక్తి, సేవా తత్పరత కలిగించే ప్రయత్నం చేయకుండా "వారికి మూడు తగ్గిందండీ, వీరికి రెండు తగ్గిందండీ, అయిదు తగ్గిందండీ, వాళ్ళకి వాళ్ళ అండి, సున్నకి సున్న అండి, మీరు యిచ్చిన నాలుగు కోట్ల రూపాయలు ఎవరికీ చేరలేదండి. ఏమయిపోయింది? వేలపిండి అయిపోయిందా?" అనే ధోరణిలో చర్చలు సాగాయి. దేశమును బాగు చేయడంలో మన బాధ్యత కూడా కొంత ఉంది. మన బంధువులలో ఎవరైనా కాస్త సస్పెండో, డిస్మిస్సో అయితే వాడిని భుజాన వేసుకుని, "అబ్బే, వాడి పొట్టమీద కొట్టకూడదండి" అని ఆ సందర్భంలో మానవ సమాజతత్వం, ఇంకొకచోట revolutinary తత్వం, ఇంకోచోట terrorist తత్వం, యిలాంటి తత్వాలు కాకుండా తప్పుచేసినవాడు బంధువుడైనా శిక్షించి ఒప్పు చేస్తున్నవాడికి double, treble promotion యిప్పించేటట్లు చేస్తే ఒప్పుచేయడానికి ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుంది అదేమీ లేదు. వారు ఏ 'ఇష్టు'లు అయినాసరే వారి ఇష్టులకు సంబంధించిన ఒకతను తప్పుచేస్తే తమలోతాము గుసగుసలాడుకుని మంత్రుల దగ్గర కూర్చుని "ఆ ఫైలు తెప్పించండి, అతడేమీ తప్పుచేయలేదు" అని చెప్పే పరిస్థితిలో ఉంది. ఆఖరు విషయంగా హరిజనుల ఇండ్ల సమస్య గురించి చెప్పాలి. గవర్నరుగారి ప్రసంగంలో హరిజన సమస్య గురించి, ప్రస్తావన వచ్చి ఉంటే ఎంతో సంతోషముగా ఉండేది. కొన్ని కోట్లరూపాయలు యిస్తున్నారు— కాదనడం లేదు. హరిజనులకు కాలనీ ప్రత్యేకంగా కట్టడానికి స్కీము పెట్టారు. ఎప్పుడో రామానుజాచారిగారు "హరిజనులూ హిందువులే. మన మంతా కలిసి ఉండాలి" అన్నారు. అదే విషయం తాత్విక శాస్త్రజ్ఞులు, రిఫార్మిస్టులు అనేకమంది చెబుతున్నారు. కాని ప్రతి శాసనసభ్యులు హరిజనకాలనీని దూరంగా తీసుకు పోవాలనే ప్రతిపాదన పట్టుకొస్తున్నారు. సోషలిస్టుపార్టీ వారు అదే పట్టుకు వస్తున్నారు. "ఉపాయం"డిపార్టుమెంటు అదేపట్టుకువస్తున్నది. మీ culture, నాగరి కత మీ సహవాసంవల్ల వస్తాయి కాబట్టి, సోషలిజము మన దేశానికి తీసుకు రాదలచుకున్నారు. కాబట్టి, ఆ వాతావరణంలో ఉంచడానికి ప్రభుత్వం తమ policy ని మార్చుకుని అన్ని కులాలవారికీ కలిపి హరిజనులకు కాలనీలు కట్టే పథకాలకు preference యివ్వాలి. పూర్తిగా బ్రాహ్మణోత్తములనే తీసుకు

రమ్మని కాదు ఇంకా దిగువ జాతులు చాలా ఉన్నాయి. Backward committies తో combined schemes పెట్టి అస్పృశ్యతా నివారణకు దోహదంచేసే విధానం అవలంబిస్తారని ఆశిస్తూ గవర్నరుగారి ప్రసంగమునకు అభినందనలు తెలిపే తీర్మానమును బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : రేపు ఉదయం 8-30 గంటలకు మరల సమావేశము అవుదాము.

[The House then adjourned]